www.ninadam.co.in
తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 9- 9 - 2024 | సంపుటి : 20 | సంచిక : 358 | పేజీలు : 12 + 08 వెల : రూ. 6/-

Hyderabad, Vijayawada, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

# ఆక్రమణలు తొలగించబోం..

పేద, మధ్య తరగతి ప్రజల నిర్మాణాలను కూల్చడం లేదు..
వార్తలు వస్తుండటంతో హైడ్రా అధికారులు స్పష్టం

**ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో ఇల్లు, ఫ్లాట్‌లు కొనుగోలు చేయద్దు..**



రాంభూపాల్ రెడ్డిపై కేసు

02

హైడ్రా కమిషనర్ రంగనాథ్

- ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో నిర్మాణంలో ఉన్న కట్టడాలను మాత్రమే..
- అమీన్‌పూర్‌లో కాంపౌండ్, కొన్ని గదులు, షెడ్‌లు ఆక్రమణ
- మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డిపై కేసు

**అడ్డుకునేందుకు ప్రయత్నించిన గుర్రం విజయ లక్ష్మి**





ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ పరిధిలో ఉన్న సున్నం చెరువులో కొందరు నిర్మాణాలు చేసి అద్దెకు ఇస్తున్నారని, అలాంటివారిపై కేసులు పెడుతున్నామన్నారు. నిర్మాణాలు పూర్తై ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇళ్లను కూల్చివేయడం లేదని హైడ్రా కమిషనర్ తెలిపారు.

Hydra Demolitions

**హైదరాబాద్, (నినాదం):**

హైదరాబాద్‌లో హైడ్రా దూకుడు ఆగడం లేదు. చెరువులు, కుంటలు, నాలాలు కబ్జా చేసిన నిర్మించిన కట్టడాలను కూలుస్తూ.. ఆక్రమణదారులకు నిద్ర లేకుండా చేస్తోంది. ఎటువంటి అనుమతలు తీసుకోకుండా ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన బడా బాబులను హైడ్రా వదలడం లేదు. ఇదే సమయంలో సామాన్యుల ఇళ్లను హైడ్రా కూలుస్తుందంటూ ప్రచారం జరుగుతోంది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాత్రం పేద, మధ్య తరగతి ప్రజల నిర్మాణాలను తాము కూల్చడం లేదని స్పష్టం చేశారు. అయినప్పటికీ కొన్నిచోట్ల పేద, మధ్య తరగతి ప్రజలు నివాసం ఉంటున్న గృహాలను కూలుస్తున్నారంటూ వార్తలు వస్తుండటంతో హైడ్రా అధికారులు స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సామాన్య ప్రజలు ఇప్పటికే నివాసం ఉంటున్న గృహాలను కూల్చబోమని ప్రకటన చేశారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న కట్టడాలను మాత్రమే తాము కూలుస్తున్నామని స్పష్టం చేశారు. ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లో నిర్మాణంలో ఉన్న కట్టడాలకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేస్తున్నామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు.

**పెట్రోల్ పోసుకొని..**



02

## రోడ్డు భద్రతపై కఠినంగా వ్యవహరిస్తాం మంత్రి పొన్నం

పెండింగ్ ఉన్న ప్రమోషన్లు ఇతర సమస్యలు పరిష్కరిస్తాం



2

- నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు
- వాహనాల ఫిట్‌నెస్‌పై కఠినంగా వ్యవహరిస్తాం



ఏసీబీ డైరెక్టర్ జనరల్‌గా విజయకుమార్ బాధ్యతలు

2



## రైతులను రెచ్చగొట్టేలా..

హరీష్‌రావుపై కాంగ్రెస్ ఎంపీ ఫిర్యాదు

- రైతు రుణమాఫీపై తప్పుడు ప్రచారం..
- కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి
- మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు లేఖ

2

## పేరుకేమో ప్రజా ప్రభుత్వం..

కూల్చేదేమో నిరుపేదల ఇళ్లు..
ఎక్స్ వేదికగా కేటీఆర్ ఫైర్



KTR Tweet

- ఓ వీడియోను షేర్
- హైదరాబాద్ చుట్టుపక్కల 40 వేల డబుల్ బెడ్రూం ఇళ్లు
- పేదలకు అందజేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి విజ్ఞప్తి

2

## జర్నలిస్టులు.. సమాజానికి సేవ చేసే డాక్టర్లు

అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం చేస్తాం

గతంలో అసెంబ్లీకి అనుమతించడంపై ఆంక్షలు

- యూట్యూబ్ పేరుతో కొసరు జర్నలిస్టులు ఎక్కువ
- ప్రెస్ అకాడమీకి రూ.10 కోట్లు కేటాయిస్తాం
- జర్నలిస్టులందరికీ ఫ్యూచర్ సిటీలో స్థలాలు..
- గడిచిన పదేళ్లలో అనేక అంశాల్లో పాలసీలు లేవు.
- నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ సభ్యులకు భూకేటాయింపు పత్రాల పంపిణీలో సీఎం రేవంత్‌రెడ్డి



02

**హైదరాబాద్, (నినాదం):**

జర్నలిస్టులు సమాజానికి సేవ చేసే డాక్టర్లు అని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం రవీంద్ర భారతిలో జరిగిన జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ సభ్యులకు భూకేటాయింపు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి.. ప్రస్తుతం ఎవడుపడితే వాడు సొంత యూట్యూబ్ పెట్టుకుని జర్నలిస్టులమని చెప్పుకుంటూ ఏదిబడితే అది మాట్లాడుతు న్నారని, మరి కొందరు రాజకీయ పార్టీలకు కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారని ఆక్షేపించారు.

## బాధితులకు భారీ సాయం

తమ వంతుగా హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్ ప్రైజెస్ అసోసియేషన్ ప్రతినిధులు..

- కిట్టు విలువ రూ.3000
- సుమారు 10వేల కిట్లకు రూ. 3కోట్లు
- సహకరించాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి



2

**హైదరాబాద్, (నినాదం):**

గత వారంరోజులుగా ఖమ్మ జిల్లాలో భారీ వర్షాలు పడ్డాయి. ప్రజలు చాలా రకాలుగా నష్టపోయారు. ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటున్న సమయంలో ప్రైవేట్ సంస్థలు కూడా తమ వంతు బాధ్యతగా ప్రజలకు నిత్యావసర సరుకులు అందజేస్తూ వారి మానవతా దృక్పథాన్ని చాటుతున్నారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనల మేరకు, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో హైదరాబాద్ సాఫ్ట్ వేర్ ఎంటర్ ప్రైజేస్ అసోసియేషన్ ప్రతినిధులు ఖమ్మం మున్నేరు వరద బాధితుల కోసం ఆ సంస్థ తరపున నిత్యావసర కిట్లను ఆదివారం అందజేశారు.

## బోగత పరవళ్ళు



ములుగు జిల్లా వాజేడు మండలం చీకుపల్లి వద్ద బోగత జలపాతం ప్రతి ఏటా వర్షాకాలంలో ఒక ప్రత్యేకతను చాటుకుంటుంది. ఏడాది పాటు భోగత జలపాతం నీటి సవ్వళ్ళతో కనువిందు చేస్తుంది. వారంరోజులుగా తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భోగత జలపాతం ఉగ్రరూపంతో ప్రవహిస్తుంది. జలపాతంలోకి భారీగా వరద నీరు వస్తుండటంతో ఉప్పొంగి ప్రవహిస్తుంది. ఆదివారం సెలవు దినం కావడంతో బోగతకు సందర్శకుల తాకిడి నెలకొంది. బోగత అందాలను చూసేందుకు సందర్శకులు పోటీపడ్డారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఫారెస్ట్ అధికారులు జలపాతం వద్ద ముందస్తు చర్యలు తీసుకున్నారు.

**- జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం)**

## మేమెట్లా బతుకుడు..?

పెన్షన్ ఇవ్వలే..
రిటైర్మెంట్ డబ్బులు రాలే:
హెల్పర్ల ఆవేదన

- విధులకు దూరమైన అంగన్‌వాడి టీచర్లు

No Pension

03

మాకు 65 ఏళ్లు నిండాయని సేవలకు దూరం చేశారు. రెండు నెలలు గడిచాయి. ఇంకా పెన్షన్ రాలేదు. రిటైర్మెంట్ డబ్బులు ఇవ్వ లేదు. ఈ వయసులో జీవనోపాధి ఎలా దొరుకుతుంది. మేమెట్లా బతుకుడు. పదవీ విరమణ పొందిన అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు ఆవేదన ఇది. వృద్ధాప్య భారంతో ఉన్న తాము కూలీ పనులకు వెళ్ల గలమా? ప్రభుత్వమే తమపై దయ చూపాలంటూ వారు కోరుతున్నారు.

-పెద్దపల్లి ప్రతినిధి, (నినాదం)



## హైడ్రా పేరుతో హైడ్రామా

కాంగ్రెస్ ప్రభుత్వంపై బాల్క సుమన్ ఫైర్



➢ 2వ పేజిలో..

**15 రోజుల క్రితమే ఎంగేజ్‌మెంట్.. ఇంతలోనే ..**



2

# వరదలపై రాజకీయం సరికాదు

**దంసాలపురం, తిరుమలాయపాలెం, రాకాసి తండాలో కేంద్రమంత్రి పర్యటన । వరదముంపు బాధితులకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పరామర్శ**

బాధితులకు వికాస్ మేనేజ్మెంట్ కింద సహాయం చేస్తాం

నిత్యావసరాల పంపిణీ, పునరావాస కార్యక్రమాలపై ఆరా



పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీలు విశ్వేశ్వర్‌రెడ్డి, ఈటల రాజేందర్

అడ్వాన్స్ డిజాస్టర్ ఫండ్ కింద రూ.1,300 కోట్లు

2

**ఖమ్మం, (నినాదం):**

మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి పర్యటించారు. ఖమ్మం నగరంలోని 16వ డివిజన్ దంసాలపురం, తిరుమలాయపాలెం, రాకాసి తండాలో వరదముంపు బాధితులతో కేంద్ర మంత్రి మాట్లాడారు. వీధుల్లో తిరుగుతూ అక్కడి పరిస్థితిని స్వయంగా తెలుసుకున్నారు. వరదల్లో కొట్టుకుపోయిన ఇళ్లను పరిశీలించి బాధితులను ఓదార్చారు. నిత్యావసరాల పంపిణీ, పునరావాస కార్యక్రమాలపై ఆరా తీశారు. కిషన్ రెడ్డితోపాటు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీలు విశ్వేశ్వర్‌రెడ్డి, ఈటల రాజేందర్ పాల్గొన్నారు.

# జర్నలిస్టులు.. సమాజానికి సేవ చేసే డాక్టర్లు

## జర్నలిస్టులకు ఇళ్ల పట్టాల పంపిణీ

వారి వ్యవహారం నచ్చక ప్రజలు అడ్డు తిరిగితే మళ్లీ వారే జర్నలిస్టులపై దాడి అంటూ ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వ పరంగా, ప్రజా ప్రతినిధిగా మేము ఎదుర్కొంటున్న ఈ విధానానికి ఎక్కడో ఓ చోటు ఫుల్ స్టాప్ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.

**ఆ ఉద్దేశం మాకు లేదు:**
నిజమైన జర్నలిస్టులలో ఒక్కరిని కూడా అగౌరవ పరచాలనే ఆలోచన కానీ వారికి అక్రిడేషన్ కార్డు, ఆరోగ్య భద్రత కార్డు, ఇంటి పట్టాల విషయంలో నష్టం చేసే ఆలోచన కానీ ఈ ప్రభుత్వానికి లేదన్నారు. ఇదే సమయంలో ప్రభుత్వం ఎదుర్కొంటున్న అనవసరమైన రాద్ధాంతాలను నియంత్రించాల్సిన బాధ్యత జర్నలిస్టులపైనే ఉందని దీనికి పరిష్కార మార్గాలు సూచించాలన్నారు. ప్రభుత్వం ఎవరిని జర్నలిస్టుగా గుర్తించాలి? జర్నలిస్టులు హద్దు దాటి వ్యవహహిస్తే ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి, అక్రిడేషన్ కార్డులు, భద్రతా కార్డుల జారీ, పత్రికల వర్గీకరణ, కేంద్ర ప్రభుత్వ గైడ్ లైన్స్, ఎన్నికల సంఘం గైడ్ లైన్స్ అన్నింటిని క్రోడీకరించి కొత్త విధివిధానాలు రూపొందించి ప్రభుత్వానికి నివేదిక అందించాలని వాటిపై ప్రభుత్వం చర్చించి కేబినెట్ ఆమోదంతో చట్టబద్ధత కల్పించే బాధ్యత నేను తీసుకుంటాననన్నారు. గడిచిన పదేళ్లలో అనేక అంశాల్లో పాలసీలు లేవు. ఇలాంటి పరిస్థితుల నుంచి ఒక్కోసమస్యను పరిష్కరిస్తూ వస్తున్నామన్నారు.

**మీరు హద్దు దాటితే మేమెందుకు విలువలు పాటించాలి:**
గత ప్రభుత్వ హయాంలో అసెంబ్లీకి జర్నలిస్టులను అనుమతించడంపై ఆంక్షలు ఉండేవన్నారు. నేను సీఎం అయ్యాక జర్నలిస్టులు అడగకముందే జర్నలిస్టులను అనుమతించాలని నేనే స్పీకర్ ను కోరారనని సీఎం చెప్పారు. సిద్ధాంతాన్ని ప్రచారం చేసుకునేందుకు పార్టీలు పత్రికలు పెట్టుకున్నాయి. సిద్ధాంతాలు రాసుకోవాల్సిన పత్రికలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. రేవంత్ రెడ్డి కొంత మందికి నచ్చకపోవచ్చు. అది మీ వ్యక్తిగతం. కానీ సీఎం హోదాలో రేవంత్ రెడ్డి గౌరవించాల్సిన బాధ్యత సదరు పత్రికలకు, ఆ పత్రికల యాజమాన్యం ముసుగులో ఉన్న రాజకీయ నాయకులకు ఉండదా? అని ప్రశ్నించారు. వాళ్లు ఆ గౌరవం, విలువలు పాటించనప్పుడు ప్రభుత్వ పరంగా మేమేందుకు పాటించాలన్నారు. బాధ్యతను మరిచి అసభ్యంగా వ్యవహరించి, అసందర్భమైన అంశాలను ప్రస్తావిస్తే సహజంగానే రియాక్షన్ ఉంటుందని ఆ రియాక్షన్ ను జర్నలిస్టులందరూ ఆపాదించుకోవద్దన్నారు.

**అసలు కంటే కొసరు జర్నలిస్టులే ఎక్కువయ్యారు:**
చిట్ చాట్ లో ఆఫ్ ది రికార్డు వ్యాఖ్యలను కూడా రాద్ధాంతం చేస్తున్నారు. ప్రజల సమస్యలు వెలికితీసే జర్నలిస్టులు ఓ వర్గం అయితే కేవలం రాజకీయ పార్టీ యజమానిని రక్షించడానికి, ఆ యజమానికి మొత్తం వ్యవస్థను అప్పజెప్పడానికి ప్రయత్నం చేస్తున్న జర్నలిస్టులు మరో కోవ అన్నారు. ఈ రెండింటిని విడదీయాలన్నారు. అనేక కార్యక్రమాల్లో గుర్తింపు కలిగిన జర్నలిస్టులకు స్థలం దొరకని పరిస్థితి ఏర్పడుతున్నది. అసలు జర్నలిస్టుల కంటే యూ ట్యూబ్ పేరుతో కొసరు జర్నలిస్టులు ఎక్కువైపోయారని సీఎం వ్యాఖ్యానించారు. అసెంబ్లీ, సెక్రటేరియట్, ప్రభుత్వ కార్యాలయంలోకి మిమ్మల్ని అనుమతించడానికి ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బంది లేదు. సరైన గుర్తింపు కార్డు తీసుకుని రావాలన్నారు. సెక్రటేరియట్ కు ఎవరు రావాలి? ఎవరికి పాసులు ఇవ్వాలి? ఏ పత్రిక సర్క్యులేషన్ ను బట్టి ఎంత మందికి పాసులు ఇవ్వాలో విధివిధానాలు రూపొందించాలని మంత్రి పొంగులేటికి సూచిస్తున్నానన్నారు. ప్రెస్ అకాడమీకి స్పెషల్ ఫండ్ కింద రూ.10 కోట్లు కేటాయిస్తామన్నారు. అర్హులైన మిగతా జర్నలిస్టులందరికీ ఫ్యూచర్ సిటీలో స్థలాలు ఇస్తామన్నారు.

# బాధితులకు భారీ సాయం

రూ. 3000 విలువ చేసే ఈ కిట్లలో ప్రజలకు కావాల్సిన బియ్యం, పప్పులు, నూనే ప్యాకెట్లు, చక్కెర, ఉప్పు, కారం లాంటి నిత్యావసర సరుకులతో పాటు టవల్స్ కూడా కిట్లలో పెట్టి ఖమ్మం జిల్లాకు పంపించారు. మొత్తం రూ. 3 కోట్లతో సుమారు 10,000 వేల కిట్లను ఈ రోజు(ఆదివారం) సెక్రటేరియట్ ప్రాంగణం నుంచి ఖమ్మం జిల్లాకి వాహనాలు బయలుదేరాయి. ఖమ్మానికి చేరిన వెంటనే ఈ కిట్లను వరద భాదితులకు సక్రమంగా అందేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులను వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ,.. ఇలాంటి క్లిష్ట సమయంలో మంత్రి శ్రీధర్ బాబు చొరవతో ఖమ్మం జిల్లాలో కిట్లు సరఫరా చేయ డానికి ముందుకు వచ్చిన హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్ ప్రైజేస్ అసోసియేషన్ ప్రతినిధులకు ప్రభుత్వం తరపున, ఖమ్మం ప్రజల తరపున ధన్యావాదాలు. ఈ ఆపత్కాలంలో మరిన్ని ప్రైవేట్ సంస్థలు, దాతలు ముందుకు వచ్చి ప్రజలను ఆదుకోవడంలో ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

# హైడ్రా పేరుతో హైడ్రామా ...

### కాంగ్రెస్ ప్రభుత్వంపై బాల్క సుమన్ ఫైర్

**హైదరాబాద్, (నినాదం):** హైడ్రా పేరుతో రాష్ట్రంలో హైడ్రామా నడుస్తోందని బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ ఆరోపించారు. అన్యాయంగా పేదల ఇళ్లను కూలుస్తున్నారని విమర్శించారు. హైడ్రా చర్యలతో పేదలు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలపై కక్షకట్టినట్లు ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం మీడియా సమావేశంలో బాల్క సుమన్ మాట్లాడారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఖమ్మంలో మున్నేరు వరద బాధితులను అడ్డుకున్నారని బాల్క సుమన్ గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం చిల్లర రాజకీయాలు చేస్తూ ఖమ్మం ప్రజలను పట్టించుకోలేదని విమర్శించారు. వర్షాలపై వాతావరణ శాఖ ముందే హెచ్చరించినా రేవంత్ రెడ్డి పట్టించుకోలేదని మండిపడ్డారు. ప్రజలను అప్రమత్తం చేయడంలో ప్రభుత్వం విఫలం అయిందని విమర్శించారు. బీఆర్ఎస్ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఖమ్మంలో పర్యటిస్తే కాంగ్రెస్ పార్టీ దాడులకు పాల్పడిందన్నారు. ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలని, వరద భాదితులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పంటలు ఏ మేరకు నష్టపోయాయో అంచనా వేయాలన్నారు.

# 15 రోజుల క్రితమే ఎంగేజ్‌మెంట్..

### బీఎస్ఎఫ్ మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య



**పెద్దపల్లి, (నినాదం):** గుజరాత్‌లోని గాంధీనగర్‌లో పెద్దపల్లి జిల్లాకు చెందిన బీఎస్ఎఫ్ కానిస్టేబుల్ బల్ల గంగా భవానీ(26) ఆత్మహత్య చేసుకుంది. డ్యూటీలో నుంచి మధ్యలోనే వెళ్లిపోయిన ఆమె.. తన క్వార్టర్స్‌లోనే ఉరేసుకుంది. 15 రోజుల క్రితమే నిశ్చితార్థం అయిన గంగాభవానీ బలవన్మరణానికి పాల్పడటంతో ఆమె కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. గంగా భవానీ ఈ నెల 7వ తేదీన హెడ్ క్వార్టర్స్‌లో మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు సెంట్రింగ్ డ్యూటీ చేసి తన క్వార్టర్స్‌లోకి వెళ్లింది. రాత్రి 9 గంటలు అయినా గంగాభవానీ డ్యూటీకి రాకపోవడంతో అధికారులు ఆమె క్వార్టర్ దగ్గరకు వెళ్లారు. తలుపు గడియపెట్టి ఉండటంతో దంతివాడ పోలీసులకు సమాచారం అందించారు. వారు వచ్చి తలుపులను తొలగించారు. దీంతో కిటికీ ఇనుప గ్రిల్స్‌కు ఉరేసుకుని ఉండటం గమనించారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.కాగా, ఆదివారం సాయంత్రం గంగాభవానీ మృతదేహం ఎన్టీపీసీకి చేరుకోవడంతో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. కాగా, గంగాభవానీకి ఇటీవలే వివాహం కుదిరింది. ఆగస్టు 22వ తేదీన ఎంగేజ్‌మెంట్ కూడా అయ్యింది. డిసెంబర్ 5వ తేదీన పెళ్లి నిశ్చయమైంది. నిశ్చితార్థం కోసం సెలవులకు వచ్చిన గంగాభవానీ ఈ నెల 1వ తేదీనే గుజరాత్‌కు వెళ్లి విధులకు హాజరైంది. ఇంతలోనే గంగాభవానీ ఇంతటి అఘాయిత్యానికి ఒడిగట్టడంతో ఆమె కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి.

# వరదలపై రాజకీయం సరికాదు..

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రకృతి వైపరిత్యాలు వంటి విపత్కర పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేయాలి. ఇలాంటి పరిస్థితుల్లో రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయాలి. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం అడ్వాన్స్ డిజాస్టర్ ఫండ్ కింద రూ.1,300 కోట్లు పంపింది. వరదపై రాజకీయం చేయడం సరికాదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మున్నేరు వరద బాధితులకు అండగా ఉంటాయి. వరదల్లో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ సాయం అందిస్తాం. వర్షాలకు సర్వం కోల్పోయిన వారిని చూస్తుంటే బాధేస్తోంది. రాజకీయాలకు అతీతంగా బాధితులను ఆదుకుందాం. రాష్ట్ర ప్రభుత్వం వరద బాధితుల కోసం సహాయక కార్యక్రమాలు వేగవంతం చేయాలి. తెలంగాణ ప్రభుత్వం నుంచి నివేదిక వచ్చిన తర్వాత కేంద్ర బృందాలు పర్యటించి పంట, పశుసంపద నష్టంపై అంచనాలు తయారు చేస్తారు. అనంతరం బాధితులకు వికాస్ మేనేజ్మెంట్ కింద సహాయం చేస్తాం" అని చెప్పారు.

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితోపాటు తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. ఎన్నికల వరకే రాజకీయాలని, ఇలాంటి సమయాల్లో పార్టీలన్నీ ప్రజలకు సేవ చేసేందుకు కలిసి ముందుకు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్రజలకు సేవ చేయడం పక్కనపెట్టి రాజకీయ విమర్శలు చేయడం సరికాదని శ్రీనివాస రెడ్డి అన్నారు. ఇళ్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తాయని మంత్రి హామీ ఇచ్చారు. బ్యాంకులు తెరిచిన వెంటనే తక్షణ సాయం కింద మున్నేరు వరద బాధితుల అకౌంట్లో నగదు వేస్తామని మంత్రి శ్రీనివాస రెడ్డి చెప్పారు.

# రోడ్డు భద్రత పై కఠినంగా వ్యవహరిస్తాం



**హైదరాబాద్, (నినాదం):** రోడ్డు భద్రత పై కఠినంగా వ్యవహరిస్తామని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. తెలంగాణ రవాణా శాఖ సాంకేతిక అధికారుల సర్వసభ్య సమావేశం(తెలంగాణ ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్ మెంట్ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం)ను హైదరాబాద్ లోని సెంట్రల్ కోర్టు హాల్ లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి చర్యలు చేపట్టామన్నారు. కేంద్ర రవాణా చట్టం 1988 కి అనుగుణంగా రోడ్డు ప్రమాదాల నివారణకు రవాణా శాఖ సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు నిబంధనలు కఠినతరం చేస్తామన్నారు. రవాణా శాఖలో పెండింగ్ ఉన్న ప్రమోషన్లు ఇతర సమస్యలు పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రవాణా శాఖ సిబ్బంది ఎలాంటి వేధింపులు లేకుండా ఇతరత్రా కార్యక్రమాలు జరగకుండా చట్టాన్ని కఠినంగా అమలు చేస్తూ రాష్ట్ర ఆదాయాన్ని పెంపొందించుకునేలా చేస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో జరుగుతున్న ప్రమాదాలు, కోల్పోతున్న ప్రాణాలను కాపాడడానికి రోడ్డు భద్రత పై అవగాహన కల్పిస్తూ రవాణా శాఖ అధికారులు, సిబ్బంది శ్రమించాలని సూచించారు. సుప్రీంకోర్టు మార్గర్శకాలను ఉపయోగిస్తూ మోటారు వాహనాల చట్టం 1988 కి అనుగుణంగా 6936 డ్రైవింగ్ లైసెన్సులు ఏప్రిల్ 1 నుంచి ఆగస్టు 31 వరకు రద్దు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్ లో దీనిని మరింత కఠినతరం చేస్తామని స్పష్టం చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్, రోడ్డు ప్రమాదాలు, సిగ్నల్ జంపింగ్ ఇతర సుప్రీంకోర్టు మార్గదర్శకాలు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినంగా వ్యవహరిస్తూ లైసెన్స్ ల రద్దుతో పాటు ఇంకా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

రవాణా శాఖ నిబంధనలను అతిక్రమిస్తే పాశ్చాత్య దేశాల్లో అమెరికా లో డ్రైవింగ్ లైసెన్స్ రద్దు తో పాటు ఇంకా కఠిన శిక్షలు ఉంటాయని తెలిపారు. ఇక్కడ కూడా అటువంటి చట్టాలు తెచ్చి ప్రమాదాలను నివారించే విధంగా రవాణా శాఖ యావత్ సిబ్బంది తమ పని విధానంలో మార్పులు తెచ్చి ఇంకా పని చేయాలని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ ఇతర నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్స్ రద్దు అవుతుందనే భయం పౌరుల్లో రావడానికి రోడ్డు సేఫ్టీ, యూనిసెఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం పక్షాన విద్యా శాఖ నుంచి పాఠశాలలో కూడా అవగాహన కల్పిస్తామన్నారు. రవాణా శాఖ ఎన్ ఫోర్స్ మెంట్ ప్రమాదాలను నివారించడం తో పాటు ప్రజలను రక్షించడానికి అవసరమైన విధి విధానాలపై రూపకల్పన చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా వేల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని, ఎవరూ నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కేంద్రంలో వాహన చట్టం కింద 28 రాష్ట్రాల్లో అమలు చేస్తున్నవి ఇక్కడ చేస్తున్నామని, కొన్ని సంస్కరణలు చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. పొల్యూషన్ పై కఠినంగా వ్యవహరించేలా చేస్తామని, వెహికిల్ చెకింగ్ పై ఆటోమేటిక్ చెకింగ్ తప్పనిసరి చేస్తామని వెల్లడించారు. ఉద్యోగుల్లో ప్రమోషన్లు వృత్తి రీత్యా పెండింగ్ లో ఉన్న అంశాలు తొలగిస్తామని, వారి అసహనాన్ని తొలగించి సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు. వాహనాల ఫిట్నెస్ పై కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జేటీసీ రమేష్, తెలంగాణ ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్ మెంట్ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి. రవీందర్ కుమార్ గౌడ్, గౌరవాధ్యక్షుడు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ మార్గం రవీందర్, ట్రెజరర్ చంద్రశేఖర్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ జే. శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ వెంకట పుల్లయ్య, కొండయ్య తో పాటు జేటీవోలు, డీటీసీలు, ఆర్టీవోలు పాల్గొన్నారు

# బాలికపై ముగ్గురు యువకుల లైంగిక దాడి..

**సిద్దిపేట, (నినాదం):** సిద్దిపేట జిల్లా దుబ్బాకలో దారుణం చోటు చేసుకుంది. ఓ మైనర్ బాలికపై ముగ్గురు యువకులు అత్యాచారానికి పాల్పడ్డారు. బాధిత బాలిక గర్భం దాల్చడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. బాలిక తల్లి ఫిర్యాదు చేయడంతో నిందితులపై పోక్సో చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను దుబ్బాక సర్కిల్ కార్యాలయంలో సిద్దిపేట ఏసీపీ మధు వెల్లడించారు. దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ఓ బాలికకు మాయమాటలు చెప్పి దుబ్బాక మండలానికి చెందిన ఒక యువకుడు, అక్బర్‌పేట-భూంపల్లి మండలానికి చెందిన ఇద్దరు యువకులు దగ్గరయ్యారు. ఈ క్రమంలోనే మూడు నెలల కిందట బాలిక తల్లి ఇంట్లో లేని సమయంలో ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డారు. ఇటీవల బాలిక అనారోగ్యానికి గురైంది. దీంతో బాలికను ఆమె తల్లి సిద్దిపేట జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లింది. అక్కడ వైద్యులు పరీక్షలు



నిర్వహించగా.. బాలిక గర్భవతి అని తేలింది. దీంతో బాలికను నిలదీయడంతో జరిగిన విషయాన్ని తల్లికి వెల్లడించింది. ముగ్గురు నిందితులపై బాలిక తల్లి దుబ్బాక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో ముగ్గురు యువకులపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఏసీపీ మధు తెలిపారు. బాలికలు, మహిళలకు మాయమాటలు చెప్పి అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఆక్రమణలు తొలగించబోం..

### వాళ్లందరికీ హైడ్రా గుడ్ న్యూస్..

సామాన్యుల నివాసాలపై క్లారిటీ..
ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లోని ఆక్రమిత స్థలాల్లో నివాసం ఏర్పరచుకున్న సామాన్య వ్యక్తుల ఇళ్లను కూల్చివేయడం లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టంచేశారు. ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లో కొత్త నిర్మాణాలను మాత్రమే కూల్చివేస్తున్నామని, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న కట్టడాలను హైడ్రా కూల్చివేస్తుందని తెలిపారు. మాదాపూర్ సున్నం చెరువు, దుండిగల్‌లోని మల్లంపేట్ చెరువులో ఆదివారం కూల్చివేసిన కట్టడాలు ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. ఎన్ని హెచ్చరికలు చేస్తున్నా ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లో ఎటువంటి అనుమతలు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు. అమీన్‌పూర్‌లో కూల్చివేసిన నిర్మాణాలకు సంబంధించి కాంపౌండ్ గోడలు, కొన్ని గదులు, షెడ్‌లు ఆక్రమణకు గురయ్యాయన్నారు. ఈ నిర్మాణాలు వైసీపీ నేత, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామ్ భూపాల్ రెడ్డికి చెందినవిగా తెలిపారు. సున్నం చెరువులో నిర్మించిన కొన్ని షెడ్లు, హోటల్స్‌ను వాణిజ్యపరంగా వినియోగిస్తుండటంతో కూల్చివేశామని చెప్పారు.

**మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డిపై..**

ఆక్రమిత స్థలాల్లో ఉంటున్న సామాన్య వ్యక్తులకు సంబంధించి ఇళ్లు, నివాసాలు కూల్చివేయడం లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. మల్లంపేట చెరువు, దుండిగల్‌లో కూల్చిన 7 విల్లాలు ఇప్పటికీ నిర్మాణంలో ఉన్నాయన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఈ భవనాలను ఎఫ్‌టిఎల్ పరిధిలో నిర్మిస్తున్నారని తెలిపారు. ఈ భవన నిర్మాణాలతో స్థానికంగా లేడీ డాన్‌గా పిలిచే బిల్డర్ విజయలక్ష్మి, స్థానిక రాజకీయ నేతలకు సంబంధం ఉందన్నారు. బిల్డర్ విజయలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డిపై స్థానిక పోలీస్ స్టేషన్లలో అనేకమంది ఫిర్యాదులు చేయడంతో క్రిమినల్ కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ పరిధిలో ఉన్న సున్నం చెరువులో కొందరు నిర్మాణాలు చేసి అద్దెకు ఇస్తున్నారని, అలాంటివారిపై కేసులు పెడుతున్నామన్నారు. చెరువులు, కుంటలు, నాళాలు ఆక్రమించి ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లో నిర్మించిన ఇల్లు, ఫ్లాట్, భూమిని కొనుగోలు చేయవద్దని ప్రజలను కోరుతున్నామని రంగనాథ్ తెలిపారు. ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ పరిధిలో ఆస్తులు కొనే విషయంలో ఏవైనా సందేహాలు ఉంటే హెచ్ఎండిఏ వెబ్‌సైట్‌ను సందర్శించాలని హైడ్రా కమిషనర్ తెలిపారు.

# అడ్డుకునేందుకు ప్రయత్నించిన గుర్రం విజయ లక్ష్మి

**దుండిగల్, (నినాదం)::** అక్రమనిర్మాణాలను తొలగించేందుకు హైడ్రా దూకుడు పెంచింది,ఆదివారం, సెలవులు అన్న తేడాలేకుండా అక్రమార్కుల భరతం పెట్టేందుకు శ్రీకారం చుట్టింది,అక్రమ నిర్మాణాల తొలగింపులో భాగంగా శ్రీ లక్ష్మి శ్రీనివాస నిర్మాణ సంస్థ (గుర్రం విజయలక్ష్మి) మల్లంపేట కత్వా చెరువు ఎఫ్ టి ఎల్ ను ఆక్రమంచి నిర్మించిన 21 విల్లాలను ఆదివారం ఉదయం తొలగించేందుకు ప్రయత్నించగా గుర్రం విజయలక్ష్మి అడ్డుకునేందుకు ప్రయత్నించినట్టు సమాచారం,హైడ్రా అధికారులు పోలీస్ ల భారీ బందోబస్తునడుమ అక్రమనిర్మాణాలను తొలగిస్తున్నారు. దుండిగల్ మున్సిపాలిటీ, మల్లంపేట లో గుర్రం విజయలక్ష్మి విహాన హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో గ్రూప్ ఆఫ్ కన్స్ట్రక్షన్ కింద తప్పుడు అనుమతులు పొందిన శ్రీ లక్ష్మి శ్రీనివాస నిర్మాణ సంస్థ సుమారు 352 విల్లాలను నిర్మించిగా ఫిర్యాదుల ఆధారంగా ఫిర్యాదుల ఆధారంగా గత వసరం లో హైడ్రా కమీసనర్ ఏ.వి రంగనాధ్ స్వయంగా పరాశీలించారు,అక్రమనిర్మాణాలను గుర్తించిన హైడ్రా అధికారులు ఆదివారం జెసిబితో అక్రమనిర్మాణాలను తొలగొస్తున్నారు.తహసీల్దార్ సయ్యద్ అబ్దుల్ మతిన్, దుండిగల్ సిఐ పి సతీసి, దుండిగల్ డిటెక్టీవ్ ఇన్స్పెక్టర్ సతీష్,మున్సిపల్ కమీసనర్ సత్యనారాయణ ఆయా శాఖ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఏసీబీ డైరెక్టర్ జనరల్‌గా విజయ్ కుమార్ బాధ్యతలు

**హైదరాబాద్, (నినాదం):** పండుగ పూట రేవంత్ సర్కార్ పలువురు ఐపీఎస్‌లను బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆదివారం ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) డైరెక్టర్ జనరల్‌గా ఐపీఎస్ విజయ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు ఏసీబీకి డైరెక్టర్ జనరల్‌గా ఉన్న సీవీ ఆనంద్ సమక్షంలో విజయ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ క్రమంలోనే సీవీ ఆనంద్ ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మరోవైపు హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా సీవీ ఆనంద్ నియమితులయ్యారు. గతంలోనూ సీవీ ఆనంద్ సిటీ పోలీస్ కమిషనర్‌గా పనిచేశారు.కాగా, ప్రస్తుతం సిటీ సీపీగా పని చేస్తున్న కొత్తకోట శ్రీనివాస్ రెడ్డిని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డీజీగా బదిలీ చేశారు. ఏసీబీ డీజీగా విజయ్ కుమార్‌ను నియమించారు. లాండ్ అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీగా ఉన్న మహేష్ భగవత్‌కు పోలీస్ పర్సనల్ అండ్ వెల్ఫేర్ అడిషనల్ డీజీగా అదనపు బాధ్యతలు ఇచ్చారు. పోలీస్ స్పోర్ట్స్ ఐజీగా ఎం. రమేష్‌కు అదనపు బాధ్యతలు ఇచ్చిన విషయం తెలిసిందే.

# రైతులను రెచ్చగొట్టేలా ..

**హైదరాబాద్, (నినాదం):** రైతు రుణమాఫీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, రైతులను రెచ్చగొట్టేలా హరీష్ రావు మాట్లాడుతున్నారని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. తెలంగాణ భవన్ లో హరీష్ రావు చేసిన వ్యాఖ్యలపై స్పందించిన చామల కిరణ్ ఆయన వ్యాఖ్యలపై ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు. ఈ లేఖలో మేడ్చల్ లో రైతు సురేందర్ రెడ్డి ఆత్మహత్యపై ఈరోజు మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడిన తీరు రైతులను రెచ్చగొట్టే విధంగా ఉందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీపై తప్పుడు ప్రచారం చేస్తూ రైతులను ఆందోళనకు గురిచేస్తున్నారని అన్నారు. 2014, 2018లో గత ప్రభుత్వ హయాంలో రూపొందించిన విధి, విధానాలను ప్రాతిపదికగా తీసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ ప్రక్రియను ప్రారంభించిందని స్పష్టం చేశారు.రుణమాఫీ ప్రక్రియ ఇంకా పూర్తి కాకుండా రైతులను రెచ్చగొట్టేలా, ప్రజల్లోకి ప్రభుత్వంపై తప్పుడు సంకేతాలు వెళ్లేలా హరీష్ రావు మాట్లాడారని లేఖలో పేర్కొన్నారు. మేడ్చల్ లో జరిగిన సురేందర్ రెడ్డి ఆత్మహత్య విషయంలో నిజానిజాలు దాచి పెట్టి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. చనిపోయిన సురేందర్ రెడ్డి కుటుంబంలో వారి తల్లికి రూ.1లక్ష 50వేల రుణమాఫీ జరిగిందని, రుణమాఫీ కానివారి వివరాలను సేకరించి వారికి రుణమాఫీ జరిగేలా అధికారులు, ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. కానీ, ఇక రుణమాఫీ జరగదు అనేలా హరీష్ రావు మాట్లాడిన తీరు.. రైతుల మనోస్థైర్యాన్ని దెబ్బతీసి వారిని ఆత్మహత్యకు పురిగొల్పేలా ఉందని తెలిపారు. భారతీయ న్యాయ సంహిత(%దీమీ%) ప్రకారం నేరపూరిత కుట్ర 61(2), ఆత్మహత్యకు ప్రేరేపణ సెక్షన్ 108 ప్రకారం కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు.

# పెట్రోల్ పోసుకొని బాధితుల ఆత్మహత్యాయత్నం ..

**హైదరాబాద్, (నినాదం)::** నగరంలో మరోసారి హైడ్రా కూల్చి వేతలు మొదలయ్యాయి. మాదాపూర్ సున్నం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న ఇండ్లను హైడ్రా అధికారులు కూల్చేశారు. హైడ్రా కూల్చివేతలపై పేదలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమను అన్యాయం చేస్తున్నారని ఆరోపిస్తూ ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారు. గమనించిన పోలీసులు వారిని అక్కడ నుంచి తరలించే ప్రయత్నం చేయడంతో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. కాగా, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని దుండిగల్‌లోనూ హైడ్రా చర్యలు చేపట్టింది. మల్లంపేట్ కత్వా చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో నిర్మించిన లక్ష్మి శ్రీనివాస కన్‌స్ట్రక్షన్ విల్లాలను కూల్చేస్తున్నారు. కూల్చివేతలు కొనసాగుతున్న ప్రాంతాల్లో పోలీసులు భారీగా మోహరించారు.అయితే అన్యాయంగా తమ ఇల్లును కూడగొడుతున్నారని ఓ మహిళ కన్నీరు పెట్టుకుంది. నాడు కేసీఆర్ నిరాహార దీక్ష చేసి తెలంగాణ తెస్తే.. నువ్వు మా కడుపు కొట్టడానికే మా ఇల్లు కూలగొడ్తున్నావ్ అని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై సదరు మహిళ శాపనార్ధాలు పెట్టింది. ఇన్నాళ్లు పైసాపైసా కూడబెట్టుకొని కట్టుకున్న ఇల్లును కండ్ల ముందే కూల్చేస్తుంటే కన్నీరు మున్నీరయ్యారు. ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు

# పేరుకేమో ప్రజా ప్రభుత్వం..

**హైదరాబాద్, (నినాదం):** హైడ్రా పేరుతో నిరుపేదల ఇళ్లు కూల్చడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. పేరుకేమో ప్రజా ప్రభుత్వం కూల్చేదేమో నిరుపేదల ఇళ్లు అని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) ద్వారా స్పందించిన కేటీఆర్.. ఓ వీడియోను షేర్ చేశారు.హైదరాబాద్‌లోని మాదాపూర్ సున్నం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న హైడ్రా అధికారులు కూల్చివేశారు. సున్నం చెరువు వద్ద పేదల ఇల్లు కూలగొట్టి సామాను బయటపడేయడంతో వర్షంలో తడుస్తూ రేకులు అడ్డం పెట్టుకుని నిరుపేదల తలదాచుకున్నారు. ఈ హృదయ విదారక ఘటనకు సంబంధించిన వీడియోను కేటీఆర్ తన ట్విట్టర్ (ఎక్స్) ఖాతాలో పోస్టు చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ చుట్టుపక్కల 40 వేల డబుల్ బెడ్రూం ఇళ్లను నిర్మించిందని కేటీఆర్ గుర్తుచేశారు. ఆ ఇళ్లను వెంటనే పేదలకు అందజేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని విజ్ఞప్తి చేశారు. అప్పుడు ఇలాంటి హృదయ విదారక ఘటనలను చూసే పరిస్థితి రాదని అన్నారు. మానవ పునరావాస విధానాలతో బయటకు రావాలని.. ప్రజలకు న్యాయం చేయాలని సూచించారు.


# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**హైదరాబాద్, (నినాదం):** జవహర్ లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ఆదివారం రవీంద్రభారతిలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఇళ్ల పట్టాలను జర్నలిస్టులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, జర్నలిస్టు సంఘాల నాయకులు, అధికారులు హాజరయ్యారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న జర్నలిస్ట్ కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పిందని అన్నారు. 18 ఏళ్ల సుదీర్ఘ సమయం తర్వాత మాజీ సీజేఐ ఎన్వీ రమణ గొప్ప నిర్ణయం వెలువరించారని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు.

## అన్యాయాన్ని ఎధిరించిన
# ధిక్కార స్వరం కాళోజీ"

ప్రముఖ కవి కాళోజీ నారాయణరావు జయంతి

**"తెలుగు బిడ్డవు రోరి తెలుగు మాట్లాడుటకు సంకోచ పడియెధవు సంగతేమిటిరా? అన్య భాషలు నేర్చి ఆంధ్రంబు రాదంచు సకిలించు ఆంధ్రుడ! చావవేటికిరా.ఈ మాటలు అన్నది ఎవరో కాదు ప్రముఖ కవి, రచయిత మాటల మాంత్రికుడు ధిక్కార స్వరాన్ని వినిపించి, అందరి గొడవను తన గొడవగా భావించిన అక్షర యోధుడు మన "కాళోజీ నారాయణ రావు".**



Kaloji Narayana Rao

రఘువీర్ నారాయణ్ లక్ష్మీకాంత్ శ్రీనివాసరాం రాజా కాళోజీ సెప్టెంబరు 9, 1914న జన్మించారు. కాళోజీ నారాయణరావు లేదా కాళోజీ లేదా కాళన్న" గా సుపరిచితులు. ఆయన తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమం యొక్క ప్రతిధ్వనిగా కొనియాడబడతాడు. ఆయన రాజకీయ సాంఘికచైతన్యాల సమాహారం.కవిత్వం వ్రాసిన ప్రజాకవి. హక్కులడిగిన ప్రజల మనిషి. ఉద్యమం నడిపిన ప్రజావాది. మొత్తంగా తెలంగాణ జీవిత చలనశీలి,గొంతుక కాళోజి.పుట్టుక, చావులు కాకుండా బతుకంతా తెలంగాణ కిచ్చిన మహనీయుడు, వైతాళికుడు కాళోజి. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా ఆయన తన కలం ఎత్తాడు. ఆయన స్వాతంత్ర్యసమరయోధుడు, తెలంగాణా ఉద్యమకారుడు. ఆయన 1992లో భారతదేశ అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ పొందాడు. ఆయన జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవం గా చేసి గౌరవిస్తున్నది.వరంగల్ లో నెలకొన్న వైద్య విద్యాలయానికి ఆయన పేరు పెట్టబడింది.తెలంగాణ తొలిపొద్దు కాళోజీ. 'అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి-అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి. అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు' అని సగర్వంగా ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు.ఆయన 1914, సెప్టెంబరు 9 న కర్ణాటక రాష్ట్రం, బీజాపూర్ జిల్లా లోని రట్టిహళ్లి గ్రామంలో జన్మించాడు. ఆయన తల్లి రమాబాయమ్మ, కన్నడిగుల ఆడపడుచు. తండ్రి కాళోజీ రంగారావు మహారాష్ట్రీయుడు.కాళోజీ తెలుగు, ఉర్దూ, హిందీ, మరాఠీ, కన్నడ, ఇంగ్లీషుభాషల్లో రచయిత గా ప్రఖ్యాతిగాంచాడు. రాజకీయ వ్యంగ్య కవిత్వం వ్రాయడంలో కాళోజీ దిట్ట. 'నా గొడవ' పేరిట సమకాలీన సామాజిక సమస్యలపై నిర్మొహమాటంగా, నిక్కచ్చిగా, కటువుగా స్పందిస్తూ పాలకులపై అక్షరాయుధాలను సంధించి ప్రజాకవిగా కీర్తిగడించాడు. తెలంగాణ ప్రజల ఆర్తి, ఆవేదన, ఆగ్రహం ఆయన గేయాల్లో రూపుకడతాయి. బీజాపూర్ నుంచి హన్మకొండ కి తరలివచ్చిన కాళోజీ కుటుంబం మడి కొండ లో స్థిరపడింది.ప్రాథమిక విద్యానంతరం హైదరాబాదు పాతబస్తీలోని చౌమహల్ న్యాయపాఠశాలలో కొంతకాలం చదివిన కాళోజీ, అటు తరువాత సిటీ కాలేజీ లోనూ, హన్మకొండలోని కాలేజియేట్ ఉన్నత పాఠశాల లోనూ చదువు కొనసాగించి మెట్రిక్యులేషను పూర్తిచేశాడు. 1939 లో హైదరాబాదు లో హైకోర్టుకు అనుబంధంగా ఉన్న న్యాయ కళాశాల నుంచి న్యాయశాస్త్రం లో పట్టా పొందాడు. 1930 నుంచే కాళోజీ గ్రంథాలయోద్యమం లో ఎంతో చురుగ్గా పాల్గొన్నాడు. తెలంగాణలోని ప్రతి గ్రామంలో ఒక గ్రంథాలయం ఉండాలన్నది కాళోజీ ఆకాంక్ష. సత్యాగ్రహోద్యమంలో పాల్గొని 25 సంవత్సరాల వయసులో జైలుశిక్ష అనుభవించాడు. నిజామాంధ్ర మహాసభ, హైదరాబాదు స్టేట్ కాంగ్రెసుతో కాళోజీ అనుబంధం విడదీయరానిది. 1940 లో రుక్మిణీబాయితో వివాహం జరిగింది.మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి, జమలాపురం కేశవరావు, బూర్గుల రామకృష్ణారావు, పి.వి.నరసింహారావు వంటి వారితో కలిసి కాళోజీ అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు. విద్యార్థి దశలోనే నిజాం ప్రభుత్వ నిషేధాజ్ఞలను ఉల్లంఘించి వరంగల్లులో గణపతి ఉత్సవాలు నిర్వహించాడు. తెలంగాణలో అక్షరజ్యోతిని వ్యాపింపజేయాలన్న తపనతో ఆంధ్ర సారస్వత పరిషత్తును స్థాపించిన ప్రముఖుల్లో కాళోజీ ఒకడు. రజాకార్ల దౌర్జన్యాన్ని ప్రతిఘటిస్తూ 1945 లో పరిషత్తు ద్వితీయ మహాసభలను దిగ్విజయంగా నిర్వహించడంలో కాళోజీ ప్రదర్శించిన చొరవ, ధైర్యసాహసాలను ఆయన అభిమానులు ఇప్పటికీ గుర్తుచేసుకుంటుంటారు. వరంగల్ కోటలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడానికి ప్రయత్నించినందుకు ఆయనకు నగర బహిష్కరణశిక్ష విధించారు. స్వరాజ్య సమరంలో పాల్గొని ఉస్మానియావిశ్వవిద్యాలయంవిద్యార్థులు బహిష్కరణకు గురైనప్పుడు, వారిని నాగపూర్ విశ్వవిద్యాలయంలో చేర్పించి ఆదుకోవడంలో కాళోజీ పాత్ర ఎనలేనిది.1953 లో తెలంగాణ రచయితల సంఘం ఉపాధ్యక్షుడుగా ఎన్నికయ్యాడు. 1958 లో ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి శాసనమండలికి ఎన్నికయ్యాడు. కాకతీయ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయగా, భారత ప్రభుత్వంపద్మవిభూషణ్ అవార్డుతో సత్కరించింది. 'హింస తప్పు, రాజ్యహింస మరీ తప్పు' అంటూ "సామాన్యుడే నా దేవుడు" అని ప్రకటించిన కాళోజీ 2002 నవంబరు 13 న తుదిశ్వాస విడిచాడు. అతని మరణానంతరం ఆయన పార్థివ శరీరాన్ని కాకతీయ మెడికల్ కళాశాలకు అందజేసారు.కాళోజీ జన్మించిన అయిదారు నెలలకే రమాబాయమ్మ చనిపోవడంతో అన్నే అమ్మగా మారి తమ్ముడు కాళోజిని పెంచి పెద్దచేశాడు. కాళోజి రామేశ్వరరావు ఆయన అన్న, ఉర్దూ కవి. తమ్ముడికన్నా అన్న ఆరు సంవత్సరాలు పెద్ద. కాళోజీ రామేశ్వరరావు 'షాద్' పేరుతో ఉర్దూ కవిత్వం రాశాడు. తమ్ముడి చురుకుతనం వల్ల ఆయన ప్రభ వెనకబడిపోయినా వాళ్లిద్దరూ అన్యోన్యంగా కలిసిమెలిసి బతికారు. న్యాయ శాస్త్రం చదివుండీ కాళోజీ ఏనాడూ రూపాయి సంపాదించకపోయినా ఆయనే ఇల్లు గడుపుతూ వచ్చాడు. ఒకవిధంగా తండ్రి తర్వాత తండ్రిలా జీవించుతూ వచ్చాడు. 1996 లో రామేశ్వరరావు చనిపోయినప్పుడు, 'నేను నా ఆరవయేట మా అన్న భుజాల మీదికెక్కినాను. ఆయన మరణించేదాకా దిగలేదు. నేను ఆయన భుజాల మీదికి ఎక్కడం గొప్ప కాదు. 70 ఏళ్ల వరకూ ఆయన నన్ను దించకుండా ఉండడం గొప్ప.' అన్నాడు.ఆయన ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా 1958 నుండి 60 వరకు పనిచేసారు. రెండేళ్లు ఏ పార్టీకి చెందని స్వతంత్ర సభ్యుడిగా ఉన్నాడు. ఆయన "ఆంధ్ర సారస్వత పరిషత్" వ్యవస్థాపక సభ్యుడు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీలో సభ్యుడు. 1977లోసత్తుపల్లి నుండి స్వతంత్ర అభ్యర్థిగా నాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు పై పోటీ చేశాడు కానీ ఓడిపోయాడు.1943 లోనే ఆయన కథల్ని "కాళోజీ కథలు" పేరుతో అప్పట్లో హైదరాబాదులో ఆంధ్ర పబ్లిషింగ్ కంపెనీకి చెందిన సంస్థ తన పద్నాలుగో ప్రచురణగా ప్రచురించింది.నిజాం రాజు ఆగ్రహించి కాళోజికి వరంగల్ నగర బహిష్కారం విధించాడు. కాళోజి మరింత తీవ్రంగా అంకితభావంతో అక్షరం సంధించారు. 1939, 1943 ల రెండుసార్లు జైలు కి పోవాల్సివచ్చింది.ఆంధ్రప్రదేశ్ ఏర్పడినపుడు పాములపర్తి సదాశివరావుతో కలిసి తెలంగాణా ప్రత్యేక సంచిక వెలువరించాడు. విశాలాంధ్ర కావాలనీ కోరినాడు. తెలంగాణాకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ ప్రత్యేక తెలంగాణా కావాలనీ వాదించిన ధీశాలి కాళోజీ మాత్రమే అని చెప్పవచ్చు.ఆంధ్ర జనసంఘం, ఆంధ్ర సారస్వత పరిషత్తు, ఆంధ్రమహాసభ, తెలంగాణ రచయితల సంఘం సంస్థల నిర్మాణలలో కాళోజి ప్రమేయం మెండుగా ఉంది.పి.వి.నరసింహారావు లాంటి ఎందరికో ఆయన సాహిత్యంల, రాజకీయాల్లో మార్గదర్శనం చేశారు.విశాలాంధ్ర సమస్యలు గమనించి ఆయన 1969ల ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కలిశారు.ఎవని వాడుక భాష వాడు రాయాలె. ఇట్ల రాస్తే అవతలోనికి తెలుస్తదా అని ముందర్నే మనమనుకునుడు, మనను మనం తక్కువ చేసుకున్నట్లె. ఈ బానిస భావన పోవాలె. నేనెన్నో సార్లు చెప్పిన. భాష రెండు తీర్లు – ఒకటి బడి పలుకుల భాష, రెండోది పలుకు బడుల భాష. పలుకు బడుల భాషగావాలె. తెలుగు బిడ్డవురోరి తెలుగు మాట్లాడుటకు-సంకోచ పడియెదవు సంగతేమిటిరా? అన్యభాషలు నేర్చి ఆంధ్రంబు రాదంచు-సకిలించు ఆంధ్రుడా! చావవేటికిరా .ఒక్క సిరాచుక్క లక్షల మెదళ్లకు కదలిక,పుటక నీది-చావు నీది-బతుకంతా దేశానిదీ ఇలాంటి ఎన్నో మాటలు చెప్పిన కాళోజీ జీవితాంతం తెలంగాన వాధి గా జీవించారు.వీరు నవంబరు 13,2002 న మరనించారు.వీరి జయంతి ని తెలంగాణ మాండలిక భాషా దినోత్సవం గా పాటిస్తారు..వీరి జీవిత చరిత్ర ని ప్రతి కవి,రచయిత అధ్యయనం చేయాలి.ప్రతీ ఏటా వీరి జయంతి సందర్భంగా అందచేసే కాళోజీ నారాయణరావు పురస్కారంను ఈ సారి ప్రముఖ కవి,రచయిత సిరి సిల్ల కి చెందిన నలిమెల భాస్కర్ కి అందచేయ నున్నారు. ప్రతి ఒక్కరూ వీరిని స్ఫూర్తి గా తీసుకుని రచనలు చేయాలి.ప్రశ్నించేతత్వం అలవాటు చేసుకొవాలి.అన్ని జిల్లాలలొ వీరి కాంస్య విగ్రహాలను ఏర్పాటు చేయాలి.హన్మకొండలో భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న కాళోజీ కళాక్షేత్రం కాళోజీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభం కానుంది.

**కామిడి సతీష్ రెడ్డీ. భూపాల్ పల్లి జిల్లా**
తెలంగాణ సామాజిక రచయితల
సంఘం రాష్ట్ర అధ్యక్షుడు 9848445134

# శతాధిక వసంతాల ఆంధ్ర పత్రిక దిన పత్రిక

శతాధిక వసంతాల ఆంధ్రపత్రిక 1908 సంవత్సరం సెప్టెంబర్ 9న, కీలక నామ సంవత్సరం భాద్రపద శుద్ధ చతుర్థి హిందువులకు పండుగ దినమైన వినాయక చవితి నాడు కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు నేతృత్వంలో ఆంధ్రపత్రికను వారపత్రికగా ప్రారంభించ బడింది. తొలి నాళ్ళలో బొంబాయి కేంద్రంగా తత్వవివేచక ముద్రాక్షర శాలలో ముద్రించడం జరిగింది.ఆంధ్ర పత్రిక తొలినాళ్ళలో వారపత్రికగా ప్రచురితమైంది. మద్రాసు నుంచి ఈ పత్రిక వెలువడేది. 1969లో విజయవాడ, ఢిల్లీలో దీని కార్యాలయాలు ప్రారంభ మయ్యాయి. తర్వాత హైదరాబాద్‌లోనూ కాలూ నింది.

స్వాతంత్ర్యోద్యమంలో కీలకపాత్ర వహించిన తెలుగు పత్రిక ఆంధ్ర పత్రికకు పత్రికా రంగంలో విశిష్ట స్థానం ఉంది. తెలుగులో మొట్టమొదటి వార్తాపత్రిక 1885లో వెలువడింది. ఆంధ్ర ప్రకాశిక అనే పత్రికను ఆవుల చినపార్థసారధి నాయుడు ప్రారంభించారు. తరవాత కాలంలో కృష్ణా పత్రిక (1901), స్వరాజ్య (1905), ఆంధ్ర ( వార) పత్రిక (1907), ఆంధ్ర (దిన) పత్రిక (1914), కాంగ్రెస్ 1921), జమీన్ రైతు (1930), వాహిని 1935), ఆంధ్రప్రభ 1938) ఇలా తెలుగులో పత్రికలు తెలుగు నాట ప్రారంభించ బడి ఆదరించ బడ్డాయి.

తెలుగు పంచాంగం ప్రకారం ఆనంద నామ సంవత్సరం చైత్ర శుద్ధ షష్ఠి నాడు ఆంధ్ర దిన పత్రిక పుట్టువు నొందింది.1814 ఏప్రిల్ 1వ తేదీన తెలుగు వారి అభిమాన దిన పత్రిక పురుడు పోసుకుంది. వాస్తవంగా 1908 సంవత్సరం సెప్టెంబరు 9 తేదీన, తెలుగు కాలమానంలో కీలక నామ సంవత్సరం భాద్రపద శుద్ధ చతుర్థి హిందువులకు పండుగ దినమైన వినాయక చవితి నాడు కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు ఆంధ్ర పత్రికను వారపత్రికగా ప్రారంభించారు.

1910 నుండి ఆంధ్రపత్రిక 'ఉగాది సంచిక'లను ప్రచురించడం మొదలు పెట్టింది. సంవత్సరాది సంచికలు ఎక్కువ పేజీలతో ప్రత్యేక వ్యాసాలు, ఇతర రచనలతో విలక్షణంగా ఎప్పటికీ దాచు కొనేవిగా ఉండేవి. మొదటి ఉగాది సంచికలో 248

**నేడు ఆంధ్రపత్రిక పత్రిక ప్రారంభ రోజు**

పేజీలు 126 చిత్రపటాలు ఉన్నాయి. కేవలం ముద్రణకే రెండు నెలలు పట్టేదట. అప్పటి ప్రసిద్ధ రచయితలు, పరిశోధకులు, కవులు రచనలు చేసేవారు. సంవత్సరం

> 1991లో పత్రిక నిలిచి పోయింది. తరువాత 1995లో పత్రికా ప్రారంభోత్సవానికి భారత ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు హాజరు కాగా, పత్రిక పున:ప్రస్థానం మొదలైంది. కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు ఆంధ్ర పత్రిక బ్రిటీష్ పాలనలో దేశం ఉన్న స్థితిలో, తెలుగువారిలో రాజకీయ చైతన్యం తీసుకు రావడానికి ఉపకరించింది.

మొత్తంలో జరిగిన రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక సంఘటనలను ఇందులో ప్రస్తావించే వారు. అయితే 1914 సంవత్సరంలో పత్రికను మద్రాసుకు తరలించారు. అదే సంవత్సరం ఆంధ్రపత్రిక దిన పత్రికగా ఏప్రిల్ 1 వ తేదీన ప్రచురణ ప్రారంభమైంది. కాశీనాథుని నాగేశ్వరరావు, గాడిచర్ల హరిసర్వోత్తమ రావు, సి. శేషగిరిరావు, శివలెంక శంభు ప్రసాద్ ఆంధ్ర పత్రికకు సంపాదక బాధ్యతలను నిర్వహించారు. హైదరాబాదు, విజయవాడలలో ఆంధ్రపత్రిక ఎడిషన్లు ప్రారంభ మయ్యాయి.

శివలెంక శంభుప్రసాద్ ఆంధ్ర పత్రిక దిన, వార పత్రికలకు, భారతికి సంపాదకులుగా ఉన్న కాలంలోనే కారణాంతరాల వల్ల మూత పడింది.

2017లో ఆంధ్రపత్రికను రేపల్లె నాగభూషణం అలియాస్ పాంచజన్య అనే సీనియర్ జర్నలిస్టు ఆధ్వర్యంలో నడిపించారు. దాదాపు ఏడాదిన్నర తర్వాత పాంచజన్య మరణించడంతో 1991లో పత్రిక నిలిచి పోయింది. తరువాత 1995లో పత్రికా ప్రారంభోత్సవానికి భారత ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు హాజరు కాగా, పత్రిక పున:ప్రస్థానం మొదలైంది. కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు ఆంధ్ర పత్రిక బ్రిటీష్ పాలనలో దేశం ఉన్న స్థితిలో, తెలుగువారిలో రాజకీయ చైతన్యం తీసుకు రావడానికి ఉపకరించింది. భారత జాతీయోద్యమాన్ని పత్రిక సూత్ర ప్రాయంగా సమర్థించడమే కాక, తొలినాళ్ళ నుంచీ గాంధేయ వాదానికి మద్దతుగా నిలిచింది. 1936 కాలంలో తెలుగునాట కమ్యూనిస్టులు పల్లెల్లోకి కమ్యూనిస్టు, సోషలిస్టు సాహిత్యం తీసుకు వెళ్ళినప్పుడు ముందు ఆ ఊరిలో ఆంధ్రపత్రిక తెప్పించే వారెవరనేది కనుక్కునేవారు. ఆంధ్రపత్రిక తెప్పించేవారు కనీసం రాజకీయ, సాంఘిక విషయాల పట్ల కొంత అవగాహన అయినా కలిగివుంటారన్నది వారి అంచనా. అప్పటి వరకూ తెలుగు పత్రికలన్నీ గ్రాంధిక





భాషలో ఉండగా, తెలుగు పత్రికా రంగ చరిత్ర 1941 నుంచి ఒక కొత్త పుంత తొక్కే దిశగా అడుగులు వేసింది. నార్ల వెంకటేశ్వరరావు ఆంధ్రప్రభ సంపాదకత్వాన్ని చేపట్టడం, గిడుగు రామమూర్తి వ్యావ హారిక భాషా ఉద్యమం, తాపీ ధర్మారావు వాడుక భాష వినియోగ ప్రయోగాలు ఊతం ఇవ్వగా, పత్రికా రచనలో ప్రజల భాషను ఒక పద్ధతిలో ప్రవేశపెట్టి, వాడుక భాషలోనే వార్తలను అందించే ఆధునిక సంప్రదాయానికి తెర లేచింది. ఒకనాడు సమాజ శ్రేయస్సే పత్రికల ప్రధాన లక్ష్యం ఉండేది. అందుకే ఆ నిబద్ధత కారణం గానే ఎక్కువ కాలం పత్రికలు మనగలిగాయి. ప్రస్తుతం యజమానుల వ్యాపార, రాజకీయ ప్రయోజ నాలకు సాధనాలుగా పత్రికలు ఉపయోగ పడు తున్నాయి. దీర్ఘకాలిక మను గడ, ప్రజాదరణ కోసం ఈ ధోరణి మాం

-
**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# హిమాలయ కొండలు భరతమాత సిగపై గొడుగులు!

**"హిమాలయ దినోత్సవం" సందర్భంగా)**



> **గంగా, ఇండస్, బ్రహ్మపుత్ర లాంటి జీవ నదుల పుట్టిల్లుగా హిమాలయ పర్వతాలు ప్రాణి కోటికి సేవలు అందిస్తున్నాయి. ఈ నదుల ద్వారా దక్షిణ ఆసియా దేశాల్లో తాగు, సాగు, హైడ్రో పవర్‌లకు నీటిని అందించడం చూస్తున్నాం. ఆసియా ప్రాంత వాతావరణ సానుకూల మార్పులకు ఊతం ఇస్తున్న హిమాలయాలను రక్షించుకోవడం తోనే మన ఆరోగ్యకర జీవనం సుసాధ్యమని తెలుసుకోవాలి.**

పర్వతాలు సహజ ప్రకృతి తావులు. కొండకోనలు అందాలు ఆరబోసే పర్యాటక స్థలాలు. హిమాలయాలు జీవవైవిధ్య నెలవులు. ప్రపంచంలోనే హిమవత్ పర్వతాలు అపార వృక్ష, జంతు సంపదలకు ఆవాసాలుగా పేరు తెచ్చుకున్నాయి. శీతల హిమాలయ మంచు పర్వతాలు వైవిధ్యత కలిగిన జీవావరణ వ్యవస్థలకు ఆవాసాలు. హిమాలయ పర్వత శ్రేణులు విలక్షణ వృక్ష జంతు సంపదలకు (ఫ్లోరా అండ్ ఫానా) సహజ గృహాలు. 2013లో కేదార్‌నాథ్ ప్రాంతంలో జరిగిన ప్రకృతి విలయ మారణహోమం ప్రభుత్వాలకు, ప్రజలకు మంచి గుణ పాఠంగా నిలుస్తున్నది. హిమాలయ పర్వతాల ప్రాధాన్యాన్ని, సాంస్కృతిక వారసత్వాన్ని, వాతావరణ మార్పు లను అడ్డుకోవడాన్ని, పర్వతాల, జీవవైవిధ్యతను కాపాడడాన్ని, పరి రక్షణ చర్యల అవసరాన్ని సామాన్య జనాలకు అవగాహన పరచడానికి ప్రతి ఏట 09 సెప్టెంబరున దేశవ్యాప్తంగా "హిమాలయ దినం లేదా హిమాలయ దివస్" పాటిం చుట 2010 నుంచి ఆనవాయితీగా మారింది. హిమాలయ పర్వత శ్రేణుల సమీపాన ఉన్న ఉత్తరాఖండ్ రాష్ట్రం ప్రత్యేకంగా హిమాలయ దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతోంది.

### హిమాలయ దినోత్సవ వేదికగా:

ప్రఖ్యాత పర్యావరణ పరిరక్షణ యోధుడు, చిప్కో ఉద్యమ (1970ల్లో 09 సెప్టెంబర్‌న ప్రారంభమైన) నేత సుందర్‌లాల్ బహుగుణ 2010లో ప్రారంభించిన హిమాలయ దివస్ ఆనవాయితీని ప్రారంభించారు. పర్వ తాలతో పర్యావరణానికి ఉన్న అనుబం ధాన్ని ప్రజలకు తెలియపర చడంతో పాటు పర్యావరణ పరిరక్షణ మార్గా లను వివరించడానికి ఈ వేదికను వినియోగిస్తున్నారు. 2014 నుంచి ఉత్తరాఖండ్ రాష్ట్ర ప్రభుత్వం అధికా రికంగా పాటించుట కొనసాగు తోంది. పర్వత ప్రాంతాలతో అనుబంధాన్ని పెనవేసుకున్న గ్రామీణ గిరిపుత్రులు, ముఖ్యంగా గిరిజన మహిళలు చెట్లను నరకవద్దంటూ వృక్షాలను తమ కుటుంబ సభ్యులుగా భావించి ఆలింగనం చేసుకోవడంతో చిప్కో ఉద్యమం వేగం పుంజుకుంది. హిమాలయ దినం వేదికగా పర్యావరణ నిపుణులు, పరిరక్షణ కార్యకర్తలు, పాలసీ తయారు చేసే సంఘాలు, విద్యావేత్తలు పలు వేదికల మాద్యమంగా కార్యశాలలు, సెమినార్లు, సమావేశాలు, సంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమా లు, ఎగ్జిబిషన్లు, ఫేయిర్స్ లాంటివి ఏర్పాటు చేస్తూ హిమాలయ పర్వతాలను కాపాడుకోవలసిన అవసరాన్ని ఏకరువు పెడుతున్నారు. హిమాలయ దినం ప్రాధాన్యాన్ని గుర్తించిన అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ సంఘాలు కూడా ఈ ఉద్యమానికి తోడు నిలవడం ముదావహంగా ఉన్నది.

### వాటర్ టవర్స్ ఆఫ్ ఇండియా - హిమాలయ పర్వతాలు:

హిమాలయ పర్వతాలు ఆసియా ఖండంలోనే అపూర్వ నీటి వనరులుగా (వాటర్ టవర్స్ ఆఫ్ ఇండియా) నిలుస్తున్నాయి. గంగా, ఇండస్, బ్రహ్మపుత్ర లాంటి జీవ నదుల పుట్టిల్లుగా హిమాలయ పర్వతాలు ప్రాణి కోటికి సేవలు అందిస్తున్నాయి. ఈ నదుల ద్వారా దక్షిణ ఆసియా దేశాల్లో తాగు, సాగు, హైడ్రో పవర్‌లకు నీటిని అందించడం చూస్తున్నాం. ఆసియా ప్రాంత వాతావరణ సానుకూల మార్పులకు ఊతం ఇస్తున్న హిమాలయాలను రక్షించుకోవడం తోనే మన ఆరోగ్యకర జీవనం సుసాధ్యమని తెలుసుకోవాలి. రుతుపవనాల రాక, వాతావరణ మార్పులు, వర్ష రాక, గ్లేసియర్ల సమతుల్యత, ఉష్ణోగ్రత మార్పులు లాంటి అంశాలను హిమాలయాలు నియంత్రించడం అనాదిగా కొనసాగు తున్నది. సాంస్కృతిక, ఆధ్యాత్మిక కేంద్రాలుగా (దేవాలయాలు, రుషుల ఆవాసాలు, పర్యాటక కేంద్రాలు) హిమాలయ పర్వతాలు పేరొందాయి.

### హిమాలయ పర్వతాలకు జరుగుతున్న నష్టాలు:

భూతాపం పెరగడంతో హరిత సంపద పలుచబడడం, జీవవైవిధ్యానికి నష్టం కలగడం, హరిత సంపదకు చీడపీడల సమస్యలు రావడం జరుగుతున్నది. స్వార్థ బుద్ధితో విచక్షణారహిత అడవుల నరికివేత, వ్యవసాయం కోసం వృక్ష సంపదను నరికి వేయడం ఫలితంగా నేల కోత, వ్యవసాయ దిగుబడులు తగ్గడం, నదీ జలాల కాలుష్యం, కొండచరియలు విరిగిపడడం, జల జీవుల మనుగడ ప్రశ్నార్థకంగా మారడం లాంటి తీవ్ర ప్రభావాలను గమనిస్తున్నాం. మానవులకు, పర్వత వన్య ప్రాణులకు మధ్య సంఘర్షణలు అనాదిగా కొనసాగుతున్నాయి. పర్వత శ్రేణుల్లో స్వేచ్ఛగా మనుగడ సాధించే ఏనుగులు, చిరుతలు, అడవి పందులు లాంటి జంతువుల పరిరక్షణ ప్రశ్నార్థకంగా మారుతు న్నది.

### హిమాలయాలను కాపాడుకునే మార్గాలు:

పర్వత ప్రాంత జీవజాతులను కాపాడడం, గిరిజనులకు ప్రత్యామ్నాయాలను చూపుతూ అడవుల నరికివేతను కట్టడి చేయడం ప్రభుత్వ పౌర సమాజ చొరవతో నిరంతరం కొనసాగాలి. స్థానిక పౌర సమాజాన్ని శక్తివంతం చేయడం, ఎకో-టూరిజమ్‌ను ప్రోత్సహించడం, పర్యావరణ పరిరక్షణ మార్గాలు ప్రచారం చేయడం, గిరిపుత్రుల విలక్షణ సంస్కృతిని కాపాడడం, సుస్థిర జీవనోపాధులను చూపడం, మొక్కలు నాటడం, పర్వత ప్రాంతాలను శుద్ధిచేయడం లాంటి చర్యలు సత్వర అవసరాలని భావిం చాలి. పర్వత ప్రాంతాల అడవులు/ జీవకోటి పరిరక్షణకు ప్రభుత్వాలు సరైనచట్టాలు చేయడంతో పాటు సరిగ్గా అమలయ్యే విధంగా పాలసీలు చేయాలి. పర్వత ప్రాంతాల్లో నీటి సంరక్షణ, జల కాలుష్య నివారణ చర్యలను చేపట్టాలి. పర్వత ప్రాంతాల జీవ వ్యవస్థలను పూర్తిగా అర్థం చేసుకోవడానికి తగు పరిశోధనలు, పర్యావరణ విద్యను అందుబాటులోకి తేవడం కూడా పెద్ద ఎత్తున జరగాల్సి ఉంది. నేడు దేశవ్యాప్తంగా నిర్వహి స్తున్న 14వ హిమాలయ దినోత్సవాల్లో పౌర సమాజం స్వచ్ఛందంగా పాల్గొని, ఇప్పటికైన పర్వతాలను కాపాడుకోవ డానికి తగు జాగ్రత్తలను తీసుకోవడానికి ముందుకు రావాలి, ఆరోగ్యకర మానవ మనుగడకు పునాదులు వేసుకోవాలి.

**- డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# తెలుగు భాష గొప్పతనం

తెలుగు అంటే ఒక వెలుగు
అమ్మ భాష తెలుగుభాష
కమ్మనైన భాష తెలుగు
అమ్మ నేర్పిన అమ్మ భాష తెలుగు!!!



తీయనైన భాష తెలుగు భాష
అమ్మ ఒడిలోన పలికే తెలుగు భాష
తెలుగు భాష పాటల ఊట
సకల కళలకు పూదోట తెలుగు భాష!!!

నలుగురు మెచ్చే నా తెలుగు భాష
బహు చక్కనైన నా తెలుగు భాష
అందరినీ ఒక్కటి చేసే నా తెలుగు భాష
ఆత్మగండ్ల భాష నా తెలుగు!!!


స్వచ్ఛమైన తెలుగు భాష
అందమైన మన తెలుగు భాష
సంస్కృతి సాంప్రదాయాలకు నిలయం తెలుగు భాష
అందమైన ప్రపంచంలో అందమైన భాష తెలుగు!!!

అమృతం లాంటి అమ్మ భాష తెలుగు
ఆనందాన్ని ఇచ్చే తెలుగు భాష
ఆత్మ బంధువు లాంటి భాష తెలుగు
వెన్నెల లాంటి వెలుగునిచ్చే తెలుగు భాష
అవని లో అమ్మ భాష గొప్పది!!!

**దేవులపల్లి రమేశ్,**
**నంగునూర్, సిద్దిపేటజిల్లా**
**9963701294.**

# ఆత్మవిశ్వాసం శక్తిని నింపే ఆయుధం

జీవితం దాని ప్రయాణం ఎన్నో పోరాటాలకు నిలయం
పోరాటం చేయడమే నీకు ఉన్న ఏకైక మార్గం మధ్యలో
వదిలివేయడం నీ తరం కాదని మరువకు ఏ నిమిషం.
అవమానాలకు గురి చేసే మనుషులకు అందకుండా
ఎదగడం కోసం ప్రతినిత్యం చేయి ఓ గట్టి ప్రయత్నం.
అవరోధాలు ఎదురైనా వాటి అంతు చూసే
ఆత్మవిశ్వాసం నీలో శక్తిని నింపే ఆయుధం.
నీ ముందు పొగడ్తలతో ముంచెత్తి తెరవెనుక దిగజార్చే
వ్యక్తిత్వాలా భరతం పట్టే కార్యచరణ నీ సైన్యం.
బతుకు పోరు లో నిన్ను వేలెత్తి చూపే వారే చేతులెత్తి
దండం పెట్టేలా సాగాలి నీ గెలుపు ప్రయాణం.
అపజయాలనుండి ప్రతినిత్యం నేర్చుకోవాలి ఓ కొత్త
గుణపాఠం అది నీ విజయానికి అవుతుంది ఆరో
ప్రాణం.
ఎన్ని వేల నిందలు నీకు పరిచయమైన వాటిని
పట్టించుకోకుండా లక్ష్యం వైపు పరిగెత్తడం కావాలి
తథ్యం.
అసహనానికి గురి చేసే ఆలోచనలు నిన్ను వెంబడించిన
ఆత్మస్థైర్యం బలంగా మార్చుకోవడమే
నీకుఉన్నం వరం.
నీకున్న అవసరాలను అవకాశలుగా మార్చుకునే నీ
ప్రతి ప్రయత్నం దరి చేరాలి నిర్ణయించుకున్న మార్గం.
నీ గురించి చెడుగా మాట్లాడే నోళ్లే నీకు సాటి ఎవరు
రారని కథలుగా చెప్పే రోజులకు శ్రీకారం చుట్టేలా
ఉండాలి జీవితం.
నిరాశకు గురి చేసే పరిస్థితులు నీ ముందు నిలిచిన
ఉత్సాహాన్ని కోల్పోకుండా ఉండాలని గొప్పతనం.
నీకోసం నువ్వు బ్రతుకుతూ పదిమంది బతుకులకు
భరోసాయ్యేలా ఉండే ఆలోచన శిఖరం ఎప్పుడూ నిన్ను
గొప్ప స్థాయిలో నిలబెడుతుందని మరువకు నేస్తం.



**- వంశీకృష్ణ గౌడ్.బండి**
**రంగయ్యపల్లి, రేగొండ**
**జయశంకర్ భూపాలపల్లి**
**9550837962**

## నష్టపోయిన ప్రతి ఎకరాకు నష్టపరిహారం ఇవ్వాలి

- సిపిఎం డిమాండ్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 8 నినాదం న్యూస్:**
వర్షాలకు నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరాకు పరిహారం ఇవ్వాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో సిపిఎం కార్యాలయంలో జిల్లా కమిటీ నాయకులు జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలోని 20మండలాల్లో అధిక వర్షాలకు రోడ్స్, పంటలు మక్కలు, పత్తి ,మినుములు, పెసరు కూరగాయలు బాగా దెబ్బతిన్నాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి సంబంధిత అధికారులు, కలెక్టర్ గ్రామాలు పర్యటనలు చేసి పంటలకు కూలిపోయిన ఇండ్లకు నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు. అలాగే నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 20000 చొప్పున పరిహారం ఇవ్వలనీ, వర్షాలకు పడైన ప్రతి రోడ్డు బాగు చేయాలని, చెరువులు కుంటలు కట్టలు, గ్రాలలో పట్టణలో విద్యుత్తు స్తంభాలు లైట్స్ వేయాలని కాలువలు గుంతలు మరమ్మతులు చెయ్యాలన్నారు. గ్రామాల కు బస్సు సౌకర్యాలు కల్పించాలని భారత కమ్యునిస్టు పార్టీ మార్క్సిస్టు వికారాబాద్ జిల్లా కమిటీగా ప్రభుత్వానికి కోరుతున్నాము. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సతీష్, శ్రీనివాస్, అగ్బర్, ముత్యం పాల్గొన్నారు.

## బ్రిడ్జిపై ప్రమాదకంగా గుంతలు పూడ్చండి

- బిజెపి యువ నాయకులు అనిల్ యాదవ్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 8 నినాదం న్యూస్:**



వికారాబాద్ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ ప్రధాన రోడ్డు మార్గంలో ఉన్న రైల్వే బ్రిడ్జిపై వర్షాల కారణంగా గుంతలు ఏర్పడ్డాయని మున్సిపల్ అధికార యంత్రాంగం వెంటనే స్పందించి గుంతలను పూడ్చాలని బిజెపి యువ నాయకులు అనిల్ యాదవ్ అన్నారు, వికారాబాద్ కేంద్రం నుండి కలెక్టర్ కార్యాలయంకు రోజు అధికారులు ప్రజాప్రతినిధులు రోడ్డు కుండా పదుల మార్లు ప్రయాణిస్తున్నప్పటికీ చూసి చూడనట్టుగా కనీసం గుంతలు కూడా పూడ్చలేని స్థితిలో ప్రమాదాలకు సూచిక కేం ద్రంగా వికారాబాద్ రైల్వే బ్రిడ్జిని మార్చారని, అటుగా తరచూ వెళ్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు దయదలచి ప్రయాణికులకు ఇబ్బంది కరంగా బ్రిడ్జి పై గుంతలు పూడ్చాలని, అదేవిధంగా పట్టణంలో రోడ్లపై ఉన్న గుంతలను కూడా పూడ్చాలని లేనిపక్షంలో బీజేవైఎం, బిజెపి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## సమస్యలను పరిష్కరించకుండా పర్యటనలు ఎందుకు ?

సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్)**



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం సర్కిల్ పరిధిలోని జగతగిరిగుట్ట, గాజులరామరం డివిజన్లోని అనేక ప్రాంతాల్లో వర్షాల వల్ల రోడ్లు గుంతల మయంగా మారి పెద్ద పెద్ద ప్రమాదకర మడుగులుగా ఏర్పడ్డ పాలకులు అధికారులు పట్టించుకోకపోవడం వారి నిర్లక్ష్య ధోరణికి నిదర్శనమని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగా గాజులరామారం డివిజన్ దేవేంద్రనగర్ అనుకోని ఉన్న చెరువులు, కుంటలు పూడ్చడం వల్ల నీళ్లు రోడ్లపై వరదలా ప్రావిహిస్తుంటే అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. వరద నీటితో ఇబ్బంది పడుతున్న స్థానిక ప్రజలు విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువచ్చిన ప్రయోజనం ఏమీ లేదన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకొని మునిసిపల్ కమిషనర్ మల్లారెడ్డి పర్యటించి పరిష్కరిస్తామని చెప్పడమే కానీ సమస్యను పరిష్కరించడం లేదని కేవలం పర్యటనలకే పరిమితం తప్ప ప్రజలకు ఉపయోగం ఏమిటని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ పత్రిక ప్రకటనలో ప్రశ్నించారు. ఇప్పటికైనా డివిజన్ పరిధిలోని కబ్జాలకు గురయిన పరికి చెరువు,గంధం చెరువు,గొలుసు కట్టు వాగులు లలో వెలసిన అక్రమ నిర్మాణాలను కూల్చేసి అనకట్టలు కట్టిస్తే కొంతవరకైనా సమస్య పరిష్కారం అందుతుందని ఆయన అధికారులను కోరారు.

## కుక్కల బెడద నుండి ప్రజలను రక్షించాలి

- బిఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 8 నినాదం న్యూస్:**
వికారాబాద్ జిల్లా కేంద్రంలో కుక్కల బెడద నుంచి ప్రజలను రక్షించాలని బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం నాడు ధర్నా చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా తాను ఎన్నో మార్లు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన గాని ఎటువంటి చర్యలు తీసుకున్నందున నేడు ధర్నా చేయాల్సి వచ్చిందని అన్నారు. తక్షణమే ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ దీని పట్ల పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దేవదాసు, సురేష్ గౌడ్, సత్యం, విజేందర్, తిరుపతి, సురేందర్ రెడ్డి, సూర్య గౌడ్, నరసింహులు, మల్లేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య ఆటోమొబైల్స్ బైక్ షోరూం ప్రారంభం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 8 నినాదం న్యూస్:**
వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్తగడిలో మాజీ కౌన్సిలర్ రమేష్ కుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన సూర్య ఆటోమొబైల్స్ బైక్ షోరూం వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బైక్ షోరూం యజమాని, మాజీ కౌన్సిలర్ రమేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ బైండ్ల విజయ్ కుమార్, వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, స్థానిక కౌన్సిలర్లు ప్రభాకర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, అడ్వకేట్ శంకర్, వెంకట్ రత్నం, ప్రమోద్, తిమ్మని శంకర్, దోమ నర్సింహారెడ్డి పాల్గొన్నారు.




# సున్నం చెరువులో హైడ్రా దెబ్బ !

### బోరుమన్న బాధితులు

**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్) ప్రతినిధి**



మాదాపూర్ డివిజన్ పరిధిలో గల సున్నం చెరువులో హైడ్రా ఆధ్వర్యంలో అక్రమ కట్టడాలు కూల్చివేత.. హైడ్రా దూకుడు బ్రేకుల్లేని బండిలా దూసుకుపోతోంది. చెరువులు ఆక్రమణ జరిగింది అని భావిస్తే.. కూల్చేయాలి. ఇదీ ప్రస్తుతం హైడ్రా లెక్క, సున్నం చెరువు ఒకప్పుడు 26 ఎకరాలు ఇప్పుడు 5 ఎకరాలు. దీనిపై హైడ్రా కన్ను పడింది. ఆక్రమణలే లక్ష్యంగా అక్రమ కట్టడాలను కూల్చేస్తున్న హైడ్రా తాజాగా ఇక్కడ కూడా ప్రతాపం చూపింది. నిన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించిన తర్వాత రోజే కూల్చివేతలు మొదలయ్యాయి. సున్నం చెరువును ఆక్రమించి ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన భారీ భవనంతోపాటు, రేకుల షెడ్డులను కూల్చేశారు. అయితే కూల్చివేత సమయంలో సున్నం చెరువు వద్ద హైడ్రామా నెలకొంది. తాము కొనుగోలు చేసిన తరువాత మాత్రమే భవనం నిర్మించామని, ఎందుకు కూల్చేస్తున్నారంటూ బాధితులు బోరున విలపించారు. హైడ్రా బుల్డోజర్‌ను అడ్డుకునే ప్రయత్నం చేసారు.

**26 ఎకరాలకు ఆరు ఎకరాలు మిగిలింది.**
బోరబండలోని సున్నం చెరువు 26 ఎకరాల విస్తీర్ణంలో సర్వే నెంబర్ 12,13,14,16 లో విస్తరించి ఉంది. ఇందులో ఎఫ్ఎల్ పరిధిలో పదిహేను ఇకరాల ఇరవై గుంటలు ఉంది. మిగతా 11 ఎకరాలు బఫర్ జోన్ పరిధిలో ఉంది. నిబంధనల ప్రకారం 26 ఏకరాల చెరువు విస్తీర్ణంలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదు. తాత్కాలికంగా లేదా శాశ్వతంగా ఎటువంటి నిర్మాణాలు చేపట్టినా అవి చట్టవిరుద్ధం. ఏ సమయంలోనైనా కూల్చివేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. ఈ విషయం తెలిసినా కొందరు చెరువును ఇష్టానుసారం ఆక్రమించేశారు. ఎంతలా అంటే ప్రస్తుతం సున్నపు చెరువు విస్తీర్ణం పట్టుమని ఆరు ఎకరాలు కూడా లేని పరిస్దితి. ఇరవై ఎకరాల చెరువు స్థలం కబ్జాజరిగిందనే ఆరోపణల నేపథ్యంలో హైడ్రా యాక్షన్ మొదలుపెట్టింది. సున్నపు చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణంలో ఉన్న జీ ప్లస్ ఫోర్ భవనం కూల్చివేత సమయంలో ఉద్రిక్తత నెలకొంది. భవనం యజమానులు నాగేందర్, రాధా ఇద్దరు కూల్చివేతలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. మా భవనం నిర్మాణానికి అన్ని అనుమతులు ఉన్నాయి. స్థలం కూడా కొనుగోలు చేసిన తరువాతనే భవనం నిర్మించాము అంటూ బోరున విలపించారు. నాగేందర్ బుల్డోజర్లకు అడ్డుగా వెళ్లడంతో బలవంతంగా చేతులపై ఎత్తుకుంటూ కూల్చివేత ప్రాంతం నుంచి పంపించివేశారు పోలీసులు. రాధ ఒక్కసారిగా ఏడుస్తూ ఇదేం అన్యాయం అంటూ లబోదిబో మంటూ హైడ్రా తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసారు. సర్వే చేయలేదు, కనీసం నోటీసులు కూడా ఇవ్వలేదు. మేము ఇప్పటికే కోర్టుకు వెళ్లాం.. అక్రమం అయితే కూల్చేయొచ్చు. కానీ ఇలా దారుణంగా, దౌర్జన్యంగా కూల్చేస్తారా అంటూ హైడ్రా తీరుపై మండిపడ్డారు. కూల్చివేతలను అడ్డుకునే ప్రయత్నం చేసిన రాధను సైతం బలవంతంగా అక్కడినుండి పంపించివేశారు పోలీసులు. ఇలా జరిగిన కొద్దిక్షణాల్లో అక్కడే ఉన్న రేకులు షెడ్లలో నివసించే జనం ఒక్కసారిగా రోడ్డెక్కారు. మా ఇళ్లు కూల్చేస్తున్నారంటూ ఆగ్రహంతో ఊగిపోయారు. ఇద్దరు మహిళలు, ఓ వ్యక్తి ఒంటిపై కిరోసిన్ పోసుకున్నారు అయినా పోలీసులు వారిని చెదరగొట్టారు.

# వర్షాల వల్ల దెబ్బతిన్న వివరాల నివేదిక ఇవ్వాలి

### సెర్ఫ్ సీఈఓ, జిల్లా ప్రత్యేక అధికారి దివ్య దేవరాజన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 8 నినాదం న్యూస్:**



వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి నష్టపోయిన రైతుల వివరాల నివేదికలను సమర్పించాలని సెర్ఫ్ సీఈఓ దివ్య దేవరాజన్ ఆదేశించారు. ఆదివారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో వర్షాల వల్ల జరిగిన నష్టాలపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి సెర్ఫ్ సీఈఓ దివ్య దేవరాజన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలు ఏ ఒక్కరు కూడా నష్టాల వివరాలను నమోదు చేయలేదు అనే ఫిర్యాదులు రాకుండా అధికారులు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆమె అన్నారు. వర్షాల కారణంగా కూలిపోయిన ఇండ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్వాడీ భవనాలతో పాటు పశు సంపద నష్టాలను కూడా సమర్పించాలని వారు సూచించారు. దెబ్బతిన్న రహదారుల వివరాలను కూడా పంచాయతి రాజ్, ఆర్ అండ్ బి ఇంజనీర్లు నివేదికలు తయారు చేయాలని ఆమె తెలిపారు. వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులు పంట నష్టాల నివేదికలు సమర్పించాలని ఆమె తెలిపారు. జిల్లాలోని చెరువులు, కుంటల వివరాలను ఇరిగేషన్ అధికారులు అడిగి తెలుసుకున్నారు. సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణాలకు భూములను కేటాయించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్‌కు సూచించారు. సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, వికారాబాద్ ఆర్డిఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ముందుగా సెర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్ కు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్ జిల్లా అధికారులు మొక్కల కుండీలతో సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వికారాబాద్ మండలం ఎర్రవల్లి గ్రామంలోని పంట నష్టాలను అధికారులతో కలిసి సెర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్ పరిశీలించారు. పంట నష్టంపై తెలుసుకోవడానికి అధికారులు గ్రామాల్లోకి వస్తున్నారా అని ఆమె రైతులను అడిగి తెలుసుకోగా, అధికారులు పొలాల వద్దకు వచ్చి తెలుసుకుంటున్నారని ఆమెకు తెలిపారు.

# డంపింగ్ యార్డ్‌ను తక్షణమే తరలించాలి


- డంపింగ్ యార్డ్ (జాక్) ప్రతినిధులు డిమాండ్

**జవహర్ నగర్, సెప్టెంబర్ 8, నినాదం న్యూస్**
జవహర్ నగర్ రాంకీ చెత్త డంపింగ్ యార్డ్ తో ప్రజల ప్రాణాలకు అత్యంత ప్రమాదం పొంచి ఉందని డంపింగ్ యార్డ్ (జాక్) ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ సి.ఎన్ రఘు ప్రసాద్ (శానిటేషన్ అండ్ ట్రాన్స్పోర్ట్)ని కలిసి జవహర్ నగర్ డంప్‌యార్డ్‌ను మార్చాలని వినతి పత్రాన్ని అందజేశారు.



గత పదిహేను సంవత్సరాలుగా జవహర్ నగర్, దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో నివసిస్తున్న ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారనీ, వివరాలతో కూడిన ఎన్జిటీ ఆర్డర్స్‌ని బుక్‌లెట్‌ను అందజేశారు. పిసిబి, సిపిసిబి నిర్లక్ష్యాన్ని విశదీకరించారు. అనంతరం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ సి. ఎన్. రఘుప్రసాద్ స్పందించి త్వరలోనే డంపింగ్ యార్డ్‌ని సందర్శించి డంపింగ్ యార్డు వల్ల పరిసరాలలో ఉన్న చెరువులు, కాలువలు, భూగర్భజలాల కలుషితం గురించి పరిశీలన చేసి త్వరలోనే దీనిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.శంకర్ నారాయణన్, తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి రంగుల శంకర్ నేత, దమ్మాయిగూడ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి, శ్రీధర్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ దృక్పథంతో ఉండాలి : జెవివి




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 8 నినాదం న్యూస్:**
మూఢ నమ్మకాలను వదిలి శాస్త్రీయ దృక్పథంతో ఉండాలని జనవిజ్ఞాన వేదిక నేతలు అన్నారు. ఆదివారం నాడు జనవిజ్ఞాన వేదిక వికారాబాద్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం వికారాబాద్ పట్టణంలోని యూనిక్ హైస్కూల్ నందు రత్నం అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణ పాల్గొన్నారు. పర్యావరణ వేత్త, రిటైర్డ్ డిగ్రీ కాలేజీ లెక్చరర్ అయిన ముత్తిరెడ్డి, స్థానిక డిగ్రీ కళాశాల తెలుగు లెక్చరర్ డాక్టర్ నారాయణ రావు, యువ అడ్వకేట్ లు విద్యార్థులు కొంతమంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో మూఢనమ్మకాల బారిన ప్రజలు పడకుండా కాపాడ్డానికి జనవిజ్ఞానదిక జిల్లా కమిటీ ఎల్లవేళలా మెలకువ గా ఉండాలని, అవగాహన పెంచే దానికోసం కార్యక్రమాలు తీసుకోవాలని అన్నారు. మూఢనమ్మకాల వ్యతిరేక చట్టం తెలంగాణ రాష్ట్రంలో రావాలని అందుకోసం విశేషమైన కృషి చేస్తున్నదని దీనికి శాసనసభ్యులు అసెంబ్లీలో చట్టాన్ని తీసుకు రావలసినటువంటి అవసరాన్ని వారి దృష్టికి తీసుకొస్తామని చెప్పారు. అందరిలో శాస్త్రీయ దృక్పథం పెరగడం వల్ల మూఢనమ్మకాలు తొలగిపోతాయి అన్నారు. ముత్తి రెడ్డి మాట్లాడుతూ మానవుడు ప్రకృతి విరుద్ధంగా ఏ పనులు చేయలేదని అలా చేసినట్లయితే ప్రకృతి విలయతాండవం చేస్తుందని, ప్రస్తుతం వస్తున్నటువంటి వరదలు దానికి ఒక మంచి ఉదాహరణ అని అన్నారు. రైతులు అనాదిగా ప్రకృతిని తమ నిశిత పరిశీలన ద్వారా గమనించి, వ్యవసాయంలో అనేక పద్ధతులను అమలు చేస్తున్నారని, ఉదాహరణకు ధాన్యం తూర్పార బట్టటం,బోనం కుండలోని అన్నాన్ని ఆముదం చేనులో చల్లి తద్వారా కాకులను రప్పించి, పురుగులను ఏరివేయటం చేసేవారు. వీటన్నిటిలో ఉన్న శాస్త్రీయత వాళ్లకు తెలియదు అయినా వారి అనుభవం వల్ల ఇలాంటి పద్ధతు లలో వ్యవసాయం చేశారని అన్నారు. డిగ్రీ కళాశాల లెక్చరర్ డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ పాఠశాలల్లో కళాశాలలో విద్యార్థులకు పాఠ్యాంశాలు శాస్త్రీయ దృక్పథం పెంచే విధంగా చాలామంది ఉపాధ్యాయులు బోధించడం లేదు ఆచరణలో విద్యార్థులు మూఢనమ్మకాల వైపు పోయే విధంగా ఉంటున్నాయి ఈ విధానం కొనసాగడం వల్ల సమాజం మూఢనమ్మకాల వైపు ప్రయాణిస్తూ ఉందన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా వికారాబాద్ జిల్లా మనవిజ్ఞాన వేదిక కన్వీనింగ్ కమిటీ ఏర్పాటు అయింది కన్వీనర్‌గా యాదగిరి అడ్వకేట్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. కో కన్వీనర్లుగా అబ్దుల్ కవి, రత్నం, పుష్పలత ఎంపిక కావడం జరిగింది. ఈ కమిటీకి సలహాలు సూచనలు ఇచ్చేందుకు గాను గౌరవ సలహాదారులుగా ముత్తిరెడ్డి, డాక్టర్ నారాయణరావు ఉన్నారు. పదిమంది కార్యకర్తలతో నూతన కమిటీ ఏర్పాటైంది.

## టీపీసీసీ అధ్యక్షులును కలిసిన కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్)**



తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా నియమించబడును బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సారథ్యం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు.

# వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి




### ప్రత్యేక వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ డిక్లేర్ చేయాలి రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం నేతల నిర్ణయం

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్)**
తెలంగాణ వడ్డెర సంక్షేమ సంఘం బాబాయ్ సభ్యులు ఆదివారం గ్రేటర్ హైదరాబాద్ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర నేతలు ప్రభుత్వానికి పలు విజ్ఞప్తులను చేయుటకు నిర్ణయించారు. అందులో భాగంగా ముఖ్యంగా వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి. వడ్డెర కార్పొరేషన్ చైర్మన్‌ను నియమించి రూ.500 కోట్లు నిధులు విడుదల చేయాలని, ప్రమాదవశాత్తు మరణిస్తున్న వడ్డెర కార్మికులకు రూ.25 లక్షల ఎక్స్ గ్రేసియా అందివ్వాలనే నిర్ణయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. వడ్డెరలు ఆర్థికంగా, సామాజికంగా రాజకీయంగా ఎదుటకు సమన్వయంతో ముందుకు సాగుతామని అందుకు రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు సహకరించాలని కోరారు. గ్రేటర్ హైదరాబాద్ వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా దండవుల రామస్వామి నియామకం గ్రేటర్ హైదరాబాద్ వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షునిగా తెలంగాణ ఉద్యమకారుడు దండుగుల స్వామిని రాష్ట్ర సంక్షేమ సంఘం నేతలు ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ వడ్డెర సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రామస్వామి మాట్లాడుతూ తనపై నమ్మకంతో గ్రేటర్ అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర నేతలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. వడ్డెర కులస్తుల అభ్యున్నతి కోసం నిరంతరము కృషి చేస్తానని అందుకు గ్రేటర్ అధ్యక్షుడిగా నియమించబడడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని వివరించారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, గౌరవాధ్యక్షులు ముదంగుల గడయ్య, రాష్ట్ర యువత అధ్యక్షులు కోమ్మరాజుల శేఖర్, కార్యదర్శి రమేష్, రామకృష్ణ, శ్రీనివాస్, నవీన్, వెంకటేష్, అఖిల్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.





# చిత్రం భళారే.. !



**కొడంగల్ సెప్టెంబర్ 8( నినాదం న్యూస్)**
కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండల పరిధిలోని యాంకి గ్రామానికి చెందిన డాక్టర్.సున్నపు అశోక్ సూక్ష్మ చిత్రకళలో సిద్ధ హస్తుడు. ఆదివారం రోజు తెలంగాణ భాష దినోత్సవం పురస్కరించుకొని తన జేబులో గల కలం తో కవి కాళోజీ బొమ్మని గీసి ఆ సాహిత్య సత్పురుషుడిపై తన కళాఅభిమానాన్ని ప్రత్యేకంగా చాటుకున్నరు. మన తెలంగాణ భాషను యాసలోని మాధుర్యాన్ని రచనలతో ఎలుగెత్తి చాటిన ప్రజా కవి... స్వరాష్ట్ర ఉద్యమానికి తన రచనలతో స్ఫూర్తిని నింపిన తెలంగాణ సంస్కృతిక సౌరభం.. తెలంగాణ మండలికానికి నిలువెత్తు నిదర్శనం.. ప్రజా కవి,తెలంగాణ ఉద్యమకారుడు, నిజాం నిరంకుశత్వాన్ని ప్రశ్నించిన గొంతుక, ప్రజా చైతన్య మూర్తి ,పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు గారి 110 వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడి యాదిలో తన జేబులో గల కాలం తో కవి కాళోజీ చిత్రాన్ని గీసి తన చిత్రలేఖనంతో ఘన నివాళులు అర్పించాడు. ఈ సందర్భంగాఅశోక్ గీసిన చిత్రాన్ని చూసిన పలువురు అభినందించారు. తన చిత్ర సందేశం తో రాష్ట్ర ప్రజలందరికీ అశోక్ తెలంగాణ భాష దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## టీపీసీసీ అధ్యక్షులును కలిసిన పట్నం సునీతా మహేందర్రెడ్డి, హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్)**
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన బి.మహేష్ కుమార్ గౌడ్ (ఎం.ఎల్.సి)ని మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలు కప్పి, పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, దమ్ముని శ్రవణ్ కుమార్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, నర్సింగ్ రావు, నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షుడి నియామకం హర్షణీయం

- మన్నెబస్వరాజ యాదవ్

**కొడంగల్ సెప్టెంబర్8( నినాదం న్యూస్)**



నూతన పిసిసి అధ్యక్షుడుగా మహేష్ కుమార్ గౌడ్ నియామకం హర్షించదగ్గ విషయమని జాతీయ బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మన్నెబస్వరాజ యాదవ్ అన్నారు. ఈసందర్భంగా కొడంగల్‌లో విలేకరులతో మాట్లాడుతూ బిసి సామాజిక వర్గానికి పిసిసి రావడం పట్ల సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో బల్ల యాదగిరి పటేల్ పాల్గొన్నారు.

## చత్రపతి యువసేన ఆధ్వర్యంలో అన్నదానం



**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్8( నినాదం న్యూస్)**
నర్సాపూర్ పట్టణంలోని బస్టాండ్ మెయిన్ రోడ్డు వద్ద శ్రీ వినాయక నవరాత్రులు పురస్కరించుకొని ఛత్రపతి యువసేన ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గణనాధుని దర్శించుకొని పూజా కార్యక్రమంలో పాల్గొని అనంతరం శ్రీ ఛత్రపతి యువసేన వారు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న లినర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్ గౌడ్, నాయకులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ రాజు యాదవ్ విష్ణు ఏజెన్సీ వెంకటేష్ బ్రదర్స్ నరేందర్ వేణు శ్రీకాంత్ ఆరెట్ల విజయ్ అంజి గౌడ్ అరవింద్ గౌడ్, నరేష్ గౌడ్ లలిత్ గౌడ్ చత్రపతి యువసేన సభ్యులు, కాలనీ వాసులు ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు గౌసుద్దీన్ భరోసా



**కారేపల్లి, సెప్టెంబర్ 08 (నినాదం న్యూస్):** ప్రార్ధించే పెదవుల కన్న, సహాయం చేసే చేతులే మిన్న అనే నినాదం పాటిస్తూ కుల మతాలకు అతీతంగా గ్రామంలో ఏ పేద కుటుంబానికి ఆపద వచ్చిన ధన, ధాన్య, వస్తు రూపాలలో తనకు తోచిన సహాయాన్ని అందిస్తూ కుటుంబ సభ్యులకు నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్న యువ నాయకుడు గౌసుద్దీన్ మండల ప్రజల ఆశీస్సులు పొందుతున్నారు. కారేపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబర్, మైనారిటీ నాయకుడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గౌసుద్దీన్ వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల కారేపల్లి మండల కేంద్రంలోని భరత్ నగర్ కాలనీకి చెందిన చలివేంద్రం లక్ష్మినారాయణ ఇల్లు కూలిపోవడంతో కొంతమేర ఆర్థిక సహాయం అందించి కుటుంబ సభ్యులకు నేనున్నానంటూ భరోసా కల్పించారు. అదేవిధంగా గ్రామంలో నిరుపేద కుటుంబాలకు నిత్యవసర వస్తువులను అందించి మానవత్వం చాటుకున్నారు. ఆపద సమయంలో తమను ఆదుకున్న జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ మానవత్వం పరిమళించిన మంచి మనసుకు పలు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో ఖలీలుల్లా ఖాన్, చెవుల అనిల్ కుమార్, ఉదయ్, నరేష్, అబ్దుల్వాయిబ్, కాంతయ్య, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అశ్విని కుటుంబ సభ్యులకు టిటిఎఫ్ పరామర్శ

**- చిత్రపటానికి నివాళులర్పించిన టిఎస్ టిటిఎఫ్ నాయకులు**



**కారేపల్లి, సెప్టెంబర్ 08 (నినాదం న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని గంగారం తండాలో వారం రోజుల క్రితం మృతిచెందిన తండ్రీ కూతుర్ల కుటుంబ సభ్యులకు ఆదివారం టిఎస్ టిటిఎఫ్(తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ టీచర్ ఫెడరేషన్) నాయకులు పరామర్శించారు. ఇటీవల వరద ముంపులో ప్రాణాలు వదిలిన భారత యువ శాస్త్రవేత్త డాక్టర్ అశ్విని, తండ్రి మోతిలాల్ కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం వారి చిత్రపటాలకు టిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇక్రిసాట్ లో వ్యవసాయ శాస్త్రవేత్తగా విధులు నిర్వహిస్తున్న గిరిజన బిడ్డ డాక్టర్ అశ్విని, చత్తీస్గడ్ రాయపూర్ లో వ్యవసాయ శాస్త్రవేత్తల సదస్సుకు పాల్గొనడానికి వెళ్తున్న తరుణంలో పురుషోత్తమగూడెం దగ్గర వరద ముంపులో కొట్టుకుపోయి ప్రాణాలు విడిచిన సంగతి అందరికీ తెలిసినదేనని అన్నారు. వారి కుటుంబానికి తమవంతుగా కొంత ఆర్థిక సహాయాన్ని అందిస్తూ మనోధైర్యాన్ని కల్పించారు. అశ్విని లాంటి అత్యంత ప్రతిభ, నైపుణ్యం గల శాస్త్రవేత్త, నిపుణులను కోల్పోవడం అత్యంత బాధాకరమని, వారి కుటుంబానికి మద్దతుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్ టిటిఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు భూక్యా మంగ్యా నాయక్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మాలోత్ భద్రు నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు భూక్యా శంకర్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ బాబు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గౌరవ అధ్యక్షులు భూక్యా శంకర్ నాయక్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ అజ్మీర వీరు నాయక్, తులసి రామ్, బన్సీలాల్, రాజు, హతీరం, మాల్సుర్, సేవాలాల్ సేన సెంట్రల్ కమిటీ మెంబర్ ప్రేమ్చంద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సుధారాణికు 'విమెన్ ఎక్స్‌లెన్స్' పురస్కారం




**సత్తుపల్లి, సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్)** సామాజిక సేవ చేస్తున్నందుకు గానూ ఖమ్మం జిల్లా సత్తుపల్లికి చెందిన సనాతన ఆయుర్వేద వైద్యురాలు, సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ కొనకళ్ల సుధారాణి కి విమెన్ ఎక్స్ లెన్స్ పురస్కారం లభించింది. ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జీసీఎస్ వల్లూరి ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 136వ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. సనాతన ఆయుర్వేద వైద్యురాలిగా, సమాజ సేవకురాలిగా సుధారాణి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆమె సేవా గుణాన్ని మెచ్చి జీసీఎస్ వల్లూరి ట్రస్ట్ ఫౌండేషన్ వారు సుధారాణిని విమెన్ ఎక్స్ లెన్స్ పురస్కారం తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జీసీఎస్ వల్లూరి ట్రస్ట్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రాజు, సినీ యాక్టర్ శ్రీ తిరుపతి దొరై, మల్కాజ్ గిరి కోర్టు జడ్జి బూర్గుల మధు సుధన్, గుత్తి కొండ కిరణ్, రిటైర్డ్ ప్రిన్సి పాల్ గుత్తి కొండ కిరణ్ పాల్గొన్నారు.

## ఐటిడిఏ పివో చేతుల మీదుగా శంకర్‌కు ప్రైజ్ మనీ మెమొంటో

**- ఉత్కంఠ పరీక్షల23 అంశాల్లో ఉత్తీర్ణత సాధించిన టిడబ్ల్యూటియు మండల అధ్యక్షులు జి.శంకర్**

**ఆళ్లపల్లి సెప్టెంబర్ 8 నినాదం న్యూస్** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన ఉపాధ్యాయులకు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి డాక్యుమెంటరీలో 23 అంశాలతో కూడిన పరీక్షలకు ఆళ్లపల్లి మండల పరిధిలోని ముత్తాపురం ప్రభుత్వ పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు గుగులోత్ శంకర్ ఎంపిక కావడం జరిగిందని, ఐటిడిఏ భద్రాచలం పిఓ రాహుల్ చేతుల మీదుగా, 5 వేల రూపాయల ప్రైజ్ మనీ, మెమొంటోను, శుక్రవారం గిరిజన భవన్ భద్రాచలం నందు ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా అందుకోవడం జరిగిందని ఓ ప్రకటనలో ఆదివారం నినాదం ప్రతినిధితో తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ... ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సుమారుగా 500 మంది ఉపాధ్యాయులకు, టాలెంట్ పరీక్షలను నిర్వహించగా, జిల్లాలోని కేవలం ముగ్గురు 3 టీచర్లను మాత్రమే ఎంపిక కావడం జరిగిందని, ఏజెన్సీ గిరిజన వెనుకబడిన ఆళ్లపల్లి మండలం, రాయపాడు గ్రామ పంచాయతీలోని ముత్తాపురం గ్రామానికి చెందిన ఉధ్యాయుడిగా, భద్రాచలం ఐటీడీఏ పిఓ, రాహుల్ చేతుల మీదుగా 5 వేల రూపాయల ప్రైజ్ మనీ, జ్ఞాపకార్థంగా మెమొంటోను అందుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానని, నేను పిల్లలకు విద్యాబోధనలు, నైపుణ్యత, శక్తితో బోధనలు అందించడంతో, ఆ కృషి ఫలితంగానే, 5వేల రూపాయల ప్రైజ్ మనీని, మెమొంటోను సాధించడం జరిగిందని ఈ సందర్భంగా టీచర్ శంకర్ తెలిపారు.




# సహకారం కానున్న చిరకాల స్వప్నం

**పులుసుమంత ప్రాజెక్టుపై చిగురించిన ఆశలు**

**హై లెవెల్ కమిటీ,అటవీ శాఖ క్లియరెన్స్**

**రెండు లక్షల ఎకరాలకు సాగునీరు**

**ఆనందంలో ఆయకట్టు రైతులు**





**మణుగూరు సెప్టెంబర్ 8( నినాదం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం ములుగు జిల్లాల సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న పులుసు బొంత ప్రాజెక్టు నిర్మాణం, రెండు జిల్లాల రైతుల చిరకాల స్వప్న సహకారం కానున్నదని సమాచారం తెలియడంతో ఆయకట్టు రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతోంది. దశాబ్ద కాలంగా ఆశల పల్లకిలో కొట్టుమిట్టాడుతున్న పులుసు బొంత ప్రాజెక్టు నిర్మాణంపై స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అభ్యర్థన మేరకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో, హై లెవెల్ కమిటీ అటవీ ఇరిగేషన్ రెవెన్యూ శాఖల ఉన్నతాధికారులు రీ సర్వే నిర్వహించి క్లియరెన్స్ ఇవ్వడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. దశాబ్దాల కాలంగా ప్రభుత్వాలు వస్తున్నాయి మారుతున్న సర్వేలు నిర్వహించడం కాలయాపన చేయడం జరుగుతోంది. ఇంతకుముందు జరిపిన సర్వేల్లో రైతుల్లో ఆశలు రేకెత్తించి నిర్మాణం పనులను గాలికి వదిలేసినట్లు స్థానికుల ఆరోపిస్తున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు ప్రాజెక్టుపై హామీలు ఇవ్వడం రాజకీయ నాయకులు విస్మరించడం జరుగుతుందని రైతులు ఆరోపిస్తున్నారు. ఇటీవల రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీఅప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న రేవంత్ రెడ్డి పులుసు బొంత ప్రాజెక్టుపై హామీ ఇవ్వడం జరిగింది. దానిలో భాగంగానే స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అభ్యర్థిని మేరకు యుద్ధ ప్రాతిపదికన ఫారెస్ట్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు రంగంలోకి దిగి శుక్రవారం పులుసుబంత ప్రాజెక్టు వాగులో సర్వే నిర్వహించారు. అక్టోబర్ నెల నుంచి ప్రాజెక్టు మొదటి ఫేస్ పనులను ప్రారంభిస్తామని నిర్మాణానికి కావలసిన ఫారెస్ట్ క్లియరెన్స్ రెవెన్యూ భూ సర్వే పూర్తి చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి ఇప్పటికే రెవెన్యూ శాఖ ఫారెస్ట్ డిపార్ట్మెంట్లు రెండు కలిసి 25 652 ఎకరాల భూమిని సర్వే చేసినట్లు వారు పేర్కొన్నారు. గతంలో ఫారెస్ట్ క్లియరెన్స్ లేక దశాబ్ద కాలంగా నిలిచిపోయిన పర్మిషన్ అటవీశాఖ నుంచి వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పై పర్యావరణ పరిరక్షణ అనుమతులను గ్రీన్ ట్రిబ్యునల్ ద్వారా రాబోయే రెండు నెలల్లో తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. దీంట్లో ఇప్పటివరకు నిర్వహించిన 25.652 ఎకరాల భూమిలో 18, వేల ఎకరాలు రిజర్వ్ ఫారెస్ట్ రెవెన్యూ పోరంబోకు భూములు ఉన్నట్లు గుర్తించినట్లు వారి పేర్కొన్నారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే రెండు జిల్లాల్లో సుమారు రెండు లక్షల ఎకరాలకు రెండు పంటలకు సాగునీరు అందించే అవకాశం ఉన్నట్లు వారు పేర్కొన్నారు. భూ నిర్వాసితుల నష్టపరిహారం నివేదికలను కూడా రెవిన్యూ శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందని వారు పేర్కొన్నారు. పులుసుబంత ప్రాజెక్టు నిర్మాణానికి వ్యూహకర్తగా వ్యవహరించిన స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ని ఆనందంలో రైతులు ముంచేస్తున్నారు. ప్రాజెక్టు నిర్మాణం పనులు పూర్తయితే స్థానిక ఎమ్మెల్యేకు సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేస్తామని రైతులు ఆనందంగా వ్యక్తం చేస్తున్నారు.

**రఘునాధపాలెం ఎన్ కౌంటర్‌పై**

## హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

**- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్**



**మణుగూరు సెప్టెంబర్ 8( నినాదం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం రఘునాధపాలెం వద్ద జరిగిన సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన అజ్ఞాత నేతలు ఆరుగురిని కాల్చి చంపడాన్ని, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు నాయిని రాజు జిల్లా నాయకులు మాచర్ల సత్యంలు శనివారం ఓ పత్రిక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రంలో ఎన్ కౌంటర్లు ఉండవని ప్రజాస్వామికంగా పరిపాలిస్తామని మాటఇచ్చిన రేవంత్ రెడ్డి. అధికారం చేపట్టిన తర్వాత ఎన్ కౌంటర్లు చేయడం సరికాదని వారు అన్నారు. ఈ ఎన్ కౌంటర్లు చేయడంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితోవిచారణ జరపాలని వారి డిమాండ్ చేశారు. ఎన్ కౌంటర్లు లేనితెలంగాణను ప్రజలు కోరుకుంటున్నారని రేవంత్ రెడ్డి నమ్మ పలికారని వారువిమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్ కౌంటర్లు చేపట్టి తెలంగాణలో రక్తపాతం కోరుకుంటుందని వారు విమర్శించారు. ఇది ప్రజాస్వామ్యంలో ఎంత మాత్రం భావ్యం కాదని ఇది దుర్మార్గమైన చర్యని వారు ఖండించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో మోసపూరిత 420 హామీలు ఇవ్వడం జరిగిందని అన్నారు. మేము అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను తూచ తప్పకుండా అమలు చేస్తామని, ప్రజాస్వామ్య పరిపాలన అందిస్తామని రేవంత్ రెడ్డి నమ్మబలికారని వారు అన్నారు. అధికారం చేపట్టి తొమ్మిది నెలలు అవుతున్న ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. రేషన్ కార్డులు వృద్ధాప్య పింఛన్లు వికలాంగులు పింఛన్లు వితంతు పింఛన్లు డబల్ బెడ్ రూములు నిరుపేదలకు కల్పిస్తామని ఇచ్చిన హామీని తుంగలో తొక్కారని వారు విమర్శించారు. అలాగే రైతు భరోసా రైతు రుణమాఫీ నిరుద్యోగం వైద్యం విద్య తదితర మౌలిక సమస్యల తో ప్రజలు సతమతం అవుతుంటే పాలకులు మొద్దు నిద్ర లేవడం లేదని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు ఈసం శంకర్, ఆర్ఎస్పి బోస్ వాంకుడోత్ అజయ్, కొమరం శాంతయ్య, బుర్ర వెంకన్న, బుగ్గల వెంకటేశ్వర్లు, చంద్రయ్య, పూణే లక్ష్మయ్య, పరిస్థితి లక్ష్మయ్య, ఈసం సింగన్న, ఈసం కృష్ణ, తెల్లం రాజు, కోడూరి జగన్, ఎనగంటి గణేష్, పూణ్యం మంగయ్య, సనప కుమార్, ఈసం కృష్ణ, దుగ్గి రియాజ్, కల్తి రామన్న, కల్తి పాపన్న తదితరులు పాల్గొన్నారు.

## జన సందోహం మధ్య ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**- రక్తదానం, అన్నదానం కార్యక్రమాలు**



**ఇల్లందు,సెప్టెంబర్8(నినాదం న్యూస్):** జన సందోహం నడుమ ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్ద ఎత్తున నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,యువకులు పాల్గొని రక్తదానం చేశారు. కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్యకు తినిపించారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు,పండ్లు అందజేసి అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాగా పార్టీ కార్యకర్తలు,నాయకులు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు,జర్నలిస్టులు ఎమ్మెల్యే కనకయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు,వైస్ చైర్మన్ జానీ పాషా,పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్,నాయకులు మడుగు సాంబమూర్తి,మండల రాము,చల్లా శ్రీనివాసరావు,బోళ్ళ సూర్యం,పింగళి నరేష్,పులిగండ్ల మాధవరావు,దళిత నేత మేకల శ్యామ్,జాఫర్,చెన్నూరి కృష్ణ,ఆముదాల ప్రసాద్,పలువురు కౌన్సిలర్లు,మహిళా నాయకురాలు,తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షుడు నియామకం పట్ల హర్షం

**కారేపల్లిలో గౌడ కులస్తుల సంబరాలు**

**నూతన అధ్యక్షుడికి గౌడ సంఘం శుభాకాంక్షలు**

**గౌడ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ**




**కారేపల్లి, సెప్టెంబర్ 08 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల కాంగ్రెస్ పార్టీ సింగరేణి టౌన్ ప్రెసిడెంట్, గౌడ సంఘం మండల అధ్యక్షులు డాక్టర్ పోలగాని శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం కారేపల్లి గౌడ కులజన హక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) ఆధ్వర్యంలో గౌడ కులస్తులు సమావేశమై నూతన పిసిసి అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పోలగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ బాధ్యతలను బీసీ గౌడ బిడ్డ కు అప్పజెప్పడం పట్ల పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. వెనుకబడిన తరగతుల పట్ల కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందన్నారు. అనంతరం స్వీట్లు పంచుతూ సంబరాలు చేశారు. దాంతో కారేపల్లి మండల కేంద్రంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గౌడ కులపెద్దలు తాళ్లూరి చంద్రయ్య, చీమలదారి సత్య%శీ%, బోర్ల ఎంకన్న, పాసిన్నీ నాగేశ్వరరావు, తాళ్ల శ్రీను, మామిళ్ళ శ్రీను, కాసగాని రామారావు, గడ్డమీద రామారావు, శేషయ్య,ఆరేళ్ల రవి, ఆరేళ్ల నరసయ్య, మామిళ్ళ శీను, తోడేటి రమేష్, పానుగంటి విజయ్, గాదే సుబ్బయ్య, గాదే నవీన్, సూరి, మామిళ్ళ సూరమ్మ, తీగల సాయమ్మ, గాదె ప్రమీల, సుశీల, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వరసిద్ధి గణేష్ నవరాత్రి ఉత్సవాలు





**ఆళ్లపల్లి సెప్టెంబర్ 8 నినాదం న్యూస్** మండలంలో శ్రీ వరసిద్ధి వినాయక చవితి గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రతి వాడవాడల వినాయక ప్రతిమాలను విగ్రహ దాతలు, కమిటీ సభ్యులు శనివారం మండపాల్లో ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్సై రతీస్-మౌనిక శ్రీ రామాలయం వద్ద నరేడ్ల శ్రీనివాసు-సరస్వతి, భగత్ సింగ్ సెంటర్ వద్ద జోలం శ్రీను-విజయ, మర్కోడు శ్రీ రామాలయం వద్ద వెలిశాల రామ్మూర్తి- పద్మావతి, కార్తీక్- ప్రియాంక, బొడ్రాయి సెంటర్ వద్ద తాళ్లపల్లి నాగేశ్వరరావు-సునీత, అంబేద్కర్ కాలనీలో కీసరి సారయ్య, సుద్దరేవు గ్రామంలో మన్యం సుబ్బారావు-శ్రావణి దంపతులు విగ్రహాలను దాతలుగా కమిటీ వారికి అందించి శ్రీ వరసిద్ధి వినాయక పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు వినాయక మండపాలకు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆయా మండపాల్లో కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి ఎంపీపీకి ఘన సన్మానం



**సత్తుపల్లి, సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్)** సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామంలోని బెటాలియన్ ఫంక్షన్ హాల్ యందు బేతుపల్లి గ్రామస్తులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సత్తుపల్లి ఎం.పీ.పీ దొడ్డా హైమావతి శంకర్ రావు పదవి విరమణ సన్మానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. ఈ క్రమంలో సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ ప్రజాసేవ చేయుటకు పదవి విరమణ ఆటంకం కాదని తెలియజేస్తూ గత ఐదు సంవత్సరాల పదవి కాలంలో మండలంలో ఎం.పీ.పీ ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎం.పీ.పీ దొడ్డా హైమవతి శంకర్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కూసంపూడి రామారావు, యాగంటి శ్రీనివాసరావు, గంగారం సొసైటీ చైర్మన్ మందపాటి వెంకటరెడ్డి, షేక్ రఫీ, వీరపనేని బాబి, అంకంరాజు, అద్దంకి అనిల్, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, స్థానిక నాయకులు మందపాటి వాసురెడ్డి, గోదా నరసింహరావు, చీపు జగదీష్, సిద్ధిబోయిని సత్యనారాయణ, కలసాని గజేంద్ర రావు, చీపు బ్రహ్మం, చీపు సత్యనారాయణ, ఓరుగంటి వెంకటేశ్వరరావు, కందుల శ్రీనివాసరావు, తోట నాగరాజు, మల్లెల్లి పవన్, చందు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డెక్కిన మిషన్ భగీరథ కార్మికులు

**అర్ధ నగ్నంగా ప్రదర్శన**

**ఐదు నెలలుగా నిలిచిపోయిన వేతనాలు**




**మణుగూరు సెప్టెంబర్ 8( నినాదం న్యూస్) :** మిషన్ భగీరథ కార్మికులకు ఐదు నెలలుగా జీతాలు నిలిచిపోవడంతో, సహనం కోల్పోయిన కార్మికులు అర్ధ నగ్నంగా ప్రదర్శన చేస్తూ మిషన్ భగీరథ కార్యాలయం ముందు శనివారం ధర్నా నిర్వహించారు. మణుగూరు మండలం మెట్ట గూడెం ప్రాంతం రథం గుట్టపై నిర్మించిన మిషన్ భగీరథ ప్లాంట్ లో పనిచేసే కార్మికులు ఆందోళన దిగడంతో,నాలుగు రోజులుగా మణుగూరు పట్టణంలో మంచినీరు సరఫరా నిలిచిపోయింది. సిఐటి కార్మిక సంఘ ఆధ్వర్యంలో ఈ నెల మూడు నుంచి ప్రతిరోజు నిరసన తెలుపుతూ ఆందోళన వ్యక్తం చేస్తూ ఉన్నారు. ఈ వాటర్ ప్లాంట్ లో పనిచేసే 40 మంది ఎం ఎల్ ఓ కార్మికులు కు ఐదు నెలల గా జీతాలు అందక నానా ఇబ్బందులు పడుతున్నట్లు వారి పేర్కొన్నారు. ఈ నెల మూడు నుంచి నిరసనలు ప్రారంభించి 8వ రోజు నీటిని పూర్తిగా నిలిపివేసి,మిషన్ భగీరథ కార్యాలయం ముందు అర్ధ నగ్న ప్రదర్శన చేస్తూ నిరసన తెలియజేశారు. గత ప్రభుత్వ హయాంలో ఈ మిషన్ భగీరథ పథకాన్ని ప్రారంభించేందుకు అప్పటి సీఎం కేసీఆర్ సమక్షంలో మిషన్ భగీరథ వ్యయం 43. 791 కోట్ల రూపాయలు బడ్జెట్ తో మిషన్ భగీరథను ప్రాజెక్టును ప్రారంభించడం జరిగిందని వారు పేర్కొన్నారు. అప్పటినుంచి రాష్ట్రవ్యాప్తంగా పోచంపాడు అని ఒక ప్రైవేట్ కంపెనీకి నీటి సరఫరా బాధ్యతలను గుత్తేదారికి పనులను అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అప్ప చెప్పింది. దీంతో రాష్ట్రంలో ప్రభుత్వం మారి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి ఈ పోచంపాడు కంపెనీ వాళ్ళు మాకు జీతాలు చెల్లించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వాస్తవంగా రాష్ట్ర ప్రభుత్వము కాంట్రాక్టర్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు నెలకు 19వేల రూపాయలు ఇవ్వాలని వాళ్ళ కాంట్రాక్టర్ అగ్రిమెంట్లు రాసి ఉందని, కానీ ఈ పోచంపాడు కాంట్రాక్టర్ గుత్తేదారుడు ఒక్కొక్కరికి 13 వేల రూపాయలు చొప్పున జీతాలు ఇస్తూ తీవ్ర అన్యాయం చేస్తున్నట్లుగా వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఆ ఇచ్చే 13,000 కూడా ఐదు నెలల నుంచి పెండింగ్లో పెట్టి ప్రభుత్వం నుంచి బిల్లులు రావడం లేదని ఒక సాగుతో మా పొట్టలు కొడుతున్నారని కార్మికుల ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పోచంపాడు కంపెనీ యాజమాన్యం మా బాధలను ఆలోచించి మా జీతాలు చెల్లించాల్సిందిగా వారు డిమాండ్ చేస్తున్నారు. జీతాలు చెల్లించిన పక్షంలో నిరవధిక సమ్మెకు దిగుతామని పోచంపాడు కంపెనీని హెచ్చరించారు.

## ఆర్ఎస్ ప్లాజాలో కొలువుదీరిన గణనాథుడు

- ప్రత్యేక పూజలతో ప్రారంభమైన నవరాత్రులు
- రేసు సునీతా సత్తి రెడ్డి



**డోర్నకల్ /మరిపెడ సెప్టెంబర్ 07(నినాదం న్యూస్ ):** మహబూబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలో డప్పు వాయిద్యాల నడుమ జాతీయ రహదారి గుండా భక్తులు జై గణేష నినాదాలతో ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ సుందరంగా తీర్చిదిద్దిన మండపంలో రేసు సునీత సత్తిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కొలువు దీరిన గణనాథుడు,విగ్నేశ్వర భక్తులకు చేసే ప్రతి పనుల్లో కరుణ కటాక్షాలు చూపించి కోరిన కోర్కెలను తీర్చాలని వేడుకున్నారు.అనంతరం భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు.ఆర్ఎస్ ప్లాజా కొలువు దీరిన గణనాథుని కార్యక్రమంలో ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ మామిడి సాగర్‌కు ఘనంగా నివాళులర్పించిన జేపీసీ కొమురయ్య



**వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 07 (నినాదం న్యూస్):** కామ్రేడ్ మామిడి సాగర్ కు ఘనంగా నివాళులర్పించిన పౌర హక్కుల సంఘం ఉద్యమ సంఘాలు, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర నాయకుడు తెలంగాణ కొమురయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హన్మకొండ హంటర్ రోడ్డులో దీనదయాల్ నగర్ లో కామ్రేడ్ మామిడి సాగర్ శుక్రవారం అర్ధరాత్రి గుండెపోటుతో మరణించడం జరిగినది. సాగర్ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉద్యమ నాయకుడుగా పని చేసి మంచి ఉద్యమ నాయకుడుగా, నిజాయితీ గల నాయకుడుగా, పేదరికంలో ఆర్థిక ఇబ్బందులతో పనిచేసే ఉద్యమ నాయకుడు ఇల్లు కూడా పూర్తిగా కట్టుకోలేదు కొన్ని రోజులుగా గుండె ఆపరేషన్ చేయించుకోని బాధపడుతున్నాడు మందులు వాడుతూ ఇప్పుడు మళ్లీ హఠాత్తుగా గుండెపోటు వచ్చి మరణించినాడు. కామ్రేడ్ సాగర్ కు పౌర హక్కుల సంఘం సురేష్, రమేష్, చందర్, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర నాయకుడు తెలంగాణ కొమురయ్య, తెలంగాణ ఉద్యమ నాయకుడు, ఆజాంజాయి మిల్లు సీనియర్ నాయకుడు, కార్మిక నాయకుడు గద్దల సంజీవ్, పరువకుల సంఘ నాయకుడు ప్రవీణ్, తెలంగాణ ఉద్యమ నాయకుడు దడబోయిన రాజు, పూలమాలతో నివాళు లర్పించి కన్నీటి జోహార్లు తెలిపినారు. ఈ కార్యక్రమంలో కుల నిర్మాణ రాష్ట్ర అధ్యక్షులు అభినామ్, ఉద్యమ నాయకురాలు భారతక్క, ఉద్యమ సంఘాలు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పాటుతో మహిళ మృతి

### - వ్యవసాయ పనులు చేస్తుండగా ఘటన

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, సెప్టెంబర్ 8(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విషాదం నెలకొంది. భూపాలపల్లి మండలంలోని శ్యామ్ నగర్ గ్రామంలో పిడుగుపాటుతో మహిళ మృతి చెందింది. శనివారం వ్యవసాయ పనుల్లో భాగంగా మిరప నారు పెడుతుండగా ఒక్కసారిగా భారీ వర్షం కురియడంతో పాటు పిడుగుపడింది. ఈ ఘటనలో పొనగంటి సులోచన(44) అక్కడికక్కడే మృతి చెందింది.



సులోచనతో పాటు మరో ముగ్గురు పనిచేస్తుండగా వారు తీవ్ర అస్వస్థతకు గురవడంతో సమీపంలో ఉన్నవారు ఆసుపత్రికి తరలించారు. కాగా చనిపోయిన సులోచనకు భర్తతోపాటు కూతురు కొడుకు ఉన్నారు.

## పేద కుటుంబానికి పెద్ద కష్టం

- చిన్న వయసులోనే డెంగ్యూ, న్యూమోనియాతో బాధపడుతున్న కూతురు
- -వైద్యానికి 6 లక్షల మేర ఖర్చు
- దాతలు ఆదుకోవాలని వేడుకుంటున్న తల్లి తండ్రి




**కోదాడ, సెప్టెంబర్ 8(నినాదం న్యూస్):** పేద కుటుంబానికి పెద్ద కష్టం వచ్చింది. రెక్కాడితే గాని డొక్కా ఆడని కుటుంబం అనుకోని సంఘటనతో కన్నీటి పర్యంతమవుతుంది. కండ్ల ముందే కన్న కూతురు వెంటిలేటరపై ఉండడంతో ఆ తల్లి తండ్రుల గుండె బరువెక్కింది. అప్పు తీసుకొచ్చి బిడ్డను బతికించుకుందామని ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్న, అప్పు తీసుకువచ్చిన డబ్బులు సరిపోక, బిడ్డ పడుతున్న బాధ చూడలేక ఆ తల్లిదండ్రుల గుండె బరువెక్కి దాతల ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు.... కోదాడలోని లక్ష్మీపురం లో నివసిస్తున్న అబ్దుల్, శామీన్ దంపతుల కూతురు అన్షా పర్వీన్ డెంగ్యూ , నిమోనియా తో బాధపడుతుంది. హైదరాబాదులోని లిటిల్ స్టార్స్ ప్రైవేట్ ఆస్పత్రిలో పాప చికిత్స పొందుతుంది. మొత్తం 13 లక్షల వరకు ఖర్చవుతుండగా, ఇప్పటికే కూతురు కోసం 7 లక్షల రూపాయలను అప్పు తీసుకొచ్చి వైద్యం చేయించారు.కానీ ఇంకా 6 లక్ష రూపాయలు కావాల్సి ఉండడంతో ఏం చేయాలో అర్థం కాక వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కూతురు పరిస్థితి చూసి తల్లి తండ్రి కన్నీరు పెట్టుకున్నారు . సహృదయంతో దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించి తమ బిడ్డను బతికించాలని వేడుకుంటున్నారు. ఈ నెంబర్ కి ఫోన్ పే,గూగుల్ పే, 7013674458 చెయ్యండి అంటూ...సోషల్ మీడియా వేదికగా అర్థించారు....

# అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలే

- అత్యవసరమైతేనే ప్రజలు బయటకు రావాలి
- లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలు పాటించాలి
- వరద ముంపు రహదారుల్లో బారికేడ్స్ ఏర్పాటు చేయాలి
- కలెక్టర్ రాహుల్ శర్మ




**జయశంకర్ భూపాలపల్లి, బ్యూరో, సెప్టెంబర్ 8(నినాదం న్యూస్):** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రానున్న రెండు రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఆదివారం ఆయన మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. రెండు రోజుల పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడీఓలు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లాకు వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ ప్రకటించిందని జిల్లా అధికార యంత్రాంగం సూచనలను పాటిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకి రావొద్దని, ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని ఆయన సూచించారు. వరద నీరు చేరి ప్రమాదకరంగా ఉన్న రహదారుల్లో ప్రయాణాలు చేయొద్దని ఆ రహదారుల్లో రవాణా నియంత్రణకు బారికేడ్లు, ట్రాక్టర్లవంటి వాహనాలు అడ్డుపెట్టాలని ఆదేశించారు. చెరువుల పటిష్ఠతను పరిశీలిస్తూ పరిరక్షణ చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు, నదులు, చెరువులను చూసేందుకు ప్రజలు వెళ్ళొద్దని ప్రమాదం పొంచి ఉంటుందని ఆయన తెలిపారు. వర్షాలు తగ్గే వరకు వ్యవసాయ కూలీలు పనులకు వెళ్ళొద్దని తెలిపారు. పశువులను మేతకు వదలకుండా ఇంటి పట్టునే ఉంచాలని, ముంపు గ్రామాల్లో ఎత్తైన ప్రదేశంలో పశువులు ఉంచాలని సూచించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళొద్దని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విపత్తు వేళ ప్రజల రక్షణలో భాగస్వాములు కావాలని ఆయన పేర్కొన్నారు. భారీ వర్షాల కారణంగా అకస్మాత్తుగా వాగులు, చెరువుల్లో నీటిమట్టం పెరిగే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అధికారుల సూచనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఏదేని అత్యవసర సేవలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయంలో 24 గంటలు పనిచేయు విధంగా ఏర్పాటు చేసిన 9030632608, 18004251123 కంట్రోల్ రూం నంబర్లకు ఫోన్ చేయాలని ఆయన ప్రజలకు సూచించారు.

## ఆకేరు వాగు వరద బాధితులను ఆదుకున్న మాజీ ఎంపీపీ



**డోర్నకల్ /మరిపెడ సెప్టెంబర్ 07(నినాదం న్యూస్ ):** ఆకేరు వాగు పొంగి వరదలకు తీవ్రంగా నష్టపోయి సర్వం కోలిపోయిన మహుబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని తండా ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలోని సీతారాం నాయక్ తండ ప్రజలకు మానవతా దృక్పథంతో మాజీ ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు నాయక్ వరద బాధితులకు 25 కేజీల బియ్యాన్ని,అలాగే నిత్యవసర సరుకులు ఇతర ఖర్చుల నిమిత్తం 1000 రూపాయల నగదును అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఆకేరు వాగు ఉధృతికి సర్వం కోల్పోయి వరి పొలాలు ఇసుకగా మారిపోయి,బతుకు జీవుడా అంటూ వర్షాన్ని తట్టుకొని ప్రాణ నష్టం కలగకుండా కాపాడుకోగలిగారన్నారు.ప్రభుత్వం వరద బాధితులకు అన్ని రకాలుగా ఆదుకోవాలన్నారు.ఇంకా స్వచ్ఛంద సంస్థ వాళ్ళు ఉంటే సీతారాం నాయక్ తండ ప్రజలకు సహకారాన్ని అందజేయాలన్నారు.ఇప్పటి వరకు సహకారాలు అందజేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.తండా ప్రజలు అధైర్య పడవద్దని అందరికీ అండగా ఉంటామని ఏదైనా కష్టకాలం వస్తే తప్పనిసరిగా సహాయ సహకారాలు అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గుగులోత్ వెంకన్న,మాజీ సర్పంచ్ బాబు నాయక్,బానోత్ బిక్కులక్ పతి,బాలకిషన్,స్వామి,హచ్చు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్యుడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలి




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, సెప్టెంబర్ 8(నినాదం):** నేటి యువత ఏకలవ్యుడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో శాయంపేట మండల కేంద్రంలో తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం హన్మకొండ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏకలవ్యుడి విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏకలవ్యుడి జీవితం ద్వారా ఏకాగ్రత, సమభక్తిని ప్రతి వ్యక్తి అలవర్చుకోవాలన్నారు. భారతంలో ఏకలవ్యుడిది చిన్న పాత్ర అయినా, ఆదిమ జాతి నాయకుడిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఎరుకలి కులస్తులు సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని, సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

మైలారంలో పోలీస్ కానిస్టేబుల్ అరికిల్ల శ్రీధర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే..

మండలంలోని మైలారం గ్రామంలో ఆ గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ అరికిల్ల శ్రీధర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్న వయసులోనే శ్రీధర్ గుండెపోటుతో మరణించడం బాధాకరమని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, పలు సంఘాల నాయకులు ఉన్నారు.

# సర్కారు సంచుల్లోనే రేషన్ దందా





- పక్కదారి పడుతున్న సబ్సీడీ బియ్యం
- గణపురంలో 172క్వింటాళ్ల బియ్యం పట్టివేత
- డీలర్ నుంచి నేరుగా వ్యాపారి డెన్‌లోకే...?
- ఇద్దరిపై కేసు నమోదు చేసిన పోలీసులు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08 నినాదం న్యూస్ :**గణపురం మండల కేంద్రంలో అక్రమంగా నిల్వ చేసిన 172 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ తన సిబ్బందితో కలిసి దాడి చేసి పట్టుకున్నారు. మండల కేంద్రానికి సమీపంలోని కొత్తపల్లిలో ఇండ్లల్లో పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచినట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో స్థానిక ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించారు. ఈ మేరకు తూర్పాటి శంకర్, పస్తం సారయ్య పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా వ్యాపారం చేస్తూ ఒక ఇంట్లో రూ.4,86,330ల విలువ గల 124.70 క్వింటాళ్ల బియ్యం, అదేవిధంగా అద్దె ఇంట్లో నిల్వ ఉంచిన రూ. లక్ష 84 వేల విలువ చేసే 47.40 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకున్నారు ఈ బియ్యం ఆ ఇద్దరు తామే నిల్వ ఉంచినట్లు చెప్పడంతో వారి నుంచి 172 క్వింటాళ్ల బియ్యం స్వాధీనపరుచుకుని వారిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు వేసినట్లు ఎస్సై తెలిపారు. స్వాధీనపరుచుకున్న బియ్యాన్ని సివిల్ సప్లయ్ అధికారులకు అందించినట్లు ఎస్సై తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై అశోక్ మాట్లాడుతూ.. ఎవరైనా రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి అక్రమంగా నిల్వ ఉంచిన ,తరలించిన సమాచారం వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**-పేదల బియ్యాన్ని అమ్మిన ఆ డీలర్ ఎవరు..?**

నిరుపేదలకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యం ఆక్రమంగా అమ్ముకున్న డీలర్ల ఎవరు అనేది మండల వ్యాప్తంగా చర్చని అంశంగా మారింది... మండల కేంద్రం శివారు కొత్తపల్లిలో జరిగిన పోలీసుల దాడుల్లో ఈ వ్యవహారం బట్టబయలైంది. ఈ దాడుల్లో పట్టుకున్న 172 క్వింటాళ్ల బియ్యంలో ప్రభుత్వం పంపిణీ చేసిన సంచులను సీల్ తియ్యని 356 పీడీఎస్ బియ్యం సంచులు లభ్యమవ్వడంతో పోలీసులు, అధికారులు అవాక్కయ్యారు. సంచులపై ఉన్న సమాచారం గణపురం,వెంకటపురం మండలానికి చెందిన ఏ డీలర్లు విక్రయించి ఉంటారనే కోణంలో విచారణ చేస్తున్నట్లు పోలీసులు, రెవెన్యూ అధికారులు తెలిపారు.

## ముంపు గ్రామాల బాధితులకు అండగా నిలిచిన నూకల నరేష్ రెడ్డి



**డోర్నకల్ /మరిపెడ సెప్టెంబర్ 08(నినాదం న్యూస్):** ఏకధాటిగా కురిసిన వర్షానికి వాగులు వంకలు పొంగిపొర్లడంతో చెరువుల కట్టలు తెగిపోయి ఆకేరు వాగుకు వరద ఉధృతి కి పెరగడంతో మహుబూబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలంలోని పురుషోత్తమాయ గూడెం బ్రిడ్జి తెగిపోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.పక్కనే ఉన్న సీతారాం నాయక్ తండ,ఉల్లేపల్లి,సీరోల్ మండలంలోని దుబ్బ తండా,మోదుగుల గడ్డ తండా గ్రామానికి నీరు వచ్చి చేరడంతో ఇండ్లన్నీ నీటిలో మునిగి నిత్యవసర వస్తువులు,ఎలక్ట్రానిక్,పాడిపంటలు పాడైపోయి తీవ్ర నష్టాన్ని మిగిలించింది.ముంపు గ్రామాల్లోని వరద బాధితులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నూకల నరేష్ రెడ్డి పై నుంచి వర్షం పడుతున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వర్షంలోనే డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామ చంద్రునాయక్,జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ చేతుల మీదుగా 270 కుటుంబాలకు సన్న బియ్యం,నిత్యవసర సరుకులతో పాటు బట్టలను కూడా అందజేశారు.

**ఆకేరు వాగు ముంపు గ్రామాలకు తీవ్ర నష్టం**

**- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి**

ఆకేరు వాగు ముంపు గ్రామాలకు తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని పాడిపంటలు పూర్తిగా తుడుచుకుపోయి ఇసుక దిబ్బలుగా కనిపిస్తున్నాయని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి అన్నారు.కట్టు బట్టలతో మిగిలిపోయిన వరద బాధితులకు నా వంతు సహకారంగా సన్న బియ్యం, నిత్యవసర సరుకులు,బట్టలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.అలాగే స్వచ్ఛంద సంస్థ వాళ్ళు ముందుకు వచ్చి ముంపు గ్రామాల ప్రజలకు ఆదుకోవాలని కోరారు.వరద బాధితులు ఎవరు అధైర్య పడవద్దని ఎల్లవేళలా తోడుగా ఉండి సహాయ సహకారాలు అందజేస్తానన్నారు.అలాగే ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సహాయం కూడా అందే విధంగా చూస్తానన్నారు.జరిగిన పంట నష్టాన్ని అధికారులు పరిశీలించి నష్టపరిహారాన్ని ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు.నిత్యవసర సరుకులు అందజేత కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రఘువీర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్,కాంగ్రెస్ నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి,పాంగోత్ రాంలాల్ నాయక్,కాలం రవీందర్ రెడ్డి,గంధసిరి అంబరీష, మెంచు అశోక్,సుందర్,బాబురావు, అలవాల ఉపేందర్,మద్దోజు వెంకన్న,కాంగ్రెస్ నాయకులు,పార్టీ కార్యకర్తలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## వైశ్య సంఘ అభ్యున్నతే ధ్యేయంగా కార్పొరేషన్



**కోదాడ, సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్యుల అభ్యున్నతే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు అయినట్లు కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత అన్నారు ఆదివారం పట్టణంలో అవోప ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని పేద, ఆర్థికంగా వెనుకబడిన వైశ్యుల అభివృద్ధి కోసం వైశ్య కార్పొరేషన్ను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు కార్పొరేషన్ కు రూ 100 కోట్ల నిధిని ఏర్పాటు చేయమని ముఖ్యమంత్రిని కోరినట్లు ఆమె తెలిపారు చిరు వ్యాపారాల దగ్గర నుండి చిన్న తరహా పరిశ్రమల వరకు కార్పొరేషన్ నుండి వివిధ స్థాయిలలో సహాయం అందించనున్నట్లు ఆమె తెలిపారు విదేశాలలో విద్యను అభ్యసించే వారి కోసం కార్పొరేషన్ ద్వారా రుణ సదుపాయం కల్పించడం కోసం ప్రయత్నిస్తానన్నారు ఇండ్లు లేని పేద ఆర్యవైశ్యులకు ప్రభుత్వ నుండి డబల్ బెడ్ రూమ్ ఇళ్లను మంజూరు చేయించేందుకు కృషి చేస్తానన్నారుఆర్య వైశ్యులు ఐక్యంగా ఉండడంతోపాటు రాజకీయంగా ఎదిగేందుకు కృషి చేయాలన్నారు ప్రతి వైశ్యుడు తమ తోటి వారికి సహాయం అందించడమే కాక సమాజానికి సహాయం చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆవోప పట్టణ అధ్యక్షుడు ఇమ్మడి రమేష్, వైశ్య సంఘ నాయకులు గరినె శ్రీధర్ వెంపటి వెంకటేశ్వర రావు తెల్లాకుల వెంకటేశ్వర్లు ఇరుకుల్ల చెన్నకేశవరావు రాజశేఖర్ పబ్బా గీత రాణి గాదంశెట్టి శ్రీనివాసరావు ఓరుగంటి కిట్టు ఇమ్మడి అనంత చక్రవర్తి వంగవీటి భరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మహానటుడు మాజీ, కళాకారులను మోసం చేసిన గత పాలకులు

### -9ఏళ్లుగా నిలిచిపోయిన కాలక్షేత్రం 9నెలల్లోనే వైభవం తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ



**వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08 (నినాదం న్యూస్):** మీడియా సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కమిషన్ల కోసం అభివృద్ధికి ఆటంకంగా నిలిచి, కబ్జాలు చేస్తూ మహానగరాన్ని భ్రష్టు పట్టించి అన్ని తానై చేసి నేడు చిలకపలుకులు పలికే మాజీ ఎమ్మెల్యే కీ మహానటుడు అవార్డు ఇవ్వాలని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ కాళోజీ కళాక్షేత్రం గత పాలకుల చేతుల్లో కమిషన్ల కకృతి కోసం జాప్యం చేసి తొమ్మిది ఏళ్లు గడిపారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 8 నెలలలోపు ప్రారంభానికి సిద్ధం చేశామని అన్నారు. 95 కోట్ల నిధులు కేటాయిస్తూ గత ప్రభుత్వం చెప్పినప్పటికీ కేవలం 10 కోట్ల నిధులు అందించి పనుల నిర్మాణానికి జాప్యంగా నిలిచారు.నిర్మాణంలో దీన స్థితిలో ఉన్న కాళోజి కళక్షేత్రానికి నేడు పునర్ వైభవం తీసుకువచ్చామంటే ఇది కేవలం మా కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రుల యొక్క సహకారంతోనేనని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడు నెలలు పార్లమెంటు ఎన్నికల్లో గడిచిపోయినప్పటికీ మిగిలిన సమయంలోనే యుద్ధ ప్రాతిపదికన పనులను వేగవంతం చేశామని, రోజువారీగా 380 మంది కూలీలు నిత్యం పనులలో పాల్గొన్నారు. నిర్మాణ పర్యవేక్షణ పట్ల రాష్ట్ర మంత్రివర్యులు,నగర మేయర్,కూడా చైర్మన్, జిల్లా కలెక్టర్, కమిషనర్ మేమందరం ఎప్పటికప్పుడు పర్యవేక్షణలు చేశామని పేర్కొన్నారు.నయీమ్ నగర్ బ్రిడ్జి నిర్మాణం పట్ల పక్క నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు కనబడుతుంది. పదేళ్ల మీ ప్రభుత్వ హయాంలో రోజూ నయీమ్ నగర్ బ్రిడ్జి మీదనుంచి వెళ్లిన మీకు ఏ రోజైనా ఇది నిర్మాణం చేపట్టాలని కనిపించలేదా, ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం కవులను, కళాకారులను, గౌరవించుకోవాలని కాళోజి కళాక్షేత్ర నిర్మాణ పనులను వేగవంతం చేశామని అన్నారు. అభివృద్ధికి ఏ రోజు నేను ఆటంకం కాదని గత ప్రభుత్వ హయాంలో కేవలం పేపర్లకే పరిమితం చేసిన బ్రిడ్జ్ పనులను నేను శాసనసభ్యుడిగా గెలిచిన వెంటనే ముఖ్యమంత్రి దగ్గర ప్రత్యేక శ్రద్ధతో నిధులను కేటాయించుకొని, పనులకు టెండర్లు పిలిచి నిర్ణీత సమయంలో ప్రజలకు అందుబాటులో తీసుకురావడం జరిగిందని అన్నారు. 15 ఏళ్లుగా మీరు చేసిన అభివృద్ధి ఎంత గడిచిన తొమ్మిదేళ్లలో నేను చేసిన అభివృద్ధి ఎంత అని నియోజకవర్గ ప్రజలు గమనిస్తూనే ఉన్నా రని అన్నారు. మీ నాయకుడు కేటీఆర్ కాళోజి ప్రారంబానికి వచ్చి పనులు ఏమి జరగలేదని వెనుతిరిగిన సంఘటన గుర్తుకు లేదా. కవులను, కళాకారులను, ఉద్యమకారులను మోసం చేస్తూ, 15ఏళ్ళు పబ్బం గడిపిన నీచ చరిత్ర నీది అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు



**వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08 (నినాదం న్యూస్):**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ పరిధిలోని 16వ డివిజన్ ధర్మారం లో పరకాల మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్లా ధర్మారెడ్డి జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీషాశివకుమార్ పాల్గొని కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యేగా నియోజవర్గాన్ని రాష్ట్రం లోనే ఉత్తమ నియోజకవర్గంగా నిలబెట్టడమే కాకుండా 16వ డివిజన్ కి ఎక్కువ నిధులు కేటాయించి అభివృద్ధి పథంలో ముందు ఉండేలా కృషి చేశారని,అంతే కాకుండా జాతీయ ఉత్తమ ఎమ్మెల్యేగా నిలిచిన చల్లా ధర్మారెడ్డి అందరి అభిమానాన్ని పొందిన మంచి నాయకుడని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు, ధర్మారం, జాన్ పాక్, కీర్తినగర్,గరీబ్ నగర్ గ్రామాల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుని పూజలో పాల్గొన్న పూరి సురేష్ శెట్టి



**వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08 (నినాదం న్యూస్):**
వనపర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని పూజలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీ వాసవి సేవాసమితి జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటికీ 35 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బాలు అనే యువజన నాయకుడు సైకిల్ బ్రాండ్ అగరిబత్తి 6000 రూపాయలు విలువచేసే 20 గంటలు వచ్చే అగరబతిని ఉచితంగా ఇవ్వడం జరిగింది యువజన సంఘానికి వినాయక కమిటీ వారికి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బచ్చు వెంకటేష్ గోనూరుయాదగిరి వర్తక సంఘం అధ్యక్షులు సుమన్ బచ్చు రాము శంభు వెంకటేశ్వర్లు ఈపూరి వెంకటేష్ కొండా కిషోర్ కందికొండ భాగ్యలక్ష్మి పిన్నం వసంత ఆర్యవైశ్య సంఘం సభ్యులు మహిళా సంఘం సభ్యులు అవోప సభ్యులు పాల్గొన్నారు

## పంట నష్ట వివరాల సమగ్ర నివేదిక అందించాలి

### -ప్రత్యేక అధికారి గూగు లోతు రవి నాయక్



**వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08 (నినాదం న్యూస్) :**
భారీ వర్షాల వల్ల జిల్లాలో కూలిపోయిన ఇళ్ళు తదితర నష్టాల పై పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని ప్రత్యేక అధికారి గుగులోత్ రవి నాయక్ సూచించారు. వర్షాల వల్ల జరిగిన నష్టం పై అంచనాలు వేసేందుకు ఉమ్మడి జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమితులైన ఐ. ఏ.ఎస్ అధికారి రవి నాయక్ ఆదివారం వనపర్తి జిల్లాను సందర్శించి అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్ , ఆర్డీఓ పద్మావతి తో కలక్టర్ ఛాంబర్ లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలక్టర్ జిల్లాలో జరిగిన నష్టాన్ని గూగుల్ మ్యాప్ ద్వారా వివరించారు. పూర్తి వివరాలు నివేదిక రూపంలో ఇవ్వాల్సిందిగా అదనపు కలెక్టర్ ను సూచించారు.

## సిర్సపల్లిలో పండగ పూట విషాదం

### -విద్యుత్ షాక్ తో యువకుడు యశ్వంత్ మృతి

### -మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన సబ్బని వెంకట్



**జమ్మికుంట, సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్) :**
హుజురాబాద్ మండల పరిధిలోని సిర్సపల్లి గ్రామానికి చెందిన యశ్వంత్ అనే ఉజ్వల భవిష్యత్తు ఉన్న ఇంటర్ విద్యార్థి విద్యుద్ఘాతంతో మృతి చెందడం అత్యంత బాధాకరమని ప్రముఖ సామాజికవేత్త సబ్బని వెంకట్ తెలిపారు. శనివారం ప్రమాదవశాత్తు జరిగిన ఈ ఘటనతో ఊరంతా విషాదచాయలు నెలకొన్నాయని పేర్కొన్నారు. ఈ దుర్ఘటనపైన చింతిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వెంకట్ తెలిపారు. ఈ సందర్భంగా వినాయక చవితి ఉత్సవాల్లో నవరాత్రుల కోసం మండపాల అలంకరణ, నిమజ్జనం సమయాల్లో నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల విద్యుద్ఘాతం, రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని పలువురు గాయపడి, మరికొందరు మృత్యువాత పడిన ఘటనలు వారి కుటుంబాలలో తీరని దు:ఖాన్ని మిగులుస్తున్నాయని వివరించారు. గణేశ్ మండపాల వద్ద యువతీ యువకులు, నిర్వాహకులు, పెద్దలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల రీత్యా, మండపాల అలంకరణ కోసం విద్యుత్తు సరఫరా విషయంలో, వినాయక నిమజ్జన సందర్భంగా చెరువుల దగ్గర నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సబ్బని వెంకట్ విజ్ఞప్తి చేశారు.

# వరద తాకిడికి దిక్కుతోచని పరిస్థితిలో కోదాడ ప్రజలు


- ఓట్లప్పుడు కోట్ల కుమ్మరించిన నేతల జాడేది
- పలకరింపులు కాదు.. పరిహారం కావాలంటున్న బాధితులు
- పారిశుద్ధ్య లోపంతో మరింత విద్యుపిస్తున్న విష జ్వరాలు
- పంట నష్టం అంచనా వేసి సకాలంలో పరిహారం చెల్లించాల్సిన బాధ్యత మీదే
- కోదాడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం డిమాండ్



**కోదాడ, సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్):**
మాకు వారసత్వంగా పిల్లోడు లేరు .. నియోజకవర్గంలోని ప్రజలంతా మా పిల్లలే....... వారి అభివృద్ధికి మా జీవితాలను అంకితం చేస్తున్నాం.. అని ప్రతి అసెంబ్లీ ఎన్నికల్లోను చెబుతున్న భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి వర్ష ఉధృతికి పంట నష్టం జరిగిన అన్నదాతలకు. ఇళ్లలో నీరు చేరి నిత్యవసర వస్తువులు నీ టమునిగి దిక్కుతోచని పరిస్థితిలో ఉన్న బాధితులను ఆదుకోవాలి...... గతంలో కరోనా కష్టకాలంలో.. వరంగల్ తదితర జిల్లాలలో వరదలు వచ్చిన పరిస్థితిలో టిఆర్ఎస్ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన సహాయం అందించి ఆదుకుందని. అన్నదాతలకు నష్టపరిహారం చెల్లించిందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పేర్కొన్నారు... ఆదివారం అశోక్ నగర్ లోని తన నివాసంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. ఖమ్మం మహబూబాబాద్. సూర్యాపేట జిల్లాలలో కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన బాధితులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని.. కనీస సహాయ చర్యలు కూడా తీసుకోలేదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.. కోదాడ నియోజకవర్గంలో కూడా అదే దుస్థితి నెలకొన్నది అన్నారు. వరద తాకిడికి నియోజకవర్గంలో సుమారుగా 16 వేల ఎకరాలలో పంట నష్టం జరిగి అన్నదాతలు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని. పదుల సంఖ్యలో ఇల్లు కూలిపోగా ఎక్కువఇళ్లలోకి నీరు చేరి నిత్యవసర వస్తువులతో పాటు విలువైన సామాను. డాక్యుమెంట్లు నీటిపాలైనప్పటికీ అధికార ప్రజాప్రతినిధులు అధికారులు కంటి తుడుపు చర్యలు కూడా చేపట్టలేదన్నారు.. సదరు ప్రజాప్రతిథులు కంటి తుడుపుగా పరామర్శించడమే కానీ పిడికెడు బియ్యం కూడా సాయం చేయలేదని విమర్శించారు.. అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల కోసం కోట్లు కుమ్మరించే ఉత్తమ్ దంపతులు కన్నబిడ్డలు లాంటి బాధితులకు కనీస సాయం చేయకపోవడం శోచనీయమన్నారు... కోదాడ మండలంలోని నెమలిపురి గురుకుల పాఠశాలలో నీరు చేరి విద్యార్థులు అరచేతుల్లో ప్రాణం పెట్టుకుని బిక్కుబిక్కుమన్నారని చుట్టుపక్కల వారి సాయంతో తమ ఇళ్లకు చేరుకున్నారని గుర్తు చేశారు.... ఇప్పటికే మూడు నెలల నుంచి ప్రజలు విష జ్వరాలతో ఇబ్బంది పడుతున్నారని.. ఇప్పుడుపారిశుద్ధ్య లోపంతో డెంగ్యూ లాంటి విష జ్వరాలు మరింత విజృంబి%శీ% చే అవకాశం ఉందన్నారు.. ప్రభుత్వ దవకానాలలో కనీస మందుల సరఫరా కూడా లేకపోవడంతో వేలాది రూపాయలు వెచ్చించి ప్రైవేటు దావకణాలను ఆశ్రయించాల్సిన దుస్థితి దాపరించిందన్నారు... వర్షాలకు బురదమైన కోదాడ పట్టణ వీధులలో కనీసం బ్లీచింగ్ కూడా చల్లలేని దుస్థితిలో మున్సిపాలిటీ ఉందని ఎద్దేవా చేశారు.. పంట నష్టాన్ని నిక్కచ్చిగా అంచనా వేసి పరిహారాన్ని చెల్లించడంతోపాటు. ఇల్లు కూలిన ... పాక్షికంగా ఇండ్లు ధ్వంసం అయిన బాధితులకు భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్రెడ్డి. ఎమ్మెల్యే పద్మావతి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.... ఈ విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నయీమ్ ,చిలుకూరు ,అనంతగిరి మండల పార్టీ అధ్యక్షులు జానకి రామాచారి , నల్ల భూపాల్ రెడ్డి, నాగరాజు, తాళ్లూరు శ్రీనివాస్ ,గట్ల కోటేశ్వరరావు, బిక్షం ,కృష్ణ ,లలిత, భాగ్యమ్మ, నాగమణి, పాల్గొన్నారు.

# కొలువుదీరిన గణనాథుడు

- వినాయక నవరాత్రి ఉత్సవాలు
- మండపాల వద్ద ప్రత్యేకపూజలు



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 9(నినాదం న్యూస్) :** జిల్లాల్లో వినాయక నవరాత్రోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వాడవాడలా లంబోదరుడి ప్రతిష్ఠలు నిర్వహించారు.భక్తులు గణేష్ దీక్షలు చేపట్టారు. భక్తులు గణేష్ స్మరణతో నగరం మార్మోగింది. వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా శనివారం వినాయక విగ్రహాలను నెలకొల్పారు. ఉదయం నుంచినగరంలో వేలాదిగా విగ్రహాలను మేళతాళాలతో ఆయా మండపాలకు తీసుకువచ్చి ప్రతిష్టించారు.బ్యాండు మేళాలు కోలాహలంగా ఊరేగింపు నిర్వహించారు. పలు సంఘాల గణపతి మండలాల్లో ఒకేరకమైన దుస్తులను ధరించి చూపరులను అకట్టుకున్నారు. నగరంలో అనాదిగా వస్తున్నసాంప్రదారుం కొనసాగిస్తూ పెద్ద రామ్ మందిరాల వద్ద పూజలు నిర్వహించి అయా మండపాలకువినాయక విగ్రహాలను తరలించారు. గణపతి మండల నిర్వాహకులు ప్రత్యేకంగా అలంకరించినగద్దెలపై ప్రతిష్టాపన చేశారు. పలు ప్రాంతాల్లో సమీపాన ఉన్న ఆలయాల వద్దకుతీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి అయా మండపాలకు తరలించారు. ఉదయం నుంచి రాత్రివరకు విగ్రహ ప్రతిష్టా పనులు కొనసాగాయి. నగరంలోని గాజుల పేట్, శివాజీ నగర్, వినాయక్ నగర్, కుమార్ గల్లీవర్ని చౌరస్తా, మున్నూరు కాపు సంఘం దుబ్బ,పోచమ్మ గల్లి తదితర ప్రాంతాల్లోవిగ్రహాలను ఏర్పాటుచేశారు. నగరంలో పలు కాలనీల్లో వినాయక విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. ఈ సంవత్సరం కాలనీలలో వినాయకమండపాలు ఏర్పాటు చేశారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలోనివినాయక ఆలయాలలో ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీఅధ్వర్యంలో అర్చకులు విశేష పూజలు చేశారు. సార్వజనీక్ గణేష్ మండలి బంటు గణేష్అధ్వర్యంలో విశేష పూజ కార్యక్రమం నిర్వహించారు. గణపతికి పంచామృతాభిషేకం నూతనవస్త్రాలంకరణ చేశారు. ఆలయ అర్చకులు పశుపతిశర్మ అధ్వర్యంలో వినాయక వ్రతం నిర్వహించారు. గాయత్రి నగర్, సిద్ధి వినాయక, బ్రహ్మపూరిలోనివరసిద్ధి వినాయక, గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు, రఘునాధ చెరువు వద్ద గల వినాయక ఆలరుంలోప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ప్రభాకర్ పటేల్



**జమ్మికుంట, సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్) :**
జమ్మికుంట మండలంలోని గండ్రపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆశాడపు రాజయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్న గండ్రపల్లె సేవాసమితి అధ్యక్షులు గాదె ప్రభాకర్ పటేల్. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రాజయ్య కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా 25 కిలోల బియ్యం తో పాటు దాతల సహకారంతో రెండు వేల రూపాయల నగదును అందించి ఆ కుటుంబానికి అండగా నిలిచిన ప్రభాకర్ పటేల్. గతంలో కూడా గడ్రపల్లి సేవా ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచి తన వంతు సహాయ సహకారాలు అందించిన మానవతావాది ప్రభాకర్ పటేల్. ఆదివారం బాధిత కుటుంబానికి బియ్యంతో పాటు అచ్యుతరావు ద్వారా రెండు వేల రూపాయల నగదును మృతుడి భార్య పిల్లలకు అందజేశారు. ప్రజా సమస్యల పట్ల నిరంతర పోరాటం చేస్తూ బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్న ప్రభాకర్ పటేల్ ను గ్రామస్తులు అభినందించారు.

# జోస్ అలుక్కాస్ సేవలు అభినందనీయం

- నగర మేయర్ దండు నీతు కిరణ్
- మేయర్ చేతుల మీదుగా ప్రభుత్వ పాఠశాలకు డిజిటల్ బోధన సామాగ్రి అందజేత



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్) :**
సువర్ణ వజ్రాభరణాలవ్యాపార రంగంలో అగ్రగామి ఉన్న జోస్ అలుక్కాస్ జువెలరీ సంస్థ ప్రభుత్వ పాఠశాలకు చేయూతను అందించడం అభినందనీయమని నగర మేయర్ దండు నీతూ కిరణ్ అన్నారు. ఆదివారం జోస్ అలుక్కాస్ జువెలరీ షోరూంలో సి ఎస్ ఆర్ ఫండ్ ద్వారా ప్రభుత్వ పాఠశాలకు డిజిటల్ బోధన సామాగ్రి అందజేత చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన నగర మేయర్ దండు నీతూ కిరణ్ మాట్లాడుతూ జోస్ అలుక్కాస్ 60 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ పాఠశాలకు సిఎస్ఆర్ పండ్ ద్వారా వసతులు కల్పిస్తుందన్నారు. ఖలీల్ వాడి ప్రభుత్వ పాఠశాలకు రూ. 2.80 లక్షల విలువచేసే డిజిటల్ టీవీలు, సీసీ కెమెర సిస్టం, ఫర్నిచర్ తదితర వసతులు అందజేశారని వివరించారు. అలాగే జండాగల్లి ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు రూ. ఒక లక్ష 92 వేల రూపాయల వ్యయంతో డిజిటల్ స్మార్ట్ టీవీ, మైక్ సెట్, మినరల్ వాటర్ ప్లాంట్, బుక్ సెల్ఫ్ అందజేయడం జరిగిందన్నారు. దీంతో నిరుపేద విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. సహకారం అందించిన సంస్థ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయా పాఠశాల హెడ్మాస్టర్లకు సిఎస్ఆర్ పండ్ చెక్కులను నగర మేయర్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ధనీష్, అసిస్టెంట్ మేనేజర్ సజయ్, అకౌంట్స్ మేనేజర్ సజేష్, ప్రభుత్వ పాఠశాల హెడ్మాష్టర్లు రాంచందర్ గైక్వాడ్, వాసుదేవరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ లో 20 కిలోల గంజాయి పట్టివేత

### -గంజాయి సరఫరా చేస్తే కఠిన చర్యలు తప్పవు

### -హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి.



**జమ్మికుంట, సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్):**
హుజురాబాద్ బస్టాండ్ సమీపంలో నిషేధిత గంజాయిని సరఫరా చేస్తున్న ఇద్దరు యువకులను అరెస్టు చేసిన హుజురాబాద్ పోలీసులు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో హుజరాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి పట్టణ సిఐ తిరుమల్ గౌడ్ మాట్లాడుతూ,ప్రభుత్వం అక్రమంగా తరలిస్తున్న మాదక ద్రవ్యాలపై గట్టి నిగా పెట్టిందని ఎవరైనా నిషేధిత గంజాయి లాంటి మాదక ద్రవ్యాలను అమ్మిన కొనిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గంజాయి నిర్మూలనలో భాగంగా కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి ఆదేశాల మేరకు పోలీసులు గంజాయి పట్టుకోవడంలో ఆపరేషన్ నిర్వహించారు. వరంగల్ నుంచి హుజురాబాద్ కి గంజాయిని తీసుకొస్తున్న ఇద్దరు యువకులను పక్క సమాచారం మేరకు హుజురాబాద్ సిఐ తిరుమల్ గౌడ్, ఎస్సై యునస్ మహమ్మద్ అలీలు తన సిబ్బందితో కలిసి గంజాయి తరలిస్తున్న యువకులను అదుపులోకి తీసుకొని విచారించగా వీరి వద్ద నుంచి సుమారు 20 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని ఏసిపి శ్రీనివాస్ జి తెలిపారు. దాని విలువ సుమారు నాలుగు నుంచి ఐదు లక్షలు ఉంటుందని అంచనా వేస్తున్నారు. అనంతరం హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒరిస్సా రాష్ట్రంలోని మల్కంగిరి జిల్లా వాసులైన అర్జున్ తనుగుల, సుభాష్ సీసా, పక్కపక్క గ్రామస్తులైన వీరిద్దరూ ఇంటర్మీడియట్ పూర్తి చేసి కాలిగా ఉండేవారని అన్నారు. గత ఐదు,ఆరు సంవత్సరాల నుంచి అక్కడ ప్రాంతంలో భూములలో గంజాయి పండిస్తూ మొదట అక్కడే దళారీలకు విక్రయించేవారని అన్నారు. అక్కడ అమ్మితే కేవలం కిలోకి కేవలం 2000 రూపాయలు మాత్రమే వస్తున్నాయని ఆలోచించి, తామే స్వయంగా అమ్మితే కిలోకు 20 వేల వరకు డబ్బులు వస్తాయని ఆలోచనతో గంజాయి అమ్మడం మొదలుపెట్టారని తెలిసిందన్నారు. డబ్బులు తక్కువ వస్తున్నాయని ఆలోచించి అధిక డబ్బులకు విక్రయించాలని ఉద్దేశంతో ఒరిస్సా నుంచి విశాఖపట్నం మీదుగా హుజురాబాద్ చేరుకున్నారని అన్నారు. ఇక్కడ కళాశాలలు ఎక్కువ ఉండడంతో విక్రయిస్తే అధిక మొత్తం వస్తుందని ఆలోచనతో వచ్చారని విచారణలో తేలిందని అన్నారు. గత రెండు నెలల క్రితమే హుజురాబాద్లో సుమారు 60 మంది యువకులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని ఇందులో చాలామంది యువకులే ఉన్నారని అన్నారు. యువకుల పట్ల తల్లిదండ్రులతోపాటు కాలేజీ యాజమాన్యం కూడా దృష్టి కేంద్రీకరించాలని విజ్ఞప్తి చేశారు. గంజాయి మత్తులో యువకులు తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. గంజాయిని పట్టుకున్న సీఐ తిరుమల గౌడ్, ఎస్సై యూనస్ మహమ్మద్ అలీ తోపాటు పోలీస్ బృందానికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# సాయుధ రైతాంగ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులే: సిపిఐ



**వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08 (నినాదం న్యూస్):**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి వారసులు ముమ్మాటికి కమ్యూనిస్టులేనని సిపిఐ వనపర్తి పట్టణ కమిటీ కార్యదర్శి జే. రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాలకృష్ణ, భారత జాతీయ మహిళా సమాఖ్య ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు కళావతమ్మ అన్నారు. ఆదివారం వనపర్తి సిపిఐ కార్యాలయంలో ఎర్రకురుమయ్య అధ్యక్షతన పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలలో 'బాంచన్ ని కాల్మొక్త'అనే సామాన్య ప్రజలను గ్రామ గ్రామాన చైతన్యం చేసి పోరాట వీరులుగా తీర్చిదిద్దింది కమ్యూనిస్టులేన్నారు. ఆ పోరాటానికి నాయకత్వం వహించింది కూడా కమ్యూనిస్టు లేనన్నారు. నిజాం పాలన నుంచి తెలంగాణను విముక్తం చేసి, దేశంలో దేశంలో విలీనానికి కృషి చేసింది కమ్యూనిస్టులు అని స్పష్టం చేశారు. తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిందన్నారు. దాన్ని బిజెపి హిందూ ముస్లిం పోరాటంగా వక్రీకరించే కుట్ర చేస్తుందని, తిప్పి కొట్టాలన్నారు. విలీనం, విమోచనం, విద్రోహం ఏ పేర్లతో నిజాం, నిజాం తాబేదారులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు వీరు లేనన్నారు. విలీనం, విద్రోహం, విమోచనం పేరు ఏదైనా పోరాడింది ప్రజలను నిజాం నుంచి రక్షించింది కమ్యూనిస్టు పార్టీలేనని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరును వక్రీకరించే కుట్రలను తిప్పికొట్టేందుకు, సెప్టెంబర్ ఒకటవ తేదీ నుంచి 17వ తేదీ వరకు పోరాట వారోత్సవాలకు సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపునిచ్చిందని జిల్లాలో విజయవంతం చేయాలని కోరారు. పి కళావతమ్మ, ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎత్తం మహేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరేష్, భారత జాతీయ మహిళా సమాఖ్య పట్టణ అధ్యక్షులు జయమ్మ తదితరులు పాల్గొన్నారు

# సామాజిక సేవలో ఐదిండ్ల శ్రీనివాస్


- గణపతి విగ్రహ ప్రతిష్టపనకు రూ.4లక్షలు వితరణ
- గత ఐదేళ్లుగా వినాయక చవితికి భారీగా వితరణ
- నిరుపేదలకు సైతం ఆర్థిక చేయుత





**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 08(నినాదం న్యూస్):**
భూత్పూర్ మున్సిపాలిటి పరిధిలోని అమిస్తాపూర్ కు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి, బిజెపి పార్టీ నాయకులు కేంద్యాల ఇదిండ్ల శ్రీనివాస్ సామాజిక సేవ చేయడంలో ముందంజలో దూసుకుపోతున్నారు. ప్రతి ఏటా భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని యువతను ప్రోత్సహిస్తూ గణపతి విగ్రహ ప్రతిష్టాపనకు తన వంతు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారు. శనివారం మొదలైన వినాయక చవితి వేడుకల్లో భాగంగా మున్సిపాలిటీలోని ఆయా కాలనీలో యువత ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్టాపనకు కేంద్రాల శ్రీనివాస్ దాదాపు రూ. 4 లక్షల వరకు విగ్రహ ప్రతిష్టాపన ఏర్పాటుకు వితరణ అందజేశారు. ఒక్కో మండపానికి వేల రూపాయలు అందజేస్తూ యువతకు వెన్నంటి ఉంటూ ముందుకు నడిపిస్తున్నారు. గత ఐదేళ్లుగా భూత్పూర్ మున్సిపాలిటీలోని అమిస్తాపూర్ లో వినాయక చవితి కార్యక్రమం ఆనందోత్సవాల మధ్య జరుపుకునేలా యువతకు భరోసా కల్పిస్తూ ముందుకు కదులుతున్నారు. అంతేకాకుండా ఆర్థికంగా వెనుకబడిన నిరుపేదల పిల్లలకు, చదువులకు, వైద్య సేవల కోసం తన వంతు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. నిరుపేద కుటుంబంలో పుట్టి పెరిగి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఈ స్థాయికి వచ్చిన తనకు నిరుపేదల కష్టసుఖాలు తెలుసునని, ప్రతి ఒక్కరు కష్టపడి ఓ లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు కదిలితే ఏదైనా సాధించవచ్చని ఆయన యువతకు పిలుపునిచ్చారు.ఆదివారం అమిస్తాపూర్ లోని గాంధీ నగర్ లో ఏర్పాటుచేసిన వినాయక పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంకలి లింగం రాజగోపాల్ రెడ్డి, శ్యాంసుందర్ పాల్గొన్నారు

## పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్, సెప్టెంబర్ 8(నినాదం న్యూస్ )**
నూతన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ టిపిసిసి అధ్యక్షుడిగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను హైదరాబాదులోని తన నివాసంలో శనివారం రాత్రి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ కు బోకే అందించి శాలువా కప్పి రాజేందర్ రావ్ సన్మానం చేశారు. ఎన్ఎస్యు ఐ నుంచి కాంగ్రెస్ పార్టీలో అంచలంచెలుగా ఎదిగి పీసీసీ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడిగా, ఎమ్మెల్సీగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మహేష్ కుమార్ గౌడ్ అహర్నిశలు కృషి చేశారని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తారనే ఉద్దేశంతో కాంగ్రెస్ హై కమాండ్ పిసిసి అధ్యక్షుడిగా కీలక బాధ్యతలు అప్పగించిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ మరింత పటిష్టవంతంగా తయారవు తుందని ధీమా వ్యక్తం చేశారు. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో గడపగడపకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తామని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థలతోపాటు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించేలా మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కష్టపడి పని చేస్తామని వెల్లడించారు. బడుగు బలహీన వర్గాలు పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. ఇందుకు బీసీ నేతకు బీసి అధ్యక్ష పదవి కట్టబెట్టడమే నిదర్శనమని తెలిపారు. ఎన్ ఎస్ యు ఐ నుంచి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన మహేష్ కుమార్ గౌడ్ కు వెలిచాల రాజేందర్ రావు మరోసారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఫిజియోథెరపిస్టుల సేవలు అమూల్యం

### -ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవంలో మానేరు విద్యా సంస్థల అధిపతి కడారి అనంతరెడ్డి



**కరీంనగర్, సెప్టెంబర్ 8(నినాదం న్యూస్ ):**
నేటి ఆధునిక సమాజంలో ప్రజారోగ్య పరిరక్షణ మహాయజ్ఞంలో ఫిజియోథెరపిస్టుల సేవలు అమూల్యమని, వారు చేస్తున్న వైద్య ఆరోగ్య సేవలతో దీర్ఘకాలిక సమస్యలకు తగు పరిష్కారాలు లభిస్తున్నాయని ప్రవాసీ రెడ్డి పేరెంట్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు, మానేరు విద్యా సంస్థల అధిపతి కడారి అనంతరెడ్డి అన్నారు. ఈ రోజు ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని నగరంలో సాయి ఫిజియోథెరపీ సెంటర్ ఆవరణలో నిర్వహించిన ప్రపంచ ఫిజియోథెరపీ దినం సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రవాసీ రెడ్డి పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 6 లక్షలకు పైగా ఫిజియోథెరపిస్టులు దీర్ఘకాలిక సమస్యలు, ప్రమాద సమయాల్లో గాయాలు, కీళ్ళ నొప్పి, వెన్ను నొప్పి, కండరాలు/శరీర అవయవాల పట్టి వేత, క్యాన్సర్, పునరావాస సేవలు లాంటి పలు అనారోగ్యాలను నయం చేయడంలో అసమాన్య వైద్య సేవలు అందిస్తున్నారని కొనియాడారు. సాయి ఫిజియోథెరపీ కేంద్ర నిర్వహకులు ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ డా: ఎం ఎన్ రెడ్డి మాట్లాడుతూ 2వ ప్రపంచ యుద్ధ సమయంలో ప్రచారంలోకి వచ్చిన ఫిజియోథెరపీ విభాగం దినదినం విస్తృతపడుతూ నేడు అన్ని నగరాల్లో, మేజర్ గ్రామపంచాయితీల్లో సేవలను అందించడం జరుగుతున్నదని అన్నారు. సంస్థ కార్యదర్శి తుమ్మల రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఫిజియోథెరపీ విభాగం పట్ల ప్రజల్లో మరింత అవగాహన కలిగించే విధంగా కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా ప్రవాసీ రెడ్డి పేరెంట్స్ అసోసియేషల్ పాలక మండలి సభ్యులు ప్రముఖ ఫిజియోథెరపిస్టును సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డా: బుర్ర మధుసూదన్ రెడ్డి, తుమ్మల రమేష్ రెడ్డితో పాటు సంఘ సభ్యులు జి జనార్ధన్ రెడ్డి, కె రాజెందర్ రెడ్డి, సిహెచ్ రాజి రెడ్డి, ఇంజనీర్ బుచ్చి రెడ్డి, బండ కిషన్ రెడ్డి, వి అంజనా రెడ్డి, సిహెచ్ రమేష్ రెడ్డి, గంగా రెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఉన్నంత కాలం మీ సమస్యలు తీరవు

- ప్రజా సమస్యలపై ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడే వాళ్లకు నేను సంపూర్ణంగా మద్దతిస్తా
- టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏవీఎన్ రెడ్డికి జోడీని గెలిపించండి
- కరీంనగర్ తపస్ 'గురు వందనం'లో పాల్గొని పలువురు ఉత్తమ టీచర్లను సన్మానించిన కేంద్ర మంత్రి

**కరీంనగర్, సెప్టెంబర్ 8(నినాదం న్యూస్):**



మీకోసం మేం కొట్లాడినం. పీఆర్సీ, డీఏ, బదిలీలు, ప్రమోషన్ల కోసం మేం యుద్ధం చేసినం. 317 జీవోపై ఏకంగా జైలుకు వెళ్లినం. కానీ కాంగ్రెస్ కు ఓటేసి గెలిపించారు. కాంగ్రెస్ పాలనలో మీకు ఒరిగిందేమిటి?" అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్రంలోని ఉపాధ్యాయ సంఘాలను ప్రశ్నించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ దొందూ దొందే. పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లుంది పరిస్థితి. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన సర్కార్ వల్ల సమస్యలు పరిష్కారమయ్యే అవకాశమే లేదు. మళ్లీ రొడ్డెక్కి యుద్ధం చేస్తేనే మీ సమస్యలు పరిష్కారమవుతాయి. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్యబద్దంగా మీరు చేసే పోరాటాలకు నేను మద్దతిస్తా అని స్పష్టం చేశారు.కరీంనగర్ కలెక్టరేట్ లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన గురు వందనం కార్యక్రమంలో బండి సంజయ్ తోపాటు టీచర్ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, తపస్ రాష్ట్ర నాయకులు కట్టా రాజేశ్వర్, హనుమంతరావు, తిరుపతిరావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ,ఇక్కడికి వస్తే క్లాస్ రూంలో ఉన్నట్లుంది. తల్లిదండ్రుల తర్వాత అత్యంత ప్రాధాన్యత గురువులదే. అందుకే మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్య దేవోభవ అనే సూక్తిని మనమంతా వింటూనే ఉన్నాం. ఆ స్థానంలో ఉన్న మీ అందరికీ ముందుగా గురువందనం సమర్థించుకుంటున్నాను. తపస్ చేస్తున్న సేవలు అభినందనీయం.

# నవరాత్రి ఉత్సవాల్లో బిజీబిజీగా గడిపిన కేంద్ర మంత్రి బండి సంజయ్

- శాస్త్రీరోడ్ గణేశ్ మండపంవద్ద బండి సంజయ్‌కు ఎదురైన మంత్రి పొన్నం
- గంజ్ వరసిద్ధి వినాయక మండపం వద్ద సంజయ్ ను కలిసిన గంగుల, సునీల్ రావు
- కరీంనగర్ లోని ప్రసిద్ది గణేశ్ మండపాలను దర్శించుకున్న సంజయ్



**కరీంనగర్, సెప్టెంబర్ 8(నినాదం న్యూస్ ):**
గణేశ్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లో శనివారం పలు గణేశ్ మండపాలను సందర్శించారు. ఉత్సవాల తొలిరోజు నగరంలోని ప్రసిద్ది గాంచిన పలు గణేశ్ మండపాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత రాంనగర్ లోని మిత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అక్కడికి వచ్చిన భక్తులకు అభివాదం చేస్తూ సెల్ఫీలు దిగుతూ కొద్దిసేపు గడిపారు. అక్కడి నుండి మర్వాడీ మందిర్ వద్దకు వెళ్లి రాజస్తాన్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పా చేసిన గణేశ్ ను దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఏర్పాటు చేసిన మ్యాజిక్ షో, ఏడుకొండల వెంకటేశ్వరస్వామి నమూనా మందిరాన్ని తిలకించారు. అందరికీ అభివాదం చేస్తూ, శాస్త్రీ రోడ్ లో వైశ్య కమ్యూనిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని దర్శించుకున్నారు. భారీ ఎత్తున తరలివచ్చిన భక్తులు బండి సంజయ్ వద్దకు తరలివచ్చి సెల్ఫీలు దిగారు. సరిగ్గా అదే సమయంలో రాష్ట్ర రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అక్కడికి వచ్చారు. మర్యాదపూర్వకంగా ఇద్దరూ ఒకరికొకరు కరచాలనం చేసుకున్నారు. అనంతరం అందరికీ అభివాదం చేస్తూ బండి సంజయ్ గంజ్ వద్దకు రాగా మాజీ మేయర్ రవీందర్ సింగ్ ఎదురై అభివాదం చేశారు. అనంతరం వరసిద్ధి వినాయక మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తుండగా మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యుడు గంగుల కమలాకర్, నగర మేయర్ సునీల్ రావు అక్కడికి వచ్చారు. పూజలందుకుని వరసిద్ధి వినాయకుడి ఆశీస్సులు అందుకున్న అనంతరం గంగుల కమలాకర్, సునీల్ రావులకు బండి సంజయ్ అభివాదం చేశారు. కాసేపు అక్కడే గడిపిన బండి సంజయ్ అందరికీ అభివాదం చేస్తూ మండపాల వద్దకు సాగారు. మరోవైపు గణేశ్ మండపాల వద్ద పొన్నం ప్రభాకర్, గంగుల కమలాకర్ లు బండి సంజయ్ కు ఎదురుపడటం, ఒకరికొకరు పలకరించుకోవడం చూసి న అక్కడున్న భక్తులంతా 'చాన్నాళ్ల తరువాత వాళ్లు ఒకరికొకరు ఎదురుపడ్డరు. అని చర్చించుకోవడం విశేషం.

## ప్రశాంతమైన వాతావరణంలో కొలువుదీరిన వినాయకులు





- గ్రామ గ్రామాన వాడ వాడ ల ప్రత్యేక పూజలు చేసిన భక్తులు
- గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి
- జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి

**జమ్మికుంట, సెప్టెంబర్ 8(నినాదం న్యూస్) :**
గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని జమ్మికుంట పట్టణ, మండల పరిధిలో భక్తి శ్రద్ద ల మధ్య వినాయకులను ప్రతిష్ఠించు కోని ప్రజలందరూ ప్రత్యేక పూజలు చేశారు. జమ్మికుంట పట్టణ, మండల పరిధిలో సుమారు 100 వినాయక విగ్రహాలను గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు ప్రభుత్వ అనుమతి తీసుకుని ఏర్పాటు చేసుకున్నట్లు పట్టణ సీఐ వరగంటి రవి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రతి గ్రామంలోనూ మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో ప్రజలు భక్తిశ్రద్ధలతో వినాయక ప్రతిమను ప్రతిష్ఠించుకోని ప్రత్యేక పూజలు చేసుకున్నారని ఆయన తెలిపారు. అదేవిధంగా నవరాత్రి ఉత్సవాలను కూడా అంతే ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించు కొని భక్తిశ్రద్ధలతో పూజలు చేసి ఆ గణపతి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. శనివారం జమ్మికుంట పట్టణంలోని శివ నగర్ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి దగ్గర భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు డింగరి హరి ప్రసాదాచార్య ల చేతుల మీదుగా స్వామివారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శివనగర్ కాలనీ నివాసులు ప్రత్యేక పూజలు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

## గణనాథుడికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రత్యేక పూజలు

- హిందూ బంధువులందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన సంజయ్
- విఘ్నాలన్నీ తొలగి ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించే శక్తిని ప్రసాదించాలని ప్రార్థించిన కేంద్ర మంత్రి
- పూజల అనంతరం గణనాథుడితో సెల్ఫీ దిగిన బండి సంజయ్



**కరీంనగర్, సెప్టెంబర్ 7(నినాదం న్యూస్ ):**
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లోని మహాశక్తి ఆలయంలో గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారుల వేద మంత్రోచ్చారణల మధ్ మంగళ హారతి పట్టి విఘ్నేశ్వరుడి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం అక్కడున్న భక్తుల కోరిక మేరకు వినాయకుడితో బండి సంజయ్ సెల్ఫీ తీసుకున్నారు. ఈ సందర్భంగా హిందూ బంధువులందరికీ బండి సంజయ్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. హిందువుల ఐక్యతే లక్ష్యంగా, హిందూ జాగరణనే ధ్యేయంగా లోకమాన్య తిలక్ ప్రారంభించిన గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా దిగ్విజయవంతం కావాలని ఆకాంక్షించారు. గణనాథుడి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలకు ఎదురవుతున్న విఘ్నాలన్నీ తొలగిపోవాలని ఆకాంక్షించారు. ప్రజలంతా సకల సంపదలతో, సుఖ సంతోషాలతో అభివృద్ధివైపు పయనించే శక్తిని ప్రసాదించాలని గణనాథుడిని వేడుకున్నారు.

# స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం





**జమ్మికుంట, సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్) :**
జమ్మికుంట పట్టణానికి చెందిన నిమ్మ కుమార్ అనే యువకుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అతని స్నేహితులు కుమార్ కుటుంబ సభ్యులకు 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. కుమార్ తో పాటు పదవ తరగతి చదువుకున్న 92 - 93 బ్యాచ్ మిత్రులు ఆదివారం మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపి 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి స్నేహం అంటే ఇదేరా అని నిరూపించారు. నిరుపేద కుటుంబానికి చెందిన కుమార్ డ్రైవర్ గా పని చేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఇటీవల అనారోగ్యంతో కుమార్ మృతిచెందగా అతని స్నేహితులు కుమార్ కుటుంబాన్ని ఆదుకోవాలని నిర్ణయించుకొని తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు చిన్నింటి నాగేంద్ర పొనగంటి ప్రభాకర్ అయిత వేణుగోపాల్ రాజ్ కుమార్ జూపాక శ్రీనివాస్ రాజ్ కుమార్ రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

**మృతుడి కుటుంబానికి సాటి డ్రైవర్ల చేయూత...**
ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నిమ్మ కుమార్ కుటుంబానికి తన సహచర డ్రైవర్లు 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులను కలిసి వారు 15 వేల రూపాయలను అందించి మానవత్వం చాటుకున్నారు.

## హుజురాబాద్‌లో ఘనంగా అంతర్జాతీయ అక్షర దినోత్సవం

**జమ్మికుంట, సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్) :**
హుజురాబాద్ పట్టణంలో అంతర్జాతీయ అక్షర దినోత్సవం సందర్భంగా స్వేరో స్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ తీసి అక్షరాస్యత పై అవగాహన కల్పించారు. ఆదివారం అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా స్వేరో స్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ తీసి అక్షరాస్యత పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ధనం ఉన్న కరిగిపోతుందని అక్షర జ్ఞానం తో చీకటిని పారద్రోలి ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నిండుతాయని వారు అన్నారు. చదువుకు మించిన ఆస్తి ఏది లేదని ప్రతి ఒక్కరు అక్షరం నేర్చుకుని తమ తలరాతలు మార్చుకోవాలని వారు సూచించారు. అన్ని దానాల లో కెల్లా అక్షర దానం గొప్పదని వారు ఈ సందర్భంగా తెలిపారు. భారతదేశంలో 100% అక్షరాస్యత సాధించిన రాష్ట్రం కేరళ అని వారు తెలిపారు. చదువుకుంటే ప్రపంచంలో ఎక్కడైనా హుందాగా బ్రతకవచ్చనని చదువుకుంటే ఎక్కడైనా నిలబడి మాట్లాడే సత్తా ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్ర రాజు స్వేరో గొర్రె చిరంజీవి ఆకినపల్లి ప్రవీణ్ ఆకినపల్లి వెంకటేశ్వర్లు మిడిదొడ్డి సంపత్ పొలాల నరేందర్ ఈసంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## జమ్మికుంట ఎస్సైగా జన్ను ఆరోగ్యం

**జమ్మికుంట సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్):**
జమ్మికుంట పట్టణ ఎస్సైగా జన్ను ఆరోగ్యం శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం జమ్మికుంట ఎస్సైగా విధులు నిర్వహించిన ఈ వివేక్ తిమ్మాపూర్ పోలీస్ స్టేషన్ కు బదిలీ కాగా జన్ను ఆరోగ్యం సైదాపూర్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహించి అక్కడినుండి బదిలీపై జమ్మికుంట పోలీస్ స్టేషన్ కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి పోస్టింగ్ 2016లో బీర్పూర్ లో చేయడం జరిగిందని తెలిపారు. ప్రజల శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు.



## రసాయన ఎరువుల వాడకంతో పంట ఉత్పత్తులు విషతుల్యం...

### -మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ పోరండ్ల శివసాయి



**జమ్మికుంట సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్):**
పంట సాగులో రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం ఆవుతున్నాయని వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ పోరండ్ల శివ సాయి అన్నారు.కొత్తపల్లిలో ఆయన రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయని మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయని పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ పేర్కొన్నారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు .వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ టర్బో , కే జి ఎఫ్6 లాంటి వాటితో అధిక దిగుబడులు సాధించవచ్చునని ఆయన తెలిపారు.

## ఊరూ,వాడా కొలువుదీరిన గణనాథులు



**వెల్గటూర్,సెప్టెంబర్08(నినాదం న్యూస్):**
జై జై గణేశా.. జై కొడతా గణేశా అంటూ మండలంలోని గ్రామాలు, వాడలు నినాదాలతో హోరెత్తిస్తున్నారు.గణేష్ నవరాత్రుల సందర్భంగా వినాయక చవితి శనివారం రోజున భక్తి భావం,ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.వినాయకుని విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్తూ శోభాయమానంగా అలంకరించిన మండపాల్లో ప్రతిష్టించారు.భక్తులు బొజ్జ గణపయ్య విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజులు పాటు గణేష్ ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి.వీటి కోసం యువత,ఉత్సవ,కుల సంఘాల కమిటీలు అన్ని ఏర్పాట్లు చేశారు.మండల కేంద్రంలో వీరా నాని,హనుమాన్,బజరంగ్,బాల్ గణేష్,ఆర్య వైశ్య,పద్మశాలి తదితర అన్ని యువజన సంఘాలలో గణేష్ ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు.పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలే ముద్దు అంటూ గత కొన్నేళ్లుగా వెల్గటూర్ మండల కేంద్రంలోని కౌండిన్య యూత్ సభ్యులు మట్టి విగ్రహాలని ప్రతిష్టించడం ఆనవాయితీగా వస్తోంది.ధర్మపురి సిఐ రామ్ నరసింహ రెడ్డి,స్థానిక ఎస్సై ఉమా సాగర్ తో కలిసి శనివారం రోజున మండల కేంద్రంలోని వీరా నాని యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథున్ని సందర్శించారు.శాంతి సామరస్యంతో,భక్తి శ్రద్ధలతో నవ రాత్రి వేడుకలను జరుపుకోవాలని మండల ప్రజలకు సిఐ సూచించారు.వినాయక చవితి సందర్భంగా వ్యాపార,వాణిజ్య సముదాయాలు భక్తులతో కిటకిటలాడాయి.

## గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

- గణపతి ఉత్సవాలలో డీజే సౌండ్ సిస్టం నిషేధం
- జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి

**జమ్మికుంట సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్):**
జమ్మికుంట పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాలలో గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వాహకులు భక్తులు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జమ్మికుంట సీఐ వరగంటి రవి అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం జమ్మికుంట పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాలలో గణపతి విగ్రహాలను ఉత్సవ కమిటీ నిర్వాహకులు శనివారం ప్రతిష్టించారని వినాయక విగ్రహాలు ప్రతిష్టించిన మండపాల దగ్గర ఎట్టి పరిస్థితుల్లో డీజే లు పెట్టరాదని సీఐ తెలిపారు. విగ్రహాలను ప్రతిష్టించిన దగ్గర రాత్రిపూట తప్పనిసరిగా ఉత్సవ కమిటీలో ఉన్న ఒక వ్యక్తి ఉండాలన్నారు. విద్యుత్ శాఖ అధికారుల నుండి విద్యుత్ కొరకు పర్మిషన్ తీసుకొని విద్యుత్తును వాడాలన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. అనుకోకుండా ఏదైనా అగ్ని ప్రమాదం జరిగినట్లయితే నివారించడం కొరకు అందుబాటులో నీటిని ఉంచుకోవాలన్నారు. వినాయక విగ్రహం ప్రతిష్టించిన వద్ద మద్యం సేవించరాదని దేవుని విగ్రహం వద్ద అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో పూజలు నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. ఉత్సవ కమిటీ సభ్యులకు వాట్సాప్ గ్రూప్ గా ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరికైనా ఏమైనా సమస్యలు ఉంటే ఆ గ్రూపులో తెలపాలని ఆయన సూచించారు. పోలీస్ శాఖ ఇచ్చిన నియమ నిబంధనలు ఉత్సవ కమిటీ పాటించాలని ఆయన తెలిపారు.

# తగినంత తగిలితేనే..



మన జీవితంలో కాంతి విడదీయలేని భాగం. వస్తువులను చూడటానికి ఉపయోగపడే కాంతి ఆరోగ్యాన్నీ ప్రభావితం చేస్తుంది. ఇక కాంతి సహజమైనా, కృత్రిమమైనా అది మన శారీరక, మానసిక ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. అయితే, ఆధునిక జీవితాల్లో సహజ కాంతి కంటే కృత్రిమ కాంతి ఆధిపత్యం చెలాయిస్తున్నది. ఫలితంగా నడివయసులోనే ఎందరో రకరకాల సమస్యలను ఎదుర్కొంటు న్నారు. ఆరోగ్యం విషయంలో కాంతి ప్రభావాన్ని అర్థం చేసుకుంటే ఎన్నో సమస్యలకు పరిష్కారం దొరికినట్టే! మన రోజువారీ జీవితాన్ని క్రమబద్ధీకరించడంలో సహజ కాంతిది కీలకపాత్ర. నిద్రించడం, మేల్కొనడం, హార్మోన్ల విడుదల, ఇతర శారీరక విధులను సూర్యకాంతి ప్రభావితం చేస్తుంది. పగటి వేళ సహజ కాంతిలో గడపడం వల్ల రోజువారీ జీవితం ఆరోగ్యకరంగా సాగిపోతుంది. శరీరం మీద తగినంత సూర్యకాంతి పడకపోతే విటమిన్ డి లోపం తలెత్తుతుంది. దీంతో ఆస్టియోపొరోసిస్, రోగ నిరోధక వ్యవస్థ బలహీనంగా స్పందించడం, కుంగుబాటు లాంటి సమస్యలు చుట్టుముడతాయి. సూర్యకాంతి మన శరీరంలో మూడ్‌ను క్రమబద్ధీకరించి, ఆనందాన్ని అనుభూతి చెందించే సెరటోనిన్ హార్మోన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. అందుకే సీజనల్ అఫెక్టివ్ డిజార్డర్ (ఎస్ఏడీ), ఇతర కుంగుబాటు రూపాల చికిత్సలో భాగంగా సహజకాంతిలో గడపాలని డాక్టర్లు సూచిస్తారు. అంతేకాదు సహజకాంతి పిల్లలు, యువతలో హ్రస్వదృష్టి (మయోపియా) ముప్పునుతగ్గిస్తుంది. పైగా సహజ కాంతిలో గడిపితే మయోపియా మరింత ముదర కుండా అడ్డుకట్టపడుతుంది.

**కృత్రిమ కాంతి...** ఆధునిక జీవితాల్లో ఎంతగా అవసరమైనప్పటికీ సుదీర్ఘకాలంపాటు కృత్రిమమైన కాంతిలో గడిపితే ఆరోగ్యంపై దుష్ప్రభావం పడుతుంది. డిజిటల్ తెరల నుంచి వచ్చే బ్లూలైట్, ఎల్ఈడీ బల్బులు, ఇతర బల్బులు కృత్రిమ కాంతి వనరులు. ఇవి మన జీవ గడియార క్రమాన్ని దెబ్బతీస్తాయి. ఇది నిద్రకు కారణమైన మెలటోనిన్ హార్మోన్ ఉత్పత్తిని అణచిపెడు తుంది. దీంతో నిద్ర పట్టకపోవడం, నాణ్యత తగ్గిపోవడం, నిద్రకు సంబంధించిన ఇతర రుగ్మతలు తలెత్తుతాయి. ఎక్కువసేపు కృత్రిమకాంతిలో గడిపితే కండ్ల మీద ఒత్తిడి పడుతుంది. కండ్లలో ఇబ్బందులు వస్తాయి. పొడిబారుతాయి. దీన్ని కంప్యూటర్ విజన్ సిండ్రోంగా వ్యవహరిస్తారు. రాత్రివేళల్లో కృత్రిమ కాంతిలో ఎక్కువసేపు గడిపితే దుష్పరిణామాలు ఎదుర్కో వాల్సి వస్తుంది. ఊబకాయం, గుండె రక్తనాళాల రుగ్మతలు, కొన్ని రకాలైన క్యాన్సర్ల ముప్పు పెరుగుదలకు కృత్రిమ కాంతికి సంబంధం ఉందని కొన్ని అధ్యయ నాలు పేర్కొన్నాయి. జీవ గడియార క్రమం, నిద్రా చక్రం దెబ్బతినడం వల్ల ఈ ప్రమాదాలు తలెత్తుతాయని పరిశోధకులు భావిస్తున్నారు. సహజకాంతి పడకపోవడం, ఎక్కువసేపు కృత్రిమకాంతిలో ఉండటం మానసిక ఆరోగ్యంపైనా ప్రతికూల ప్రభావం చూపుతుంది. భావోద్వేగాల్లో ఇబ్బందులు, ఒత్తిడి స్థాయిలు పెరగడం, కుంగుబాటు, ఆందోళనకు కూడా అవకాశం ఉంది.

## శాకాహారం నుంచి కూడా కొలాజెన్ ఉత్పత్తి

అవని

చర్మం, ఎముకలు, ఇతర కణజాలాన్ని ఆరోగ్యంగా, బలంగా ఉంచే ప్రొటీన్ కొలాజెన్. ఇది మన శరీరంలో సహజంగానే ఉత్పత్తి అవుతుంది. కానీ, మాంసాహారం దీని ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. కాబట్టి, మాంసం, ఎముకల పులుసు తింటేనే శరీరంలో కొలాజెన్ స్థాయులు పెరుగుతాయని చాలామంది నమ్ముతారు. శాకాహారం నుంచి కూడా శరీరంలో కొలాజెన్ ఉత్పత్తికి అవసరమైన పోషకాలు లభిస్తాయని ఇటీవలి అధ్యయనాల్లో తేలింది. మొక్కల నుంచి వచ్చే ఆహారం నుంచి కూడా శరీరంలో కొలాజెన్ స్థాయులు మెరుగుపడతాయి అంటున్నారు పోషకాహార నిపుణులు. ఇక కొలాజెన్ మాంసాహారంలోనే ఉంటుందనేది అపోహ మాత్రమే. దీనిని పప్పుధాన్యాలు, బాదం, జీడిపప్పు లాంటి ఎండుఫలాలు, గింజలు లాంటి మొక్కల నుంచి వచ్చే పదార్థాల నుంచి కూడా పొందవచ్చు. పైగా జంతు ఆహారం కంటే కొలాజెన్ ఉత్పత్తికి మొక్కల నుంచి వచ్చే ఆహారమే మంచిదనేది పోషకాహార నిపుణుల మాట. జంతుమాంసం (రెడ్ మీట్)లో ఉండే అడ్వాన్స్‌డ్ ట్కగ్లైకేషన్ ఎండ్ ప్రొడక్ట్స్ (ఏజీఈస్) కొలాజెన్‌ను ధ్వంసం చేస్తాయట. అదే మొక్కల ఆధారిత ఆహారాలు యాంటి ఆక్సిడెంట్లతో సమృద్ధంగా ఉంటాయి. ఇవి శరీరంలో కొలాజెన్ క్షీణించకుండా చూడటమే కాకుండా, ఆరోగ్యకరమైన కొలాజెన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తాయి. కొలాజెన్ ఉత్పత్తికి అవసరమైన మరో పోషకపదార్థం విటమిన్ సి. ఇది కొలాజెన్ శరీర కణాల్లో కలిసిపోవడంలో కీలకంగా వ్యవహరిస్తుంది. సిట్రస్ జాతి పండ్లు, క్యాప్సికం, ఆకుకూరలు విటమిన్ సి గనులు. కొలాజెన్ ఉత్పత్తి కోసం శాకాహారులు, వీగన్‌లకు ఈ తరహా ఆహారం మేలుచేస్తుంది. ఆహారంతోపాటు జీవనశైలి మార్పులు కూడా కొలాజెన్ ఉత్పత్తిలో ప్రభావం చూపుతాయి. ధూమపానం, ఎండలో గడపడం, అధిక చక్కెరలు, అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్స్, అధిక ఒత్తిడి స్థాయులు కూడా శరీరంలో కొలాజెన్ క్షీణతకు కారణమవుతాయి. మరోవైపు, బరువును తట్టుకునే వ్యాయామాలు కొలాజెన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తాయి. చర్మం, ఎముకలు బలంగా, ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి.



## ఇడ్లీల్లో ప్రొటీన్ అధికంగా ఉండాలంటే..!



బ్రేక్‌ఫాస్ట్ అనగానే సౌతిండియన్ క్లాసిక్స్ ఇడ్లీ, దోశలే ముందుగా అందరికీ గుర్తుకొస్తాయి. పోషకాలతో కూడిన ఈ అల్పాహారాలు గంటల కొద్దీ కడుపు నిండిన భావనను కలిగిస్తాయి. అయితే ఇడ్లీల్లో మన శరీరానికి శక్తిని అందించే ప్రొటీన్లు ఎంతవరకూ ఉంటాయనే వివరా లను ఆహార నిపుణులు క్రిష్ అశోక్ అందించారు. ఇడ్లీల్లో మినప పప్పు ఉండటంతో ప్రొటీన్ అధికంగా ఉంటుందనే అంచనాలు సరైనవి కాదని ఇవి మనం అనుకునే ప్రొటీన్ హీరోలు కావని అశోక్ చెబుతు న్నారు. ఇడ్లీలో ఒకటి నుంచి రెండు గ్రాముల మించి ప్రొటీన్ ఉండ దని, ఓ పూరీలో ఉండే ప్రొటీన్‌తో ఇది సమానమని చెప్పారు. ఇడ్లీ పిండిలో తగినంత పప్పు ఉండకపోవడం ప్రధాన కారణమని, ఇడ్లీ పిండిలో మూడొం తులు రైస్, ఓ వంతు మినపప్పు ఉంటుంది. ఇది చాలా తక్కువ పరిమాణమని క్రిష్ అశోక్ చెబుతు న్నారు. రెస్టారెంట్స్‌లో పప్పు శాతం ఇంకా తక్కువగా ఉంటుందని అన్నారు. అధిక ధర కారణంగా పప్పులను వారు మరింత తక్కువగా వాడతారని చెప్పారు. పప్పు కూడా ప్రొటీన్‌కు ముఖ్యమైన వనరు కాదని అన్నారు. ఇక ఇడ్లీలో ప్రొటీన్ అధికంగా ఉండాలంటే ఇడ్లీ పిండిలో రైస్ కంటెంట్‌ను తగ్గించి పప్పును ఎక్కువగా జోడించాలని సూచించారు. ప్రొటీన్ అధి కంగా ఉండేందుకు మినపప్పు బదులు సోయాబీన్స్ వాడాలని చెప్పా రు. 100 గ్రాముల సోయాబీన్‌లో 36 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది. సోయాబీన్‌ను వాడటం ద్వారా ఒక ఇడ్లీలో నాలుగు గ్రాముల ప్రొటీన్ లభిస్తుందని క్రిష్ అశోక్ చెబుతున్నారు.

## అల్పాహారం 8 గంటల్లోపే!

ఏం తింటున్నామనేదే కాదు, ఎప్పుడు తింటున్నామన్నదీ ముఖ్యమే. ఉదయం అల్పాహారం విషయంలో దీనికి మరింత ప్రాధాన్యముందని ఐఎస్‌గ్లోబల్ అధ్యయనం పేర్కొంటోంది. ఉదయం 9 గంటల తర్వాత అల్పాహారం చేసినవారితో పోలిస్తే ఉదయం 8 గంటల్లోపే టిఫిన్ తిన్నవారికి మధుమేహం ముప్పు 59% వరకు తగ్గుతున్నట్టు తేలింది మరి. అనారోగ్యకరమైన ఆహారం, శారీరక శ్రమ చేయకపోవటం, పొగ తాగటం వంటి కారకాలు టైప్ 2 మధుమేహం ముప్పు పెరిగేలా చేస్తుంటాయి. వీటికిప్పుడు మరోటీ జోడించుకోవాల్సిన తరుణం ఆసన్నమైంది. అదే ఆహారం తినే సమయం. నిజంగానే తిండి వేళలు జీవ గడియారం (సర్కేడియన్ రిథమ్), రక్తంలో గ్లూకోజు, కొలెస్ట్రాల్ మోతాదుల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయి. అయితే కొన్ని అధ్యయనాలే తిండి వేళల మీద దృష్టి సారించాయి. ఈ నేపథ్యంలో ఆహార వేళల మధ్య ఎడమ, తినే సమయం, టైప్2 మధుమేహం మధ్య సంబంధాన్ని గుర్తించటానికి ఐఎస్‌గ్లోబల్ పరిశోధకులు ప్రయత్నించారు. మొత్తం 1,03,312 మంది ఆహార అలవాట్లను విశ్లేషించారు. తొలి రెండేళ్ల సగటు ఆహార పద్ధతుల ఆధారంగా ఏడేళ్లకు పైగా వారి ఆరోగ్య తీరుతెన్నులను పరిశీలించారు. వీరిలో కొత్తగా 963 మంది మధుమేహం బారినపడగా.. రోజూ ఉదయం 9 గంటల తర్వాత అల్పాహారం చేసినవారికి ముప్పు గణనీయంగా ఎక్కువగా ఉంటున్నట్టు తేలింది. శారీరకంగా చూస్తే ఇది సబబే. ఎందుకంటే అల్పాహారం మానేయటం వల్ల గ్లూకోజు, కొలెస్ట్రాల్ నియంత్రణ గతి తప్పుతుంది. ఇన్సులిన్ హార్మోన్ మోతాదులూ అస్తవ్యస్త మయ్యే అవకాశమూ ఉంది. అల్పాహారమే కాదు. రాత్రి భోజనం ఆలస్యంగా చేసేవారికీ.. అంటే రాత్రి 10 గంటల తర్వాత తినేవారికీ మధుమేహం ముప్పు పెరుగుతున్నట్టు పరిశోధకులు గుర్తించారు. తక్కువ తక్కువగా రోజుకు ఐదు సార్లు తినేవారికైతే ముప్పు తగ్గుతున్నట్టు బయటపడింది. అలాగే ఎక్కువసేపు ఉపవాసం ఉన్నవారి విషయంలోనూ ఉదయం 8 గంటల్లోపు అల్పాహారం, పెందలాడే రాత్రి భోజనం చేస్తేనే మంచి ఫలితం కనిపిస్తున్నట్టు తేలటం గమనార్హం. రోజులో తొలి ఆహారం ఉదయం 8 గంటల్లోపు, రాత్రి ఆహారం సాయంత్రం 7 లోపు చేస్తే మధుమేహం ముప్పు తగ్గటానికి తోడ్పడుతున్నట్టు ఈ అధ్యయన ఫలితాలు సూచిస్తున్నాయని పరిశోధకులు వివరిస్తున్నారు. ఇలాంటి ఆహార పద్ధతితో రొమ్ము, ప్రొస్టేట్ క్యాన్సర్ ముప్పు తగ్గుతున్నట్టూ ఐఎస్‌గ్లోబల్ గతంలో నిర్వహించిన అధ్యయనంలోనూ వెల్లడైంది. మొత్తమ్మీద మధుమేహం, ఇతర సమస్యల నివారణకు ఆహారం, జీవ గడియారం, ఆరోగ్యం మధ్య సంబంధం (క్రోనోన్యూట్రిషన్) బలమైన ప్రభావం చూపుతున్నట్టు రుజువవుతోంది.



## మార్కెట్

### హెచ్‌డీఎఫ్‌సీ వినియోగదారులకు అలర్ట్
### రుణాల వడ్డీ రేట్లలో కీలక మార్పులు




దేశంలోని టాప్ ప్రైవేటు బ్యాంకుల్లో ఒకటైన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తన వినియోగదారులకు కీలకమైన అప్ డేట్ ఇచ్చింది. బ్యాంకులో తీసుకునే రుణాలపై వడ్డీ రేట్లను సవరించినట్లు ప్రకటించింది. దీనికి సంబంధించిన సమాచారం సెప్టెంబర్ ఏడో తేదీన అధికారిక బ్యాంకు వెబ్ సైట్లో ప్రకటిం చింది. వెబ్ సైట్లో పేర్కొన్న సమాచారం ప్రకారం బ్యాంకు తన మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్-బేస్డ్ లెండింగ్ రేట్లను (ఎంసీఎల్ఆర్) ఒక పదవీకాలానికి పెంచింది. బ్యాంక్ రుణ వడ్డీ రేట్లను మూడు నెలల కాలానికి 5 బేసిస్ పాయింట్ల (బీపీఎస్) వరకు పెంచింది. దీని ప్రకారం ఎంసీఎల్ఆర్ వడ్డీ రేట్లు ఇప్పుడు 9.10% నుంచి 9.45% మధ్య ఉంటాయి. దీనికి సంబం ధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం..

**హెచ్‌డీఎఫ్‌సీ తాజా రుణ రేట్లు ఇవి..** హెచ్‌డీఎఫ్‌సీ 3 నెలల కాలవ్యవధి మినహా ఎలాంటి రుణ రేట్లను బ్యాంక్ సవరించలేదు. ఓవర్ నైట్ కి బ్యాంక్ 9.10% వడ్డీ రేటు కాగా.. ఒక నెలకు 9.15% అందిస్తుంది. మూడు నెలల వ్యవధిలో, బ్యాంక్ 9.25% నుంచి 9.30%కి 5 బీపీఎస్ పెరిగింది. ఆరు నెలల ఎంసీఎల్ఆర్ 9.40%. ఒక సంవత్సరం నుంచి మూడు సంవత్సరాలకు వడ్డీ రేటు 9.45% వద్ద ఉంది. ఓవర్ నైట్ కి బ్యాంకులో ఎంసీఎల్ఆర్ 9.10శాతం, ఒక నెల టెన్యూర్ కి 9.15శాతం, మూడు నెలలకు ఎంసీఎల్ఆర్ 9.30శాతం ఉంటుంది. అలాగే ఆరు నెలల వరకూ 9.40శాతం, ఒక ఏడాది టెన్యూర్‌కి 9.45శాతం ఎంసీఎల్ఆర్ ఉంటుంది. రెండేళ్లకు, మూడేళ్లకు కూడా 9.45శాతం ఎంసీఎల్ఆర్ ఉంటుంది.

**ఎంసీఎల్ఆర్ అంటే ఏమిటి?**ఫండ్ ఆధారిత లెండింగ్ రేటు లేదా ఎంసీఎల్ ఆర్ మార్జినల్ కాస్ట్ అనేది ఒక నిర్దిష్ట లోన్ కోసం ఒక ఆర్థిక సంస్థ వసూలు చేయాల్సిన కనీస వడ్డీ రేటు. ఇది రుణానికి విధించిన వడ్డీ రేటు కనీస పరిమితిని నిర్దేశిస్తుంది.

**హెచ్డీఎఫ్సీ హోమ్‌లోన్ వడ్డీ రేట్లు..** హెచ్డీఎఫ్సీ వెబ్‌సైట్ ప్రకారం బ్యాంకు అడ్జస్ట్ బుల్ రేట్ లోన్ లేదా ఫ్లోటింగ్ రేట్ లోన్ అందిస్తుంది. దీనిలో వడ్డీ రేటు మారుతూ ఉంటుంది. అలాగే ట్రూఫిక్స్ డ్ లోన్‌ను కూడా అంది స్తుంది. దీనిలో గృహ రుణంపై వడ్డీ రేటు నిర్దిష్టంగా ఉంటుంది. అది లోన్ కాల వ్యవధిలో మొదటి రెండు సంవత్సరాలు మాత్రమే ఆ తర్వాత అది అడ్జస్ట్ బుల్-రేటు రుణంగా మారుతుంది. ఈ రేట్లు అన్నీ పాలసీ రెపో రేటుకు బెంచ్‌మార్క్ అవుతాయి. ప్రస్తుత వర్తించే రెపో రేటు 6.50%గా ఉంది. దీని ప్రకారం బ్యాంకులో జీతం, స్వయం ఉపాధి పొందే వారికి ప్రత్యేక గృహ రుణ రేట్లు 8.75% నుంచి 9.65%, ప్రామాణిక గృహ రుణ రేట్లు 9.40% నుంచి 9.95%గా ఉన్నాయి.

## ఈ ప్రయోజనాల వల్లే 'సిప్'లకు భారీ డిమాండ్



ఇటీవల కాలంలో మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెట్టే వారి సంఖ్య పెరుగుతోంది. వాటిల్లో రిస్క్ ఉంటుందని తెలిసినా అందరూ వాటి వైపు మొగ్గుచూపుతున్నారు. ముఖ్యంగా సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్స్ (ఎస్ఐపీ)లో ఎక్కువ శాతం మంది పెట్టుబడులు పెడుతు న్నారు. ఒక్క జూలైలోనే ఎస్ఐపీల్లో రికార్డు స్థాయిలో రూ.23,000 కోట్లకు పైగా పెట్టుబ డులు వచ్చినట్లు అధికారిక లెక్కలు చెబుతు న్నాయి. ఇంత డిమాండ్ ఎస్ఐపీలకు ఎందుకొ చ్చింది అని అడిగితే ప్రధానంగా నిపుణులు చెబుతున్న విషయాలు ఏమిటంటే..పెట్టుబడి సౌలభ్యం, చిన్న మొత్తాలతో ప్రారంభించగల గడం, కాంపౌండింగ్ ద్వారా అందే దీర్ఘకాలిక ప్రయోజనాలు వంటి అనేక అంశాలున్నాయని పేర్కొంటున్నారు. అయితే ప్రధానంగా ఒక ఐదు భారీ ప్రయోజనాల కారణంగా ఈ ఎస్ఐపీల వైపు అత్యధికశాతం మంది పెట్టుబడిదారులు మొగ్గుచూపుతున్నారని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**అసలు ఎస్ఐపీ అంటే...** సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్ మెంట్ ప్లాన్(ఎస్ఐపీ) అనేది మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టడానికి ఒక క్రమబ ద్ధమైన విధానం. డైరెక్ట్ ఈక్విటీ పెట్టుబడులు కాకుండా, ఎస్ఐపీలు పెట్టుబడిదారులను ప్రత్యక్ష మార్కెట్ నష్టాల నుంచి రక్షిస్తాయి. అయినప్పటికీ అవి మార్కెట్ హెచ్చుతగ్గులకు లోబడి ఉంటాయి. సంప్రదాయ పెట్టుబడుల కంటే ఎస్ఐపీలు అధిక రాబడికి సంభావ్యతను అందిస్తున్నప్పటికీ గత పనితీరు భవిష్యత్తు ఫలితాలకు హామీ ఇవ్వదు. పెట్టుబడిదారులు పెట్టుబడి పెట్టడానికి ముందు తమ ఆదాయం, ఆర్థిక లక్ష్యాలు, రిస్క్ ప్రొఫైల్‌ను పరిగణనలోకి తీసుకోవాలి.

**ఎస్ఐపీల్లో ప్రయోజనాలు ఇవే...** చిన్నగా ప్రారంభించే అవకాశం.. ఎస్ఐపీల ముఖ్య ప్రయోజనం ఏమిటంటే దీనిని అతి తక్కువ మొత్తంలో ప్రారంభించే వీలుండటం. మీరు నెలకు 100 రూపాయలతో ఎస్ఐపీ ప్రారంభించవచ్చు. అనేక పథకాలు మీరు కేవలం రూ. 100 ఎస్ఐపీతో ప్రారంభించడా నికి అనుమతిస్తాయి. ఇది అందరికీ అందుబా టులో ఉంటుంది. క్రమ పద్ధతిలో పెట్టుబ డులు.. ఎస్ఐపీలు మీరు క్రమం తప్పకుండా పొదుపు చేయడం, పెట్టుబడి పెట్టడం అల వాటు చేసుకోవడంలో సహాయపడతాయి. మీరు నిర్ణీత తేదీలో నిర్ణీత మొత్తాన్నిపెట్టుబడి పెట్టాలి కాబట్టి, మీరు దాని కోసం ముందుగానే ప్లాన్ చేసుకోవడం, సిద్ధం చేసుకోవడం ప్రారంభించి, మీ దినచర్యలో రెగ్యులర్ ఇన్వెస్ట్‌మెంట్‌ను ఒక భాగంగా చేసుకుంటారు.

**ఆటోమేటిక్ డిపాజిట్లు...**మీ బ్యాంక్ ఖాతా మీ పెట్టుబడికి లింక్ చేసినందున ఎస్ఐపీ పెట్టుబ డులను నిర్వహించడం సులభం. ముందుగా నిర్ణయించిన మొత్తం మీ ఖాతా నుంచి నిర్దిష్ట తేదీలో స్వయంచాలకంగా డిడక్ట్ అవుతుంది. ఇది అవాంతరాలు లేని పెట్టుబడి ప్రక్రియకు భరోసా ఇస్తుంది.

**సాధారణ కేవైసీ ప్రక్రియ...**మ్యూచువల్ ఫండ్స్ లో పెట్టుబడి పెట్టడానికి ముందు, చాలా మంది పెట్టుబడిదారులు డాక్యుమెంటేషన్ గురించి ఆందోళన చెందుతారు. మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేయడానికి, పాన్, ఆధార్ వివరాలతో పాటు గుర్తింపు, చిరునామా రుజువును సమర్పించే సాధారణ నో యువర్ కస్ట మర్ (కేవైసీ) ప్రక్రియ మాత్రమే అవసరం.

**ఫండ్ పనితీరు అంచనా...**ఎస్ఐపీని ప్రారం భించే ముందు, మీరు ఫండ్ సంభావ్య వృద్ధి, పనితీరును అంచనా వేయడానికి ఎస్ఐపీ కాలిక్యులేటర్‌ని ఉపయోగించవచ్చు. ఉదాహ రణకు, మీరు ఫండ్ వార్షిక వృద్ధి రేటుతో పాటు 5 సంవత్సరాల క్రితం నుంచి మీ పెట్టు బడి ఎంత పెరిగిందో తనిఖీ చేయవచ్చు. ఇది మీ మొత్తం మ్యూచువల్ ఫండ్ పెట్టుబడికి స్పష్ట మైన చిత్రాన్ని అందించడంలో సహాయపడుతుంది.

## అనిల్ అంబానీ కీలక నిర్ణయం.. పూర్వ వైభవం కోసం సరికొత్త ప్రయత్నం

సోదరుడు ముకేష్ అంబానీ ఓవైపు వ్యాపార రంగంలో అగ్ర స్థానంలో కొనసాగుతూ.. దేశంలోనే అత్యంత సంపన్నుడిగా కొనసాగు తుంటూ మరోవైపు అనిల్ అంబానీ మాత్రం అప్పుల బాధలు, ఆర్థిక సమస్యలతో సతమత మయ్యాడు. అన్ని రంగాల్లో తీవ్ర నష్టాలను ఎదుర్కొన్నాడు. అయితే తాజాగా మళ్లీ పూర్వ వైభవం వచ్చేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ పెరుగుతోన్న నేపథ్యం లో ఈ రంగంలోకి అడుగుపెట్టేందుకు అనిల్ అంబానీ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇందు కోసం ప్రముఖ ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ బీవైడీ మాజీ ఎగ్జిక్యూటివ్ సంజయ్ గోపాల కృష్ణన్‌ను రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కన్సల్టెంట్‌గా నియమించుకుందని సమాచారం. కంపెనీ ఎలక్ట్రిక్ కార్లు, బ్యాటరీల తయారీకి సంబంధిం చిన ప్రణాళికలను ఆయన మార్గనిర్దేశం చేయ నున్నారు. రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మొదట ఏటా 2,50,000 వాహనాల ప్రారంభ ఉత్పత్తి సామర్థ్యంతో ఈవీ ప్లాంట్‌ను నిర్మించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇందులో భాగంగానే ఇందుకు అయ్యే ఖర్చు, సాధ్యాసాధ్యాలకు సంబంధించిన వాటిపై అధ్యయనం చేపడు తోంది. అయితే ఈ లక్ష్యాన్ని 7,50,000 వాహ నాలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఎలక్ట్రిక్ కార్లతో పాటు బ్యాటరీ తయారీ ప్లాంట్ ను కూడా ఏర్పాటు చేసే అంశాన్ని రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి 10 గిగావాట్ హవర్స్ సామర్థ్యంతో ప్రారంభించి, వచ్చే దశాబ్దంలో 75 గిగావాట్ హవర్స్‌కి విస్తరించాలనే ప్రణాళికతో రిలయన్స్ ఉన్నట్లు సమాచారం.

## పీపీఎఫ్ కొత్త వడ్డీ రేటు ఇదే..

భారతీయ మార్కెట్లో అనేక పెట్టుబడి పథకాలు అందుబాటులో ఉన్నప్ప టికీ కొన్ని పథకాలు మాత్రమే బాగా ప్రాచుర్యం పొందుతాయి. వాటిల్లో పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్) ఒకటి. దీనిలో దీర్ఘకాలంలో స్థిరమైన, కచ్చితమైన రాబడి వస్తుంది. పైగా పన్ను ప్రయోజనాలు ఉంటాయి. అందుకే అత్యధికశాతం మంది దీనిలో విరివిగా పెట్టుబడులు పెడుతు న్నారు. పైగా పెట్టుబడిదారులకు క్రమ పద్ధతిలో చిన్న మొత్తాలను పెట్టుబ డిగా పెట్టేందుకు ఈ పీపీఎఫ్ పథకం అవకాశాన్ని కల్పిస్తుంది. తద్వారా దీర్ఘకాలంలో మీ ఆర్థిక లక్ష్యాలను అందుకునేలా చేస్తుంది. మరి ఇన్ని ప్రయోజనాలు కలిగిన పీపీఎఫ్ ఖాతాను ఎవరు తెరవవచ్చు. దీనిలో ప్రస్తుతం ఇస్తున్న వడ్డీ రేటు ఎంత? ఇతర ప్రయోజనాలు ఎలా ఉంటా యి? తెలియాలంటే ఈ కథనం చదవాల్సిందే మరి..

**పీపీఎఫ్ ఖాతాను ఎవరు తెరవొచ్చంటే..** పీపీఎఫ్ కింద ఖాతాను భారతీ నివాసి అయిన ఎవరైనా తెరవొచ్చు. అయితే అతను మేజర్ అయి ఉండాలి. అంటే 18 ఏళ్ల పైబడిన వయసు కలిగిన వారు అయి ఉండాలి. అదే మైనర్ లేదా మానసిక స్థితి సరిగా లేని వ్యక్తి తరపున అయితే సంరక్షకుడి పేరు మీద ఖాతా తెరవవచ్చు. ఒక పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ఖాతాను మాత్రమే ఒక వ్యక్తి నిర్వహించగలడు. మైనర్ / మానసిక స్థితి లేని వ్యక్తి తరపున తెరవబడిన ఖాతా తప్ప. ఖాతాను తల్లి లేదా తండ్రి వారి మైనర్ కొడుకు లేదా కుమార్తె తరపున తెరవవచ్చు.

**పీపీఎఫ్ వడ్డీ రేటు..** పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ పై 7.1% వడ్డీ రేటు లభిస్తోంది. ఇది సెక్షన్ 80సీ కింద పన్ను నుంచి పూర్తిగా మినహాయింపు లభిస్తోంది. ఈ వడ్డీ రేటు జూలై-సెప్టెంబర్ 2024 త్రైమాసికానికి సంబం ధించినది. ఒకవేళ ఖాతాదారుడు పీపీఎఫ్ ప్రారంభించిన తర్వాత ఎన్ఆర్ ఐగా మారితే.. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ స్కీమ్ కింద నిర్దేశించిన మెచ్యూరిటీ వ్యవధిలో ఎన్ఆర్ఐగా మారిన నివాసి, తిరిగి స్వదేశానికి వెళ్లని ప్రాతిప దికన దాని మెచ్యూరిటీ వరకు ఫండ్‌కు సభ్యత్వాన్ని కొనసాగించవచ్చు. అయితే, ఈ ఖాతాలను మరింత పొడిగించడం సాధ్యం కాదు.

**పరిమితులు ఇవి...**

ప్రతి ఆర్థిక సంవత్సరంలో కనీస పెట్టుబడి రూ.500/-.. అదే సమయంలో ప్రతి ఆర్థిక సంవత్సరంలో గరిష్ట పెట్టుబడి రూ.1,50, 000/- వరకూ చేసుకోవచ్చు. ఏడాదికి కనీసం ఏడాదికి ఖాతాలో కనీసం రూ. 500 డిపాజిట్ చేయాలి. లేకపోతే ఖాతా పనిచేయడం నిలిచిపో తుంది.

**ఖాతా బదిలీ...** పీపీఎఫ్ ఖాతాలను ఇతర బ్యాంకులు లేదా పోస్టాఫీసుల నుంచి బదిలీ చేయవచ్చు. అటు నుంచి ఇటు కూడా చేయొచ్చు. అదెలా అంటే.. పీపీఎఫ్ ఖాతాను బదిలీ చేయడానికి, ఖాతాదారుడు ఖాతా ఉన్న బ్యాంక్/పోస్టాఫీసుకు తప్పనిసరిగా అభ్యర్థనను ఫైల్ చేయాలి. పాత బ్యాంక్/ పోస్టాఫీసు కస్టమర్ కొత్త బ్రాంచ్ చిరునామాకు బకాయి ఉన్న బ్యాలెన్స్ కోసంచెక్కు/డీడీతో సహా సంబంధిత డాక్యుమెంటేషన్‌ను బట్వాడా చేస్తుంది.

**రుణ సదుపాయం...**

పీపీఎఫ్ ఖాతాపై రుణం తీసుకొనే అవకాశం కూడా ఉంటుంది. అయితే ముప్పై ఆరు నెలలలోపు రుణాన్ని తిరిగి చెల్లించకపోతే లేదా పాక్షికంగా మాత్రమే తిరిగి చెల్లించినట్లయితే మొదటి రోజు నుంచి ప్రారంభమయ్యే రుణం మొత్తంపై సంవత్సరానికి ఆరు శాతం వరకూ వడ్డీ వసూలు చేస్తారు. పీపీఎఫ్ ఖాతాను మెచ్యూరిటీ తర్వాత ఎటువంటి తదుపరి డిపాజిట్లు చేయకుండా కొనసాగించవచ్చు. బ్యాలెన్స్ నోటిఫైడ్ రేట్ల వద్ద వడ్డీని పొందడం కొనసాగుతుంది. సబ్‌స్క్రైబర్ ప్రతి ఆర్థిక సంవత్సరంలో అందుబాటులో ఉన్న బ్యాలెన్స్‌లోపు ఏదైనా మొత్తాన్ని ఒకేసారి విత్‌డ్రా చేసుకోవచ్చు.

# వర్షాల వలన కలిగిన నష్టాలపై పూర్తి నివేదిక అందించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 08 (నినాదం న్యూస్ ):** ఇటీవల ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా ఆయా శాఖల అధికారులు తమ పరిధిలో జిల్లాలో కలిగిన నష్టాలపై పూర్తి వివరాలతో నివేదిక రూపొందించి సమర్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి గూగుల్ మీట్ ద్వారా రాజస్వ మండల అధికారులు, రోడ్లు భవనాలు, ఇరిగేషన్, పంచాయతీ శాఖల అధికారులు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులకు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు తమ పరిధిలో ఆగస్టు 30వ తేదీ నుండి సెప్టెంబర్ 5వ తేదీ వరకు వర్షాల కారణంగా సంభవించిన నష్టాలను గుర్తించి పూర్తి వివరాలతో నిర్ణీత ప్రొఫార్మాలో నివేదిక రూపొందించాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం ఎస్.డి.ఆర్.ఎఫ్., ఎన్.డి.ఆర్.ఎఫ్. విడుదల చేయవలసి ఉన్నందున విధివిధానాలను అనుసరించాలని తెలిపారు. ముందుగా ప్రతి విభాగంలో జరిగిన నష్టాన్ని గుర్తించాలని, నిర్దిష్ట ప్రకృతి వైపరీత్యం కారణంగా ఒక వ్యక్తి మరణం సంభవించిందని ధృవీకరణ పత్రంతో పాటు మరణించిన వ్యక్తి / లబ్ధిదారుని యొక్క వివరణాత్మక జాబితాను నివేదించాలని, మృతుల కుటుంబాలకు నష్టపరిహారం కింద 5 లక్షల రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు. పశువుల నష్టాన్ని పశుసంవర్ధక శాఖ అధికారులు పంచనామా నిర్వహించేటప్పుడు నష్టాన్ని గుర్తించి, ఫోటోలకు జియో ట్యాగింగ్ చేసి వివరణాత్మక నివేదిక సమర్పించాలని ఆదేశించారు. తహసిల్దార్లు వారి పరిధిలో పూర్తిగా దెబ్బతిన్న/తీవ్రంగా దెబ్బతిన్న/పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లు/గుడిసెల వాస్తవ సంఖ్య వివరాలను గుర్తించాలని, లబ్ధిదారుల జాబితాపై ఏ.ఈ. / పంచాయతీ కార్యదర్శి/మండల పంచాయతీ అధికారి/ మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంతకం చేయాలని, జియో ట్యాగ్ చేయబడిన ఫోటోలను సమర్పించాలని తెలిపారు. దెబ్బతిన్న ఇల్లు ప్రభుత్వ సమర్థ అధికారం ద్వారా ధృవీకరించబడిన అధీకృత నిర్మాణం అయి ఉండాలని, దెబ్బతిన్న ఇల్లు ఏ.ఈ.లు, పంచాయతీ కార్యదర్శి / మున్సిపల్ కమిషనర్ చే సక్రమంగా ధృవీకరించబడిన అధీకృత నిర్మాణమై ఉండాలని, ఇంటికి జరిగిన నష్టం మేరకు డిప్యూటీ ఈ.ఈ./ ఎ.ఈ. స్థాయి కంటే తక్కువ లేని సాంకేతిక అధికారం ద్వారా ధృవీకరించబడాలని తెలిపారు. వ్యవసాయ శాఖ పరిధిలోని వ్యవసాయ ప్రాంతాల యొక్క కార్యాచరణ, చిన్న %ిడ% సన్నకారు రైతుల వివరాలు, పంట నష్టం వివరాలతో నిర్ణీత ప్రొఫార్మాలో నివేదిక రూపొందించాలని తెలిపారు. భారీ వర్షాల సమయంలో సంభవించిన నష్టాలపై రోడ్లు భవనాలు, పంచాయితీ రాజ్, మున్సిపల్ శాఖల సమన్వయంతో నివేదిక తయారు చేయాలని, వాస్తవికంగా దెబ్బతిన్న రహదారి పొడవు, కార్యాచరణ వారీగా ప్రొజెక్షన్/ డిమాండ్ అంశాల కింద నిర్దిష్ట కార్యాచరణ గణన కోసం స్వీకరించబడిన/ వర్తించే ధరల ప్రకారం ప్రతి కేటగిరీ రోడ్ల క్రింద దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తు/పునరుద్ధరణ కోసం అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో తెగిపోయిన తీగలు, వంగిన / విరిగిన స్తంభాలు, ఇతర నష్టాలపై నివేదిక తయారు చేయాలని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు సంబంధించి ఆయా పాఠశాలల భవనాలకు ఏదైనా నష్టం జరిగినట్లయితే జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పూర్తి వివరాలతో నివేదిక రూపొందించాలని తెలిపారు. నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో నీటిపారుదల పథకాల మరమ్మతులు/పునరుద్ధరణ కోసం ఏవైనా నష్టాలు సంభవించినట్లయితే మేజర్ ఇరిగేషన్, మీడియం ఇరిగేషన్, మైనర్ ఇరిగేషన్‌లకు సంబంధించిన సమాచారాన్ని వేర్వేరుగా ప్రొఫార్మాలో పొందుపరచాలని తెలిపారు. గ్రామీణ నీటి సరఫరా, మిషన్ భగీరథ సంయుక్త ఆధ్వర్యంలో త్రాగునీటి సరఫరా పథకాల మరమ్మత్తు/పునరుద్ధరణ కోసం పూర్తి వివరాలు సమర్పించాలని తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ, జిల్లా పంచాయతీ శాఖల సమన్వయంతో జిల్లాలోని అంగన్‌వాడీ భవనాలు, కమ్యూనిటీ హాళ్లు, పంచాయతీలకు జరిగిన నష్టాలను నిర్ణీత ప్రొఫార్మాలో అందించాలని తెలిపారు. నివేదిక సమర్పించే సమయంలో ప్రతి ప్రదేశాన్ని టైమ్ లాంగిట్యూడ్, లాటిట్యూడ్ ఫోటోలతో జియో ట్యాగ్ చేస్తూ ఆయా శాఖల అధికారులు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిర్ణీత ప్రొఫార్మాలో నివేదికలు రూపొందించి ఈ నెల 8వ తేదీ ఉదయం లోగా తప్పనిసరిగా సమర్పించాలని తెలిపారు.

# మూఢ నమ్మకాల నిరోధక చట్టం తేవాలి




**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 08(నినాదం న్యూస్ ):** ఆదివారం రోజున ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జనకాపూర్ నందు జనవిజ్ఞాన వేదిక కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా మహాసభ జరిగింది. ఈ మహా సభ కు ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి నూతుల రవీందర్హాజరైనారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికీ ఇంకా మన దేశంలో ముఖ్యంగా మన రాష్ట్రంలో అక్కడ అక్కడ మూఢనమ్మకాల సంఘటనల తో కొంతమంది ప్రజలు బలైతూనే ఉన్నారు. ఇట్టి ప్రమాదాన్ని నివారించడానికి రాష్ట్రంలో మూఢనమ్మకాల నిరోధక చట్టం తేవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగిందని తెలిపారు. జన విజ్ఞాన వేదిక రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఏ హెచ్,లో పొందుపరిచిన అంశాలను సొసైటీలో ప్రమోట్ చేయడం కోసం ఏర్పడిందని ఇట్టి జనవిజ్ఞాన వేదిక కు జిల్లాలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, మేధావులు అందరూ సపోర్ట్ చేసి బలపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా ఆసిఫాబాద్ జిల్లాలో జనవిజ్ఞాన వేదిక కృషి చాలా అవసరం ఉందని అన్నారు.ఈ జిల్లాలో ఆదివాసీలు ఎక్కువగా ఉన్నారని వీరు చదువుకు, సైన్స్ పరిజ్ఞానానికి దూరంగా ఉండటం వల్ల వీరు సైన్స్ ఫలితాలను పొందలేకపోతున్నారని తెలిపారు. ప్రజలకు జనవిజ్ఞాన వేదిక కృషి వల్ల సైన్సు ఫలితాలు ప్రతి ఒక్కరికి అందవలసిన అవసరం ఉందని తెలిపారు .ఈ కార్యక్రమంలో నూతన కమిటీని 2024-2026 కు ఎన్నుకోవడం జరిగిందని . జిల్లా గౌరవ అధ్యక్షులుగా కటుకం మధుకర్, అధ్యక్షులుగా మహాకళ రాజ కమలాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వడ్లూరి రాజేష్, కోశాధికారిగా గంగారాం ఉపాధ్యక్షులుగా జాడి ప్రవీణ్, వైరాగడే లక్ష్మణ్ ,దూస నారాయణ, సూత్రాల వేణు, కార్యదర్శులుగా జాదవ్ గోవిందరావు, కృష్ణ చారీ, బసర్కర్ ప్రకాష్ , రాపెల్లి సఫల్, విద్యా కమిటీ కన్వీనర్ గా తిరుపతయ్య, చెకుముకి కన్వీనర్ గా తౌటం శ్యాంసుందర్, శాస్త్ర ప్రచార కన్వీనర్ గా లకావత్ శంకర్, సాంస్కృతిక కన్వీనర్ గా దామోదర్, సోషల్ మీడియా కన్వీనర్‌గా చాపిలె సాయికృష్ణ ,పర్యావరణ కన్వీనర్‌గా కోట శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారిగా వచ్చినటువంటి రాష్ట్ర కార్యదర్శి నూతల రవీందర్ ప్రకటించారు .

# మట్టి విగ్రహాలనే పూజించండి,పర్యావరణాన్ని రక్షించండి



**బెల్లంపల్లి సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్):** బెల్లంపల్లి వాసవి క్లబ్,సింగరేణి కపుల్స్ క్లబ్ ల ఆధ్వర్యంలో పద్మావతి మెడికల్ స్టోర్ సంతోష్ కిరణాల ఆర్థిక సహకారంతో శనివారం వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని భక్తులకు మట్టి వినాయకుడి విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రామచందర్,వన్ టౌన్ సిఐ దేవయ్య లు హాజరై భక్తులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. పర్యావరణాన్ని కాపాడాలనే ఉద్దేశంతో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. భక్తులు పర్యావరణాన్ని రక్షించేందుకు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను వాడకుండా మట్టి వినాయకుడినే ప్రతిష్టించి పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాత శ్రీకాంత్,పెద్ది రాజేందర్,రేణిగుంట్ల శ్రీనివాస్,తాటిపల్లి రమేష్,పాత భాస్కర్,కొడిపాక విద్యాసాగర్,జైన శ్రీనివాస్,నల్మాసు సంతోష్,బాల సంతోష్ పాల్గొన్నారు

# జాతికుంట చెరువును పరిశీలించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే



**బెల్లంపల్లి సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని 24వ వార్డులో గల జాతికుంట చెరువును బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సంబంధిత అధికారులు,నాయకులతో కలిసి శుక్రవారం స్వయంగా పరిశీలించారు. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జాతికుంట చెరువు నిండిపోయి ప్రమాదకరంగా మారింది. దీంతో చెరువు కింద ఇండ్లు,పొలాలు ప్రమాదంలో ఉన్నాయని స్థానిక నాయకులు,కార్యకర్తలు అధికారులు ఎమ్మెల్యే కు సమాచారం తెలియజేశారు. వెంటనే స్పందించిన ఆయన జాతికుంట చెరువును పరిశీలించి ప్రమాదకరంగా మారడంతో ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చెరువు ప్రమాదం నుండి ప్రజలను పంట పొలాలను రక్షించేందుకు అవసరమైన చర్లన్నీ తీసుకోవాలని అందుకు సంబంధించిన నిధులు సమకూర్చే విధంగా ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే వెంట చైర్మన్ జక్కుల శ్వేత,నాయకులు బండి ప్రభాకర్ యాదవ్,కంకటి శ్రీనివాస్,మేకల శ్రీనివాస్,రొడ్డ శారద,లెంకల శ్రీనివాస్,గాలి శ్రీనివాస్,రొడ్డ తులసీదాస్ నెలికంటి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# ఉత్తమ రైతు శ్యాం సుందర్ రావుకు సన్మానం



**బెల్లంపల్లి సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్):** ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ నుండి ఉత్తమ రైతు అవార్డు అందుకున్న బిజెపి సీనియర్ నాయకులు,ఐకార్ చైర్మన్ గోనె శ్యాంసుందర్ రావు ను ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షులు కోడి రమేష్ శుక్రవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఉత్తమ రైతు అవార్డును అందుకోవడం జిల్లాకే గర్వకారణమని అన్నారు. ప్రతీ రైతు ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కోరారు. ఆయన వెంట జిల్లా కార్యదర్శులు నాగుల రాజన్న,కోడి సురేష్,నాయకులు ఆర్నకొండ శ్రీనివాస్,కాసిపేట బిజెపి మండల అధ్యక్షులు సూరం సంపత్ కుమార్ తదితరులు ఉన్నారు

# ఘనంగా ఆరోగ్యమాత జన్మదిన పండుగ



**సిర్పూర్ సెప్టెంబరు 8(నినాదం న్యూస్):** సిర్పూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో క్యాథలిక్ క్రైస్తవులు ఆదివారము ఆరోగ్య మాత జన్మదిన పండగను ఘనంగా జరుపుకున్నారు. విజయనగరం, కౌటాల, కాగజ్ నగర్, పెంచికల్ పెట్, బెజ్జుర్, దహేగం మండలాల్లోని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆరోగ్య మాత గుహల వద్ద కొవ్వొత్తులు వెలిగించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ సీజో, ఆయా చర్చిల ఫాదర్లు, సంఘస్తులు పాల్గొన్నారు.

## మినీ ట్యాంక్ బండ్‌లో దూకి ఆత్మహత్య



**పెద్దపల్లి రూరల్ సెప్టెంబర్ 07 నినాదం న్యూస్ :** కలెక్టరేట్ కార్యాలయంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న ఆరేపల్లి జంపి వయసు 36 సంవత్సరాల్లు అను అతను శనివారం రోజున మినీ ట్యాంక్ బాండ్ లో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. మినీ ట్యాంక్ వద్ద వాకింగ్ చేస్తున్న వారికి నీళ్లలో తేలాడుతున్న మృతదేహం,స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మినీ ట్యాంక్ బండ్ వద్దకు చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటకు తీశారు. మృతిని కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందించారు. దీంతో వారి కుటుంబ సభ్యులు జంపి పార్థివ దేహం వద్ద చేరుకున్నారు. జంపి కి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఎస్సై కేసు నమోదు చేసి మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు.

## జాతీయ స్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైన మన్నా రియాజ్



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 08 (నినాదం న్యూస్):** మధ్యప్రదేశ్ లోని నిముచ్చు గ్రామంలో జరుగుచున్న సబ్ జూనియర్ జాతీయస్థాయి ఫుట్బాల్ పోటీలలో తెలంగాణ ఫుట్బాల్ జట్టులో సుల్తానాబాద్ కి చెందిన మన్నా రియాజ్ ఎంపికయ్యారని మన జిల్లా ప్రధాన కార్యదర్శి గణపతి,ఉపాధ్యక్షుడు అంతటి శంకరయ్య తెలిపారు. ఈ పోటీలు మధ్య ప్రదేశ్ లోని నిముచ్చు గ్రామంలో సెప్టెంబర్ 16వ తేదీవరకు జరుగుతాయి అని అన్నారు. జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటున్న మన్నా రియాజ్ ను ఉమ్మడి కరీంనగర్ జిల్లా నిర్వాహన కార్యదర్శి విజయ్,సంయుక్త కార్యదర్శి బండి ప్రవీణ్ దీపక్,హరీష్,సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్,యాసిన్, ముస్తఫా,మన్నా తల్లి తండి అబ్దుల్ రియాజ్ అభినందించారు.

## ఫొటో,వీడియో గ్రాఫర్ల సంక్షేమానికి కృషి

### -పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 08 (నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఫోటో,వీడియో గ్రాఫర్ల సంక్షేమాని కి కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అభయమిచ్చారు. సుల్తా నా బాద్ మండలంనర్సయ్యపల్లి గ్రామంలోని వి జయ ఏసీ ఫంక్షన్ హాల్ లో ఆదివారం పెద్దపల్లి జిల్లా ఫోటో గ్రాఫర్ల ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మె ల్యే విజయరమణ రావు హాజరైనారు. అనంత రం జ్యోతి ప్రజ్వాలచేసి ప్రమాణస్వీకారణ కార్య క్రమాన్ని ప్రారంభించి,నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు పోగుల విజయకుమార్,ప్రధాన కార్యదర్శి మమ్మద్ ఇర్ఫాన్,కోశాధికారి అల్లం స తీష్లను ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఫోటో వీ డియో గ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేస్తానని అన్నా రు. జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్లను ఘనంగా స న్మానించి,శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. ఈ కా ర్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఎస్కే హుస్సేన్,రాపర్తి శ్రీనివా స్, మ హిమల కేదార్ రెడ్డి,అప్పసురామన్న,సు ల్తానాబాద్ మండల అధ్యక్షుడు ఎల్ల రాజు,సీని యర్ జర్నలిస్ట్ వినోద్ తో పాటు పెద్దపల్లి జిల్లా లోని మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు, ఫోటో వీడియో గ్రాఫర్స్ అధిక సంఖ్యలో పాల్గొ న్నారు.

## బిజెపి బలోపేతానికి కృషి

### -జిల్లా బిజెపి ఓబిసి మోర్చ సహా ప్రముఖ్ చిట్టవేనీ సదయ్య



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 08 (నినాదం న్యూస్):** బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నూత నంగా ఎన్నికైన పెద్దపల్లి జిల్లా బిజెపి ఓబిసి మో ర్చ సహ ప్రముఖ్ చిట్టవేనీ సదయ్య ధీమా వ్య క్తం చేశారు. ఈ సందర్భముగా బిజెపి జిల్లా నా యకులు చిట్టవేణి సదయ్య మాట్లాడుతూ జిల్లా లో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. నా ఎన్నిక కు సహకరించిన రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్,బిజె పి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి,ఓబి సి మోర్చరాష్ట్ర ఇంచార్జ్ బొజ్జ సంపత్,సుల్తానా బాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు లకు కృతజ్ఞతలు తెలియజేశారు. అ లాగే బిజెపి పార్టీ బలోపేతమే లక్ష్యంగా మండలాలలో ఓబీసీ మోర్చా కార్యక్రమాలు నిర్వహి స్తానని అని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ చైర్మన్ సద్దాం హుస్సేన్



**కాగజ్ నగర్ సెప్టెంబర్ 8( నినాదం న్యూస్):** కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ సద్దాం హుస్సేన్ (బి ఎస్ పి )ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విట్టల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మున్సిపల్ మాజీ చైర్మన్ సద్దాం హుస్సేన్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించిన పిసిసి అధ్యక్షులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినాయక చవితి సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 09 (నినాదం న్యూస్ ):** మంచిర్యాల పట్టణ ప్రాంతంలోని శ్రీ విశ్వనాథలయంలో వినాయక చవితి సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గణనాథుడికి నెలకొల్పిన క్రమంలో స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ సాగర్ రావు గణనాథుడి తొలి పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పూజా కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని,ప్రజలందరూ గణనాథుడి ఈ నవరాత్రి ఉత్సవాల్లో ప్రతి ఒక్కరు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని వారు కోరారు.

## పసుపు కొమ్ములతో కొలువు తీరిన గణనాథుడు



**కాగజ్ నగర్ సెప్టెంబర్ 9 (నినాదం న్యూస్ ):** కొమరం భీం జిల్లా కాదన్నార్ పట్టణంలో పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేకత కాపువాడ గణనాథుడు . కాగజ్ నగర్ పట్టణంలోని కాపువాడ లోని శ్రీ సాయి గణేష్ మండలి వారు ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేక రూపంలో గణనాథుని తయారు చేయడం మొదలుపెట్టారు. కాగా గత 13 ఏండ్లుగా పర్యావరణ పరిరక్షణకై తీరక్క దినసులతో తయారు చేస్తున్నారు. అందులో భాగంగా ఈ సంవత్సరం పసుపు కొమ్ములతో తయారుచేసిన కాపువాడ యువకులు ప్రత్యేకతను చాటుకున్నారు .పసుపు కొమ్ములతో తయారుచేసిన ఆ ప్రతిమను తిలకించేందుకు భక్తులు మీద ప్రాంతాల నుంచి తరలివస్తున్నారు.

## కొలువుదీరిన గణనాథున్ని దర్శించుకున్న ఎమ్మెల్సీ దండె విఠల్



**కాగజ్ నగర్ సెప్టెంబర్ 9 (నినాదం న్యూస్):** కొమరం భీం జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని మేయిన్ మార్కెట్లో శ్రీ సాయి గణేష్ మండలి వారు ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో కోలువుదీరిన అయోధ్య బాలరాముని రూపంలో ఉన్న గణనాథున్ని ఉమ్మడిఆదిలాబాదు ఎమ్మెల్సీ దండె విట్టల్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రదములు స్వీకరించారు. ఈ సందర్భంగా వారిని కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు, మార్కెట్ వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల నియామకం కొరకు దరఖాస్తులు ఆహ్వానం

**కాగజ్ నగర్ సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్):** కొమరం భీం జిల్లా కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి తెలిపారు. కళాశాలలో ఆంగ్లము-2,హిస్టరీ-1,ఎకనామిక్స్-1పొలిటికల్ సైన్స్-1, కంప్యూటర్ సైన్స్-1బోటని-1, జువాలజీ-1 ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 11 వ తేది సాయంత్రం 4 గంటల లోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు సంబంధిత విభాగంలో పి.జి లో 55 శాతం మార్కులు కలిగి ఉండాలని, ఎస్సి,ఎస్టి అభ్యర్థులు 50 శాతం మార్కులు కలిగి ఉండాలని సూచించారు. పి.హెచ్ డి,నెట్,సెట్ ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు.

## వినాయక మండపాలలో ఎమ్మెల్యే పూజలు



**బెల్లంపల్లి సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని పలు వార్డులలో నెలకొల్పిన వినాయక మండపాలను ఎమ్మెల్యే వినోద్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వినాయకుడి పూజా కార్యక్రమాలలో పాల్గొని నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని వరసిద్ధి వినాయకుడికి మొక్కులు చెల్లించుకున్నట్లు ఎమ్మెల్యే వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమాలలో చైర్ పర్సన్ జక్కుల శ్వేత,ఓబిసి సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్,నాయకులు కంకటి శ్రీనివాస్,మేకల శ్రీనివాస్,దాసరి ప్రతాప్,పార్టీ యువజన నాయకులు కొత్తపల్లి శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## సాహిత్యం కవి గుండె లోతుల్లో నుంచి రావాలి

### ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్):సాహిత్యం అనేది కవి గుండె లోతుల్లో నుంచి రావాలని ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న అన్నారు. అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక సదాశివ పేట్ వారి ఆధ్వర్యంలో ఆదివారం యం.జి.బాంకెట్ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రజాకవి కాళోజీ జయంతి కార్య క్రమ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, ఎంఎల్ సి, గోరేటి వెంకన్న మాట్లాడుతూ, సాహిత్యం అనేది కవి గుండెలో తుల్లోంచి తట్టుకొని రావాలని, సృజనాత్మకత, మెరుపు, కలిగి ఉండాలన్నారు. సాహిత్యం సమాజ చైతన్యం కోసం నిరంతరం నూతన ఒరవడి తో ముందుకు సాగాలన్నారు. సాధారణ ప్రజలకు సైతం అర్థమయ్యే రీతిలో సాహిత్యం సాగాలని, సాహిత్యానికి కులము, మతము వంటివి అడ్డుకాదన్నారు. తన మాట, పాటలతో కవులను రక్తి కటించారు. ప్రముఖ సాహితీ వేత్త ఏనుగు నరసింహరెడ్డి మాట్లాడుతూ కాళోజీ తెలుగు యాస, భాష, సంస్కృతుల పరిరక్షణ కోసం తెలంగాణ ప్రజలను చైతన్య వంతులను చేశారని ఆయన జీవిత విశేషాలను వివరిం చారు. అనంత సాహిత్య వేదిక గౌరవ అధ్యక్షులు నర్సి ములు గుప్త మాట్లాడుతూ, సాహిత్యం మానవ జీవితాన్ని సుసంపన్నం చేస్తుందనీ, తెలియజేశారు. కాళోజీకి ఈ ప్రాంతంలో గల అనుబంధాన్ని గుర్తు చేశారు. అనంత సాహిత్య వేదిక సలహాదారు తుల్జారాం సింగ్ మాట్లాడుతూ,

సాహితీకారులకు సదాశివ పేట పుట్టినిల్లు అన్నారు. ఇక్కడున్న శ్రీరామా కళామందిరంలో గతంలో ప్రముఖ సాహితీ కారులతో కార్యక్ర మాలు జరిగాయని అన్నారు. అనంతరం నిర్వ హించిన కవి సమ్మేళనం కార్యక్రమంలో యువకవులు తమ కవితలను చదివి వినిపిం చారు. ఈకార్యక్రమంలో అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక వ్యవస్థాపకులు, బహుముఖ ప్రజ్ఞాశాలి దోరవేటి చెన్నయ్య, అధ్యక్షుడు బొబ్లాద్ రాఘవేంద్రాచార్యులు, ప్రధాన కార్యదర్శి టి.ఆశీ ర్వాదం, చింత గోపాల్, అపర్ణ వంశరాజ్, షరీఫ్ పాల్గొన్నారు.

## బెల్లంపల్లి పట్టణంలో 5 దుకాణాల్లో చోరీ




బెల్లంపల్లి సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్): మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో శనివారం అర్ధరాత్రి దొంగలు వరుసగా 5దుకాణాలలో దొంగతనానికి పాల్పడడం జిల్లాలో సంచలనం రేకెత్తించింది.పాత రామటాకీస్ పక్కన గల తిలక్ స్టూడియో,పండిత్ మెడికల్ స్టోర్,రవీందర్ కిరాణం,బాలాజీ ఎలక్ట్రికల్,దిగంబర కిరాణం షాపులలో అర్ధరాత్రి దొంగలు పడి అందినకాడికి దోచుకుపోయారు.పండిత్ మెడికల్ దుకాణంలో10వేల నగదు చోరీకి గురైందని ఆ దుకాణం యజమాని పోలీసులకు తెలిపారు.దొంగతనం జరిగిన విషయం తెలుసుకున్న వెంటనే బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ ఎన్ దేవయ్య సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.డాగ్ స్క్వాడ్, ఫోరెన్సిక్ నిపుణులు,సిబ్బంది చోరీకి గురైన 5దుకాణాల్లో పూర్తి ఆధారాలను సేకరించారు. బాలాజీ ఎలక్ట్రికల్ దుకాణంలో ఉన్న సిసి కెమెరాలు ఫుటేజీలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు.సిసి టీవీ ఫుటేజీల్లో దొంగల కదలికలు కనిపించనట్లు పోలీసులు తెలిపారు.ఏది ఏమైనా వినాయకచవితి పండుగ రోజు ఒకేసారి 5దుకాణాల్లో దొంగలు చోరీకి పాల్పడడం బెల్లంపల్లి పట్టణంలో వ్యాపారులను ఆందోళనకు గురిచేసింది. ప్రధాన రహదారిపై ఉన్న పలుషాపుల్లో రాత్రి చోరీ జరగడం చర్చనియాంశంగా మారింది. ఉదయం దుకాణాల ఎదుట శుభ్రం చేయడానికి వచ్చిన వర్కర్లు ఆయా దుకాణాలకు వేసి ఉన్న తాళాలు పగలగొట్టి ఉండటాన్ని గమనించి యజమానులకు సమాచారం అందించారు.చోరీ జరిగినట్లు గుర్తించి వారు పోలీసులకు సమాచారం అందజేశారు.సిఐ ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి దుకాణాల యజమానులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.సిసి ఫుటేజీ ఆధారాలతో నిందితులను త్వరలోనే పట్టుకుంటామని సిఐ తెలిపారు.నిత్యం పోలీసులు ఎక్కడో ఒకచోట వారు నిర్వహించే కార్యక్రమాల్లో దొంగతనాలు, నేరాలు అరికట్టడానికి సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎన్నిసార్లు చెప్పినప్పటికీ కొంతమంది వారి మాట పెడచెవిన పెట్టడం కారణంగానే ఇలాంటి దొంగతనాలు జరుగుతున్నాయని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.ఏది ఏమైనా సిసి కెమెరాలు ఏర్పాటు లేకపోవడం వల్లనే దొంగలు రెచ్చిపోతున్నారని పలువురు వ్యాఖ్యానించడం చర్చనీయాంశమైంది. గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమైన రోజు ఎక్కడ చూసినా సందడిగా ఉండే రోజు అయినప్పటికీ దొంగలు 5దుకాణాల్లో చోరీకి పాల్పడడం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది.పోలీసులకు సవాల్‌గా మారిన ఈ దొంగతనం కేసును త్వరిత గతిన ఛేదించకపోయినట్లయితే దొంగలు మరింత రెచ్చిపోయే ప్రమాదం ఉందని పట్టణ వాసులు వాపోతున్నారు. ఈ చోరీ విషయం తెలిసిన ప్రజలు తాళం వేసి పక్కింటికి వెళ్లాలన్నా భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు నిత్యం పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహిస్తేనే ఇలాంటి దొంగతనాలకు చెక్ పెట్టవచ్చనే చర్చలు నడుస్తున్నాయి.

## వరద బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

### బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్



బెల్లంపల్లి సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్): గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంటలు నష్టపోయిన వరద బాధితుల రైతులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తెలిపారు.బెల్లంపల్లి నియోజకవర్గం వేమనపల్లి మండలంలో ఇటీవల కురిసిన భారీవర్షాలకు ముంపుకు గురైన ముల్కలపేట,రాచర్ల గ్రామాలలో బెల్లంపల్లి ఎమ్మెల్యే ఆదివారం స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి పరిశీలించారు.ఇటీవల కురిసిన వర్షాలకు ప్రాణహిత నది వరదల వల్ల ముంపుకు గురైన పత్తి పంటలను ఎమ్మెల్యే పరిశీలించి రైతులను అదైర్యపడవద్దని కోరారు.జరిగిన పంట నష్టం వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక రైతులతో మాట్లాడుతు రైతులు ఎవరు అధైర్యపడవద్దని,నష్టపోయిన పంటలకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం మామెడ గ్రామానికి సంబంధించిన తాత్కాలిక వంతెనను సంబంధిత రెవెన్యూ పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించారు. వంతెన నిర్మాణానికి సంబంధించిన పనులను అధికారులతో మాట్లాడి సమస్యను త్వరలో శాశ్వతంగా పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ హరికృష్ణ,ఎసిపి రవికుమార్, రాచర్ల సంతోష్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డును తవ్వారు... వదిలేశారు...

మంథని సెప్టెంబర్ 8(నినాదం న్యూస్): ముత్తారం మండలంలో మిషన్ భగీరథ కాంట్రాక్టర్ రోడ్డును తవ్వి పూడ్చకుండా వదిలేశారు.దీంతో తవ్విన రోడ్డు వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. వివరాల్లోకి వెళితే ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో మిషన్ భగీరథ కాంట్రాక్టర్ రోడ్డును తవ్వి ఇంటింటికి నల్ల కలెక్షన్ ఏర్పాటు చేశారు. అనంతరం తిరిగి ఆగుంతలను పూడ్చాల్సిన కాంట్రాక్టర్ పూర్చకుండా అలాగే వదిలేశాడు. దీంతో అటు ప్రజలకు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ మార్గంలో రాకపోకలంటనే ప్రయాణికులు భయపడాల్సి వస్తుంది. రాత్రివేళ ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు ప్రాణాల అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తుంది. తవ్విన మిషన్ భగీరథ గుంతలో ఇదివరకు రెండు మూడు వాహనాలు అదుపుతప్పి ప్రమాదం జరిగగా ఇటు అధికారులు, అటు మిషన్ భగీరథ కాంట్రాక్టర్ పై ఓడేడు గ్రామ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి మిషన్ భగీరథ గుంతలను పూర్చాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.



## మాచర్ల ఏసోబుకు ఘనంగా నివాళులర్పించిన

### ఎమ్మెల్యే కడియం, చైర్మన్ జంగా

వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08 (నినాదం న్యూస్): గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని పశ్చిమ నియోజకవర్గం కాజీపేట పట్టణం టేకులగూడెం ముద్దు బిడ్డ మాచర్ల ఏసోబు (అలియాస్ జగన్)దాదా, రణదేవ్ దాదా, కేంద్ర కమిటీ సభ్యుడు, కేంద్ర మిలిటరీ ఇంచార్జ్ పాలేరు నుంచి 40 సంవత్సరాలు విప్లవ పార్టీలో కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎదిగి దేశంలో ఉన్నటువంటి పేద ధనిక వాళ్లు సమానత్వంగా జీవించాలని పోరాడిన నాయకుడు రైతుల కోసం ఎన్నో రైతాంగ పోరాటం చేసిన నాయకుడు 5 రోజుల క్రితం మరణించగా ఆదివారం స్టేషన్ గణపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మాచర్ల ఏసొబ్ ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి వారి ఆశయం కొనసాగాలని కోరుకుంటూ విప్లవ నాయకునికి ఘనంగా విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



## సౌత్‌లో వరుస ప్రాజెక్ట్స్‌తో దూసుకెళ్తున్న జాన్వీ



ఇటు వచ్చారంటే... ఇటే వచ్చేసినట్టా? . అంటే అటు వెళ్లరా? అని డౌటనుమానా లున్నాయా? అయినా అంత దూరం ఆలోచించడం ఎందుకు? ఏదో ఇటొచ్చారంతే... అనుకుంటే పోతుందిగా... అయినా అటూ.. ఇటూ అంటూ మనం మాట్లాడుకోవడం ఎందుకు గానీ, జాన్వీనే అడిగేద్దాం పదండి.. ఇంతకీ కంప్లీట్‌గా ఇటు వచ్చేసినట్టో.. లేకుంటే, అటు కూడా వెళ్లే ఉద్దేశం ఉన్నట్టో..! ఇటు వచ్చారంటే... ఇటే వచ్చేసినట్టా? . అంటే అటు వెళ్లరా? అని డౌటనుమానాలున్నాయా? అయినా అంత దూరం ఆలోచించడం ఎందుకు? ఏదో ఇటొచ్చారంతే... అనుకుంటే పోతుందిగా... అయినా అటూ.. ఇటూ అంటూ మనం మాట్లాడుకోవడం ఎందుకు గానీ, జాన్వీనే అడిగేద్దాం పదండి.. ఇంతకీ కంప్లీట్‌గా ఇటు వచ్చేసినట్టో.. లేకుంటే, అటు కూడా వెళ్లే ఉద్దేశం ఉన్నట్టో..! సెప్టెంబర్ స్టార్ట్ కాగానే నందమూరి అభిమానులు ఎంత ఉత్సాహంగా కనిపిస్తున్నారో, అంతకు డబుల్ జోష్‌లో ఉన్నారు శ్రీదేవి తనయ జాన్వీ. తనకు ఎంతో ఇష్టమైన తారక్‌తో కలిసి చేసిన , ఈ నెల్లోనే విడుదల కానుంది. తన తల్లి ఒకప్పుడు ఏలిన ఇండస్ట్రీలో అడుగుపెడుతున్నామనే ఉత్సాహం కనిపిస్తోంది ఈ బ్యూటీలో. దేవర సక్సెస్ కోసం ఇష్టంగా ఎదురుచూస్తున్నారు జాన్వీ కపూర్. ఆమె యాక్ట్ చేసిన తంగం కేరక్టర్‌కి ఫస్ట్ పార్టుకన్నా, సెకండ్ పార్టులోనే యాక్టింగ్‌కి స్కోప్ ఎక్కువగా ఉంటుందట. అయినా ఇప్పటికే పాటలతో తారక్‌తో ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ ఎలా ఉంటుందో చెప్పకనే చెప్పేశారు. దేవర ప్రాజెక్టులతో పాటు సౌత్‌లో చెర్రీ - బుచ్చిబాబు చేస్తున్నారు జాన్వీ కపూర్. మెగాస్టార్ కొడుకు, అతిలోక సుందరి కూతురు కాంబినేషన్‌లో వస్తున్న ఆ ప్రాజెక్ట్ మీద కూడా మంచి హోప్స్ ఉన్నాయి జనాలకు. త్వరలోనే ఆ షూటింగ్‌కీ జాయిన్ అవుతారు ఈ బ్యూటీ.. జాన్వీ సౌత్ ప్రాజెక్టులు చూసి, మరి నార్త్ సంగతేంటి? అనే మాటలు వినిపించాయి. అయితే ఆ డౌట్స్ అసలు వద్దంటున్నారు ఈ భామ. సిద్ధార్థ్ మల్హోత్రాతో చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అర్బన్ రొమాంటిక్ డ్రామాగా బోల్డ్ సబ్జెక్టుతో తెరకెక్కనుంది ఈ . సో.. నార్త్ అండ్ సౌత్‌ని బ్యాలన్స్ చేయడానికి తాను రెడీ చేయడానికి అనే సిగ్నల్స్ గట్టిగానే పంపిస్తున్నారు శ్రీదేవి తనయ.



సినిమా నినాదం

## ఫెయిల్యూర్లు రావాలి:పూజ

ఫస్ట్ అటెంప్ట్ లోనే అందరికీ సక్సెస్ వచ్చేస్తే... ప్రయత్నం అనే పదానికి వేల్యూ ఎక్కడుంటుంది? ఫెయిల్యూర్లు రావాలి... పోగొట్టుకున్న ప్రతి సారీ రెట్టింపు ఉత్సాహంతో ప్రయత్నించాలి. ఈ సారి సక్సెస్ గ్యారంటీ అని నమ్మాలి... అన్ని జరిగినప్పుడు కదా... విజయానికి ఉన్న మజా తెలిసేది అంటున్నారు పూజా హెగ్డే... కొన్నాళ్లుగా సైలెంట్‌గా ఉన్న ఈ బ్యూటీ ఇప్పుడు బాలీవుడ్‌లో హల్‌చల్ చేస్తున్నారు. కిసీ కా భాయ్ కిసీ కీ జాన్ సమయంలో సల్మాన్ ఖాన్‌కి పూజా చాలా క్లోజ్‌గా ఉంటున్నారనే టాక్ నార్త్ లో స్పీడ్‌గా స్ప్రెడ్ అయింది. ఫస్ట్ అటెంప్ట్ లోనే అందరికీ సక్సెస్ వచ్చేస్తే... ప్రయత్నం అనే పదానికి వేల్యూ ఎక్కడుంటుంది? ఫెయిల్యూర్లు రావాలి... పోగొట్టుకున్న ప్రతి సారీ రెట్టింపు ఉత్సాహంతో ప్రయత్నించాలి. ఈ సారి సక్సెస్ గ్యారంటీ అని నమ్మాలి... అన్ని జరిగినప్పుడు కదా... విజయానికి ఉన్న మజా తెలిసేది అంటున్నారు పూజా హెగ్డే... కొన్నాళ్లుగా సైలెంట్‌గా ఉన్న ఈ బ్యూటీ ఇప్పుడు బాలీవుడ్‌లో హల్‌చల్ చేస్తున్నారు. కిసీ కా భాయ్ కిసీ కీ జాన్ సమయంలో సల్మాన్ ఖాన్‌కి పూజా చాలా క్లోజ్‌గా ఉంటున్నారనే టాక్ నార్త్ లో స్పీడ్‌గా స్ప్రెడ్ అయింది. కానీ ఆ రిలీజ్ తర్వాత అసలు అలాంటి మాటలే వినిపించడం లేదు. రీసెంట్‌గా దేవా షూటింగ్ కూడా కంప్లీట్ చేసేశారు ఈ బ్యూటీ. నెక్స్ట్ ఇయర్ ఫిబ్రవరి 14న నార్త్ జనాలకు హలో చెప్పాలనుకుంటున్నారు మన అరవింద. నార్త్‌లో చేసిందంతా చాలు.. సౌత్ మీద ఫోకస్ చేస్తే, ఎప్పుడూ నాలుగు లు చేతిలో ఉంటాయని అనుకున్నట్టున్నారు పూజా. ఆల్రెడీ సూర్యతో ఓ చేస్తున్నారు. ఈ తో కోలీవుడ్‌లో వరుసగాలు వచ్చేస్తాయనే ధీమా కనిపిస్తోంది పూజా హెగ్డేలో. పూజా హెగ్డే అనగానే అరవింద సమేతను, అల వైకుంఠపురములోను గుర్తుచేసుకుంటున్నారు తెలుగు ఆడియన్స్. ఆమె, వాటిని మించే లు చేస్తే చూడాలని ఉందంటూ అడపాదడపా రిక్వెస్టులు కూడా పెడుతున్నారు. చూడాల్సిన ప్లేసెస్‌ని రౌండప్ చేసి. ఎప్పటికప్పుడు షికార్లను చేసుకుంటూ లైఫ్‌ని ఎంజాయ్ చేస్తుంటారు మేడమ్ పూజా. ట్రిప్పులను అద్భుతంగా ప్లాన్ చేసుకునే ఈ బ్యూటీ, ల్లోనూ ఆ చాకచక్యం చూపిస్తే బావుంటుందనే టాక్ వినిపిస్తోంది. సౌత్ లో మంచి అవకాశాలను చేజార్చుకోకుండా... ఒడుపుగా చేజిక్కించుకోమంటూ సలహాలు ఇస్తున్నారు వెల్‌విషర్స్...

## ఎలాంటి పాత్రలకైనా రెడీ..

### హుషారుగా చెబుతున్న మిల్కీ బ్యూటీ



వా.. నువ్ కావాలయ్యా.. అని వాళ్లంటే.. నేను ఆగుతానా? వాళ్లకు ఏం నచ్చితే అదే చేస్తాను అంటూ ఫ్యాన్స్ గురించి ఇష్టంగా మాట్లాడుతున్నారు మిల్కీ బ్యూటీ. స్పెషల్ రోల్స్ అయినా, స్పెషల్ సాంగ్స్ అయినా... ఆడియన్స్‌కి ఏం కావాలంటే అది చేయడానికి తాను ఎవర్ రెడీ అని హుషారుగా చెబుతున్నారు తమన్నా. ఆజ్ రాత్ మేరే ఘర్ మే పార్టీ హై.... అని మరోసారి అనడానికి నాకేం ప్రాబ్లం లేదంటున్నారు తమన్నా భాటియా. వా.. నువ్ కావాలయ్యా.. అని వాళ్లంటే.. నేను ఆగుతానా? వాళ్లకు ఏం నచ్చితే అదే చేస్తాను అంటూ ఫ్యాన్స్ గురించి ఇష్టంగా మాట్లాడుతున్నారు మిల్కీ బ్యూటీ. స్పెషల్ రోల్స్ అయినా, స్పెషల్ సాంగ్స్ అయినా... ఆడియన్స్ కి ఏం కావాలంటే అది చేయడానికి తాను ఎవర్ రెడీ అని హుషారుగా చెబుతున్నారు తమన్నా. ఆజ్ రాత్ మేరే ఘర్ మే పార్టీ హై.... అని మరోసారి అనడానికి నాకేం ప్రాబ్లం లేదంటున్నారు తమన్నా భాటియా. నిన్న మొన్నటిదాకా ఆమె గురించి సౌత్‌లో మాత్రమే వైరల్ అయిన ఓ విషయం ఇప్పుడు నార్త్ లోనూ స్ప్రెడ్ అయింది. పంద్రాగస్టుకు నార్త్ లో ఆమె నటించిన రెండు లు రిలీజ్ అయ్యాయి. తమన్నా స్పెషల్ సాంగ్ చేస్తే సూపర్ డూపర్ హిట్. టాక్‌తో సంబంధం లేకుండా వైరల్ అయిపోతుంది మిల్కీ బ్యూటీ సాంగ్... ఆమె స్టెప్పులకే ఫిదా అవుతారో, లేకుంటే ఆమె చేస్తున్నారని తెలియగానే మ్యూజిక్ డైరక్టర్స్ స్పెషల్‌గా బీట్ కొడతారోగానీ... పాటలన్నీ ఇన్‌స్టంట్‌గా హిట్ అవుతున్నాయి అని ఖుషీ అవుతున్నారు ఫ్యాన్స్. మొన్నటికి మొన్న రజనీకాంత్ జైలర్ కు కూడా జనాలను ఊపేసింది వా నువ్వు కావాలయ్యా సాంగ్. మిల్కీ బ్యూటీ అలా తళుక్కుమనగానే అమాంతం క్రేజ్ వచ్చేసింది ప్రాజెక్టుకి. అలా క్రేజ్ తెచ్చే పాత్రల్లో నటించడానికి తాను రెడీగా ఉన్నానని అంటున్నారు తమన్నా. థియేటర్లలో జనాలు ఎగ్జయిట్ అవుతారనుకుంటే, పాత్ర నిడివితో సంబంధం లేకుండా ప్రాజెక్టులు సైన్ చేస్తానంటున్నారు ఈ బ్యూటీ.

## ఆషికా అందానికి దేవకన్యలు కూడా సాటిరారు



ఆషికా రంగనాథ్ ఒక భారతీయ నటి, ఆమె ప్రధానంగా కన్నడ చిత్రాలలో కనిపిస్తుంది. కన్నడ చిత్రం క్రేజీ బాయ్ ఆమె తొలిసారిగా నటించింది. ఆషిక ఉత్తమ నటిగా SIIMA అవార్డును అందుకుంది - రాంబో 2, రేమో, మధగజ చిత్రాలకు నామినేట్ అవ్వగా.. మధగజకి అవార్డు గెలుచుకుంది. సోషల్ మీడియా యాక్టీవ్ గా ఎప్పుడు అభిమానులకు దగ్గరగా ఉంటుంది ఈ బ్యూటీ. ఇలా కొన్ని ఫోటోలను షేర్ చెయ్యగా.. అవి కాస్త వైరల్‌గా మారాయి. 5 ఆగస్టు 1996న కర్ణాటక రాజధాని బెంగుళూరుకి 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న తుమకూరులో జన్మించింది ఆషికా రంగనాథ్. రంగనాథ్ మరియు సుధా రంగనాథ్ ఈమె తల్లిదండులు. ఈ వయ్యారికి అనూషా రంగనాథ్ అక్క కూడా ఉంది. ఈమె కూడా నటిగా పని చేస్తుంది. తుమ కూరులోని బిషప్ సార్జెంట్ స్కూల్‌లో చదువుకుంది మరియు జ్యోతి నివాస్ కాలేజీలో ప్రీ-ఇన్ కోసం బెంగళూ రుకు వెళ్లింది. అక్కడ ఆమె క్లీన్ అండ్ క్లియర్ ఫ్రెష్ ఫేస్ బెంగుళూరు పోటీ కోసం ఆడిషన్ చేసింది, మిస్ ఫ్రెష్ ఫేస్ 2014 రన్నరప్‌గా నిలిచింది. ఫ్రీస్టైల్, బెల్లీ మరియు వెస్టన్‌తో సహా వివిధ డ్యాన్స్ స్టైల్స్ కూడా శిక్షణ పొందింది ఈ ముద్దుగుమ్మ.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741